సంపుటి 6, సంచిక 20

ఏప్రిల్ 16 - 30, 2026

ఉచిత పంపిణీ కోసం

# న్యూ ఇండియా సమాచార్











## నక్సల్ రహిత నవభారతం

**మార్చి 31, 2026** నక్సల్ రహిత భారతం ఆవిర్భవించాలన్న కల నిజం అయింది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న శక్తివంతమైన రాజకీయ చిత్తశుద్ధి, అభివృద్ధికి ఊతం ఇచ్చే వైఖరి దేశవ్యాప్తంగా శాంతి, విశ్వాసాలను నెలకొల్పింది.



ఇ-కాపీ కోసం



**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభ్యర్థన**

# శారీరక దృఢత్వం పై దృష్టి పెట్టండి; చక్కెర, నూనె వినియోగం తగ్గించండి

*ప్రతీ నెలా "మన్ కీ బాత్" కార్యక్రమానికి దేశంలోని భిన్న ప్రాంతాల నుంచి లెక్క లేనన్ని సందేశాలు అందుతూ ఉంటాయి. ప్రజలు...ప్రత్యేకించి మారు మూల ప్రాంతాల ప్రజలు ఎంత ఉత్సాహంగా ఈ కార్యక్రమం వింటున్నారనేందుకు ఇది నిదర్శనం. ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు...అందరి భాగస్వామ్యంతో కూడిన చర్చా గోష్టి అని ప్రజల నుంచి అందుతున్న ఈ సలహాలు నిరూపిస్తున్నాయి. ప్రజలు పంచుకుంటున్న ఈ ఆలోచనలు, అనుభవాలు ఈ కార్యక్రమాన్ని మరింత మెరుగ్గా తీర్చి దిద్దేందుకు స్ఫూర్తిని అందిస్తున్నాయి. మార్చి 29వ తేదీన ప్రసారం అయిన "మన్ కీ బాత్" కార్యక్రమంలో ఫిట్నెస్పై దృష్టి పెట్టమని సూచించడం నుంచి చక్కెర, నూనెల వినియోగం తగ్గించాలని సూచించే వరకు అనేక కీలక అంశాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారు.*

- **Gratitude to the Gulf Nations:** ప్రస్తుతం మన పొరుగు దేశాల్లో భీకరమైన పోరాటం జరుగుతోంది. మన దేశానికి చెందిన కోట్లాది కుటుంబాలకు ఆయా దేశాల్లో బంధుమిత్రులున్నారు. అక్కడ నివశిస్తున్న కోటి మంది పైగా భారతీయులకు అవసరమైన సహాయం అన్ని విధాలుగా అందిస్తున్నందుకు గల్ఫ్ దేశాలకు నేను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.
- **వదంతులు నమ్మకండి:** నిరంతరం అప్రమత్తంగా ఉండండి...కాని వదంతులు నమ్మవద్దని నేనే నా తోటి పౌరులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం నిరంతరం అందిస్తున్న సమాచారాన్ని మాత్రమే విశ్వసించి దాని ఆధారంగానే నిర్ణయాలు తీసుకోండి.
- **జాతి బలం:** గతంలో వచ్చిన సంక్షోభాలన్నింటినీ 140 కోట్ల మంది భారతీయుల బలంతో మనం అధిగమించామని నేను ఎల్లప్పుడూ విశ్వసిస్తాను. ఈ సారి సైతం మనందరం కలిసి ప్రస్తుతం ఎదుర్కొంటున్న క్లిష్ట దశను కూడా అధిగమించగలుగుతాం.
- **జల్ సంచయ్ అభియాన్:** గత 11 సంవత్సరాల కాలంలో "జల్ సంచయ్ అభియాన్" ప్రజాచైతన్యాన్ని గణనీయంగా పెంచింది. ఈ కార్యక్రమం కింద దేశవ్యాప్తంగా సుమారు 50 లక్షల కృత్రిక జల సంరక్షణ వ్యవస్థల నిర్మాణం జరిగింది.
- **అమృత్ సరోవర్ :** అమృత్ సరోవర్ కార్యక్రమం కింద సుమారు 70,000 "అమృత సరోవరాలు" ఏర్పాటు చేయడం జరిగింది. రుతుపవనాల రాక కన్నా ముందుగానే ఈ నీటి వనరుల శుద్ధి, మెయింటెనెన్స్ పనులు ప్రారంభమయ్యాయి.
- **సంస్కృతి, వారసత్వం :** "జ్ఞాన భారతం" సర్వే అద్భుతమైన మన సంస్కృతి, వారసత్వాలతో అనుసంధానమయింది. దేశవ్యాప్తంగా ప్రస్తుతం అందుబాటులో ఉన్న పురాతన రాత ప్రతుల్లోని సమాచారాన్ని సంపుటీకరించడం దీని లక్ష్యం. ఈ సర్వేలో పాల్గొనేందుకు "జ్ఞాన భారతం" యాప్ చక్కని మాధ్యమంగా నిలిచింది.
- **మై భారత్:** Tజాతి నిర్మాణ బాధ్యతను నెరవేర్చడంలో "మై భారత్" సంస్థ ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఈ సంస్థ దేశంలోని యువతను వివిధ సానుకూల కార్యకలాపాల్లో భాగస్వాములను చేస్తోంది.
- **ఎవరు ఆడతారో వారు వికసిస్తారు:** "ఎవరు ఆడతారో వారు వికసిస్తారు" అని నేను తరచు చెబుతూ ఉంటాను. మన యువత క్రీడల పట్ల ఆసక్తి ప్రదర్శిస్తూ ఉండడం నాకు చాలా ఆనందంగా ఉంది. గతంలో ఈ ధోరణి ఉండేది కాదు.
- **వ్యాధుల నుంచి విముక్తి:** ప్రతీ ఒక్కరూ ఫిట్‌నెస్ పట్ల శ్రద్ధ ప్రదర్శించాలి. చక్కెర వినియోగాన్ని తగ్గించండి. మనందరం వంట నూనెల వినియోగాన్ని 10 శాతం మేరకు తగ్గించాలి. ఈ చిన్న ప్రయత్నం ద్వారా మీరందరూ ఊబకాయం, జీవన శైలి ఆధారిత వ్యాధుల నుంచి దూరంగా ఉంటారు.
- **సాగర యోధులు:** మన మత్స్యకార సోదర, సోదరీమణులు సాగర యోధులు మాత్రమే కాదు..."ఆత్మనిర్భర్ భారత్"కు (స్వయం-సమృద్ధ) బలమైన పునాదులు. టెక్నాలజీ వినియోగం ద్వారా మన మత్స్యకారులు సమగ్ర మద్దతు అందుకుంటున్నారు. ఫిషరీస్, సముద్రపు నాచు మొక్కల సాగులో సరికొత్త అన్వేషణలు వస్తున్నాయి. మన మత్స్యకార సోదర, సోదరీమణులు స్వయం-సమృద్ధం అవుతున్నారు.
- **కోట్లాది మొక్కలు:** "ఏక్ పేడ్ మా కా నామ్" కార్యక్రమంలో ప్రజా భాగస్వామ్య స్ఫూర్తి స్పష్టంగా కనిపిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా కోట్లాది చెట్లు నాటారు.
- **సోలార్ ప్యానెళ్లు:** ఇప్పుడు ఇళ్ల పై కప్పులపై భారీ సంఖ్యలో సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేస్తున్నారు. కొద్ది కాలం క్రితం వరకు అవి చాలా అరుదుగా కనిపించేవి. ఇప్పుడవి అధిక సంఖ్యలో ఇంటి పై కప్పులపై కనిపిస్తున్నాయి. "పిఎం-సూర్య ఘర్ : ముఫ్త్ బిజిలీ యోజన" ప్రభావం నేడు దేశంలోని అన్ని మూలలకు విస్తరించింది.

*మన్ కీ బాత్ కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

# న్యూ ఇండియా సమాచార్

సంపుటి 6, సంచిక 20 | ఏప్రిల్ 16-30, 2026

సంపాదకులు
ధీరేంద్ర ఓఝూ
ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,
పత్రికా సమాచార కార్యాలయం,
న్యూఢిల్లీ

సీనియర్ కన్సల్టింగ్ ఎడిటర్
సంతోష్ కుమార్

సీనియర్ అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్
పవన్ కుమార్

అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్స్
అఖిలేష్ కుమార్
చందన్ కుమార్ చౌదరి

లాంగ్వేజ్ ఎడిటర్లు
సుమిత్ కుమార్ (ఇంగ్లీష్)
రజనీశ్ మిశ్రా (ఇంగ్లీష్)
నదీమ్ అహ్మద్ (ఉర్దూ)

సీనియర్ డిజైనర్
ఫూల్ చంద్ తివారీ

డిజైనర్స్
అభయ్ గుప్తా
సత్యమ్ సింగ్





13 భాషల్లో అందుబాటులో ఉన్న 'న్యూ ఇండియా సమాచార్' చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి
https://newindiasamachar.pib.gov.in/news.aspx

'న్యూ ఇండియా సమాచార్' పాత సంచికలను చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి:
https://newindiasamachar.pib.gov.in.archive.aspx

'న్యూ ఇండియా సమాచార్' పై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు 'X' లో @NISPIBIndiaను అనుసరించండి.

## లోపలి పేజీల్లో...




**ముఖపత్ర కథనం**

గత12 సంవత్సరాలుగా జాతీయ భద్రత చత్రం కింద నక్సలిజం, మావోయిస్టు దౌర్జన్యకాండకు వ్యతిరేకంగా సాగిస్తున్న పోరాటంలో భారత్ నిర్ణయాత్మకంగా, విజయవంతంగా పురోగమించింది. దేశీయ చట్టాలను పట్టం కట్టింది. ఒకప్పుడు "రెడ్ కారిడార్"గా పేరొందిన ప్రాంతాలు నేడు "హరిత అభివృద్ధి" కేంద్రాలుగా మారాయి. దశాబ్దాల దురాగతాన్ని నిర్ణీత కాలపరిమితిలో ఒక క్రమపద్ధతిలో నిర్మూలించడం ద్వారా 2026 మార్చి 31 నక్సల్ రహిత భారతాన్ని నిర్మిస్తామన్న సంకల్ప సాధనలో చారిత్రక విజయం నమోదు చేసింది. |12-24

**నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం**




ఉత్తర్ ప్రదేశ్‌లోని జెవార్‌లో నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం తొలి దశను ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ | 30-31

**ప్రపంచ సంక్షోభంపై పిఎం మోదీ**

### ప్రజా ప్రయోజనాలకే అగ్ర ప్రాధాన్యం



"ప్రతికూలతలను కూడా అవకాశాలుగా మలుచుకోగల సమర్థత భారత్‌కు ఉంది" అని పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో పిఎం మోదీ ఉద్ఘాటన | 37-39


**సంక్షిప్త సమాచారం** |4-5

**వ్యక్తిత్వం : దాదా సాహెబ్ ఫాల్కే**
భారతీయ సినిమాలో స్వయం-సమృద్ధికి బాటలు వేసిన దార్శనికుడు |6

**ప్రభుత్వ సేవకులు : వికసిత్ భారత్ నిర్మాణ శిల్పులు**
18వ సివిల్ సర్వీసుల దినోత్సవం, ఏప్రిల్ 21 |7-11

**జాతీయ విధానం : నవభారత రాజకీయాలకు పునాది**
టివి 9 సదస్సు 2026లో పిఎం మోదీ ప్రసంగం |25-27

**సవరించిన ఉడాన్ పథకం, భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన**
కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు |28-29

**విద్య : అవకాశాల కల్పనలో కీలక సాధనం**
అక్షయ పాత్ర ఫౌండేషన్ కార్యక్రమంలో ఆహారాన్ని పంపిణీ చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము |32-33

**గ్రామాల సాధికారత, పంచాయతీల సాధికారత : సుస్థిర అభివృద్ధికి బలమైన పునాది**
పంచాయతీరాజ్ దినోత్సవం, స్వమిత్వ పతకానికి ఆరేళ్లు |34-36

**పశ్చిమాసియా సంక్షోభాన్ని ఉమ్మడిగా ఎదుర్కొన్న "టీమ్ ఇండియా"**
యుద్ధ సంక్షోభంపై సిఎంలతో సమావేశం నిర్వహించిన పిఎం మోదీ | 40-41

**క్రీడా విప్లవానికి పటిష్ఠ ప్రణాళిక**
ప్రభుత్వ ప్రధాన పథకం "ఖేలో ఇండియా" దశాబ్ది వేడుక | 42-45

**ప్రపంచ వారసత్వంలోనే ఇమిడిపోయిన జాతీయతా సారం**
ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక వ్యాసం | 46-47

**ఇండియా ఏఐ, సెమీ కండక్టర్ పురోగతితో యువత్ మానవాళికి లబ్ధి**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్ సందర్శన : రూ.20,000 కోట్ల విలువ గల కానుకలు | 48-50



**Published:** Kanchan Prasad, Director General, on behalf of Central Bureau of Communication
**Communication Address :** Room No–1077, Soochna Bhawan, CGO Complex, New Delhi -110003.
**E-Mail : response-nis@pib.gov.in, RNI No. :** DELENG/2020/78811

# సంపాదకీయం...

### భారత్ నుంచి "రెడ్ టెర్రర్" నిర్మూలన

## గిరిజన ప్రాంతాల్లో అవాంతరాలు లేని అభివృద్ధి

**నమస్కారం!**

దేశానికి వామపక్ష తీవ్రవాదం లేదా "రెడ్ టెర్రర్" నుంచి విముక్తి కలిగించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఉద్యమం విజయవంతం అయింది. 12 రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న "రెడ్ కారిడార్" వెంబడి ఎన్నో సంవత్సరాలుగా నడుస్తున్న సమాంతర పాలన అభివృద్ధికి అవాంతరంగా నిలిచింది. దాని ప్రభావానికి లోనైన దారి తప్పిన యువత దౌర్జన్యకాండకు పాల్పడే వారు. కాని నేడు కేంద్ర ప్రభుత్వ సుస్పష్టమైన వ్యూహం, సుస్థిర చర్యల ఫలితంగా ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి చెందిన, స్వయం-సమృద్ధ భారత్ ఆకాంక్షలతో కూడిన నూతన యుగం ప్రారంభమయింది.

నక్సలిజంతో పోరాడేందుకు ప్రభుత్వం చర్చలు, భద్రత, సమన్వయం అనే మూడంచెల వ్యూహాన్ని అనుసరించింది. దాని ఫలితంగా 2024 నుంచి 2026 మార్చి మధ్య కాలంలో 706 మంది నక్సల్స్ హతులయ్యారు. 2,218 మంది అరెస్టు కాగా 4,839 మంది నక్సల్స్ లొంగిపోయారు. సెంట్రల్ కమిటీ, పోలిట్ బ్యూరో వంటి అగ్రశ్రేణి వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయిపోయాయి. కఠిన చర్యల ప్రభావంతో ఒక పక్క దౌర్జన్యకాండ అదుపులోకి రాగా మరోపక్క రోడ్లు, టెలీ కమ్యూనికేషన్, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఫైనాన్షియల్ ఇంక్లూజన్ వంటి కార్యక్రమాల ద్వారా అభివృద్ధికి కొత్త ఉత్తేజం ఏర్పడింది. ఒకప్పుడు భీతి, అభద్రతకు ఆలవాలం అయిన ప్రాంతాలే నేడు సుస్థిరత, విశ్వాసం, సరికొత్త అవకాశాలకు ద్వారాలు తెరిచాయి. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతం ఈ పరివర్తనకు చక్కని ఉదాహరణగా మారింది. ఇప్పుడు ఆ ప్రాంతంలోని ప్రతీ ఒక్క గ్రామంలో సాంస్కృతిక కార్యకలాపాలను ప్రోత్సహించడంతో పాటు పాఠశాలలు, క్రీడా వసతుల ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. "బస్తర్ ఒలింపిక్స్", "బస్తర్ పాండమ్" వంటి వేడుకలు సామాజిక పునర్నిర్మాణం, పునరుత్తేజిత ఆత్మ విశ్వాసానికి ప్రతీకలుగా నిలిచాయి. ఈ పరివర్తన ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాదు. ఒకప్పుడు "రెడ్ టెర్రర్"తో అట్టుడికిపోయిన ప్రాంతాలన్నింటిలోనూ ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఇది ప్రతీ ఒక్క ప్రాంతం, ప్రతీ ఒక్క పౌరుడు సమానావకాశాలు పొందడం కీలకం అయిన "2047 నాటికి వికసిత్ భారత్"కు బలమైన పునాది వేసింది. ప్రస్తుత సంచికలో దీన్ని కవర్ స్టోరీగా ప్రచురిస్తున్నాం.

ఇది కాకుండా వ్యక్తిత్వ విభాగంలో దాదా సాహెబ్ ఫాల్కే గురించి చదవండి. కేంద్ర కేబినెట్ నిర్ణయాలు, ప్రపంచ వారసత్వ దినోత్సవం, ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాల్లో ఒకటైన ఖేలో ఇండియా దశాబ్ది వేడుకలు, ఏప్రిల్ 21న సివిల్ సర్వీసుల దినోత్సవం, అక్షయపాత్ర ఫౌండేషన్ 500 కోట్ల భోజనాల పంపిణీ మైలురాయిని చేరిన సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రపతి, పశ్చిమాసియాలో యుద్ధం తాజా స్థితిపై పార్లమెంటులో ప్రధానమంత్రి ప్రసంగం, గత 15 రోజుల్లో ఆయన పాల్గొన్న కార్యక్రమాలు ఈ సంచికలోని ఇతర ఆకర్షణలు. వీటన్నింటికీ తోడు కవర్ పేజీ లోపలి భాగంలో మన్ కీ బాత్, ఏప్రిల్ 22న ప్రపంచ భూ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని వెనుక కవర్ పేజీపై ప్రత్యేక కథనం ఇందులో ఉన్నాయి.

**మీ అమూల్యమైన సలహాలు పంపుతూ ఉండండి.**



(ధీరేంద్ర ఓఝూ)

**హిందీ, ఇంగ్లీష్ తో పాటు 11 ఇతర భాషల్లో పత్రికను ఇక్కడ చదవండి/డౌన్ లోడ్ చేసుకోండి.**
*https://newindiasamachar.pib.gov.in/*

# మెయిల్ బాక్స్






### ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై అత్యంత విశిష్ట సమాచారం

నేను న్యూ ఇండియా సమాచార్ క్రమం తప్పకుండా చదివే పాఠకుడిని. ఈ పత్రికలో ప్రచురిస్తున్న కథనాలు...ప్రత్యేకించి వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం వాస్తవమైనది, అత్యంత విశిష్టమైనదిగా నేను గుర్తించాను. విద్యార్థులకు ఈ పత్రిక ఎంతో ఉపయోగకరం. ఇందులో అందిస్తున్న వ్యాసాలు ఎంతో సరళంగా, ఎవరి భాషలో వారికి అందుబాటులో ఉంటాయి.

**m.prashus91@gmail.com**

### అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలపై ప్రజలకు అవగాహన ఏర్పడుతోంది

న్యూ ఇండియా సమాచార్ పక్షపత్రిక అద్భుతమైన, వాస్తవిక సమాచారం అందిస్తోంది. మా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల తరఫున నేను ఈ పత్రికను ప్రశంసిస్తున్నాను. ఈ పత్రిక ద్వారా నేడు దేశంలో అమలు జరుగుతున్న పథకాలు, అభివృద్ధి పనులపై పౌరులకు చక్కని అవగాహన ఏర్పడుతోంది. తొలిసారి పత్రిక చదివే పాఠకులు సైతం ఎలాంటి కష్టం లేకుండా సంక్లిష్టమైన అంశాలు కూడా అవగాహన చేసుకునేందుకు ఇది ఉపయోగపడుతోంది.

**bharath417c@gmail.com**

### సాగర్‌మాల కార్యక్రమం : భారత సాగర విజన్ 2030కి కీలక మూలస్తంభం

న్యూ ఇండియా సమాచార్ పత్రికలో సాగర్ మాల కార్యక్రమానికి సంబంధించిన కథనం నేను చదివాను. భారత వాణిజ్యంలో 90% సాగర జల మార్గాల ద్వారానే సాగుతోంది. గత 11 సంవత్సరాలుగా సాగర్‌మాల కార్యక్రమం కింద 280 ప్రాజెక్టులు పూర్తయ్యాయి. తద్వారా దేశీయ నౌకాశ్రయాల రంగానికి, అనుసంధానిక మౌలిక వసతులకు నూతన శక్తి వచ్చింది. మారిటైమ్ ఇండియా విజన్ 2030కి, అమృత్ కాల్ విజన్ 2047కి ఇది కొత్త శక్తిని ఇస్తుంది.

**సంజీవ్ సోనా**

### ప్రతి సంచికలోనూ కొత్తగా నేర్చుకోదగింది ఏదో ఒకటి ఉంటోంది

న్యూ ఇండియా సమాచార్ పట్ల నాకు అమిత ఆసక్తి ఉంది. ఈ పత్రిక ద్వారా నేను దేశంలోను, విదేశాల్లోను జరుగుతున్న పలు సంఘటనల గురించి నేను తెలుసుకోగలుగుతున్నాను. ప్రతీ సంచిక నుంచి నేను ఏదో ఒక కొత్త విషయం నేర్చుకుంటున్నాను. దేశవ్యాప్తంగా అమలు జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, విధానాలపై సమగ్ర సమాచారం ఈ పత్రిక అందిస్తోంది.

**shaheedkharachiagp@gmail.com**

### ఈ పత్రికలోని గణాంకాలు, వాస్తవాలు చక్కని సమాచారం అందిస్తున్నాయి

న్యూ ఇండియా సమాచార్ పత్రిక విజయవంతం అయినందుకు మొదట మీకు, మీ టీమ్ అందరికీ నా అభినందనలు తెలియచేస్తున్నాను. ఈ పత్రికలో ప్రచురిస్తున్న గణాంకాలు, వాస్తవిక సంఘటనలు కచ్చితమైన సమాచారం అందిస్తున్నాయి. ఇందులో ప్రచురిస్తున్న "వ్యక్తిత్వం సీరీస్" కథనాలు అద్భుతం. ఈ అద్భుతమైన, చక్కని సమాచారం అందించే ఈ పత్రిక చదివి యుపిఎస్‌సి పరీక్షలకు హాజరయ్యే వారు, సాధారణ ప్రజలు ఎంతో ప్రయోజనం పొందుతున్నారు.

**achintasuri1996@gmail.com**


చిరునామా : రూమ్ నంబర్ -1077, సూచనా భవన్, సిజిఓ కాంప్లెక్స్, న్యూఢిల్లీ 110003

**E-Mail: response-nis@pib.gov.in**

# సంక్షిప్త సమాచారం



## వేసవిలో విద్యుత్ కొరత నివారణ

దేశంలో ప్రస్తుతం తగినంతగా విద్యుత్ సరఫరా అందుబాటులో ఉంది. 2026 ఫిబ్రవరి నాటికి దేశంలో స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 524 గిగావాట్లుంది. 2014 ఏప్రిల్ నుంచి కొత్తగా 299.87 గిగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని జోడించడం ద్వారా తీవ్ర విద్యుత్ కొరతల సమస్యను దేశం విజయవంతంగా అధిగమించింది. ఈ చర్యల ఫలితంగా భారత్ విద్యుత్ కొరత దేశం స్థాయి నుంచి మిగులు విద్యుత్ గల దేశంగా మారింది. ప్రస్తుతం పశ్చిమాసియా సంక్షోభం తీవ్రంగా ఉన్నప్పటికీ 2026 ఏప్రిల్ నుంచి జూన్ వరకు సాగే వేసవి సీజన్‌లో విద్యుత్ డిమాండును తీర్చడం లక్ష్యంగా ప్రత్యామ్నాయ వనరుల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు సమగ్ర ఏర్పాట్లు జరిగాయి. నిర్దేశిత గడువు దాటకుండానే కొత్త విద్యుత్కేంద్రాల ప్రారంభం, నిర్మాణంలో ఉన్న విద్యుత్కేంద్రాలు (థర్మల్, హైడ్రో) పూర్తి చేయడం వంటి చర్యలు చురుగ్గా సాగుతున్నాయి. పూర్తి నిర్వహణా సామర్థ్యాలు వినియోగించుకోవాలని, రోజువారీ ప్రాతిపదికన గరిష్ఠ ఉత్పత్తి సాధించేందుకు కృషి చేయాలని విద్యుత్ ఉత్పత్తి కంపెనీలకు ఆదేశాలు కూడా జారీ అయ్యాయి.



## మరోసారి 100 కోట్ల టన్నుల

### బొగ్గు ఉత్పత్తి మైలురాయిని సాధించిన భారత్

బొగ్గు రంగంలో చేసిన స్థిరంగా చేసిన సమన్వయపూర్వక ప్రయత్నాలు, ఆ రంగంతో అనుబంధం గల భాగస్వాములందరి అమూల్యమైన సేవల ఫలితంగా 2026 మార్చి 20 వ తేదీన భారతదేశం విజయవంతంగా 100 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి రికార్డును నమోదు చేసింది. వరుసగా రెండో సంవత్సరం ఈ రికార్డు నమోదు కావడం విశేషం. ఇంధన రంగంలో పెరుగుతున్న భారత స్వయం-సమృద్ధికి, కీలక పరిశ్రమలకు ఇంధన సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం. నానాటికీ పెరుగుతున్న ఇంధన డిమాండును తీర్చేందుకు, బొగ్గు ఆధారంగా పని చేసే థర్మల్ విద్యుత్ ప్లాంట్ల వద్ద రికార్డు గరిష్ఠ స్థాయిలో నిల్వలు ఉండేలా చూడడానికి బొగ్గు ఉత్పత్తిలో సాధించిన ఈ విజయం దోహదపడుతుంది. బొగ్గు రంగంలో పటిష్ఠమైన ప్రణాళిక, సమర్థవంతమైన అమలు, బలమైన సమన్వయానికి ఈ విజయం దర్పణంగా నిలుస్తుంది.



## గుజరాత్‌లో బట్టమేకల

### పక్షి పిల్ల జననం, సంరక్షణ

అంతరించిపోతున్న జాతికి చెందిన బట్టమేకల పక్షి (గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ లేదా జిఐబి) సంరక్షణలో ఒక కీలక ఘట్టం నమోదయింది. గుజరాత్‌లోని కచ్ ప్రాంతంలో దశాబ్ది విరామం



తర్వాత తొలిసారిగా బట్టమేకల పక్షి జననం చోటు చేసుకుంది. "జంప్‌స్టార్ట్ అప్రోచ్" పేరు మీద చేపట్టిన ఒక సరికొత్త సంరక్షణ వ్యూహంలో భాగంగా ఈ విజయం నమోదయింది. గుజరాత్‌లోని కచ్ ప్రాంతంలో ఉన్న పచ్చగడ్డి నేలల్లో ప్రస్తుతం మూడే మూడు ఆడ జిఐబిలు ఉన్న కారణంగా ఈ కొత్త విధానాన్ని అనుసరించాల్సి వచ్చింది. ఆ ప్రాంతంలో ఎక్కడా ఒక మగ జిఐబి కూడా లేదు. ఈ విధానంలో భాగంగా బట్టమేక పక్షి గుడ్డును 770 కిలోమీటర్ల దూరంలోని రాజస్థాన్‌లోని బ్రీడింగ్ కేంద్రం నుంచి గుజరాత్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గూడుకు తరలించారు. దేశంలో జిఐబి జంప్‌స్టార్ అప్రోచ్ అనుసరించడం ఇదే ప్రథమం. దాన్ని గుజరాత్ విజయవంతంగా అమలుపరిచింది. గుజరాత్‌లో జీవించి ఉన్న వాటితో సహా గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ పక్షులను ప్రకృతిసిద్ధమైన పరిసరాల్లో సంరక్షించడం లక్ష్యంగా 2011 సంవత్సరంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "ప్రాజెక్ట్ జిఐబి"ని రూపొందించారు. 2016 సంవత్సరంలో ఈ ప్రాజెక్టు లాంఛనంగా ప్రారంభమయింది.

## రైల్వే కన్‌ఫర్మ్‌డ్ టికెట్ క్యాన్సిలేషన్ నిబంధనల్లో మార్పులు

కన్‌ఫర్మ్‌డ్ (నిర్ధారిత) టికెట్ల క్యాన్సిలేషన్ సంబంధించిన నిబంధనల్లో భారతీయ రైల్వే పలు మార్పులు ప్రవేశపెట్టింది. టికెట్ల క్యాన్సిలేషన్‌కు అమలులో ఉన్న రైలు బయలుదేరే సమయానికి ముందు 48, 12, 4 గంటల గడువును 72, 24, 8 గంటలకు మార్చారు. రైళ్ల రిజర్వేషన్ చార్టుల తయారీతో అనుసంధానం అయ్యేలా ఈ మార్పులు చేశారు. రైలు బయలుదేరేందుకు 9. 18 గంటల ముందు రిజర్వేషన్ చార్టులు తయారవుతాయి. ఈ కొత్త నిబంధనలతో వెయిటింగ్ లిస్టులోని ప్రయాణికులకు నేరుగా ప్రయోజనం చేకూరుతుంది. ఎవరైనా వ్యక్తి తన నిర్ధారిత టికెట్‌ను రైలు బయలుదేరే సమయానికి 24-72 గంటల ముందు రద్దు చేసుకున్నట్టయితే టికెట్  చార్జీలో 25% మినహాయిస్తారు. 8-24 గంటల మధ్యలో రద్దు చేసుకున్నట్టయితే 50% చార్జీ మినహాయింపు వర్తిస్తుంది. 8 గంటల లోపు క్యాన్సిల్ చేసుకుంటే ఒక్క పైసా కూడా వాపసు రాదు. అలాగే కొత్త నిబంధనల ప్రకారం ప్రయాణికులు రైలు బయలుదేరేందుకు 30 నిముషాల ముందు వరకు తాము ప్రయాణించే క్లాస్‌ను అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు. గతంలో రిజర్వేషన్ చార్టుల తయారీ వరకు మాత్రమే క్లాస్ మార్పిడి అవకాశం అందుబాటులో ఉండేది. నిజాయతీ గల, అసలైన ప్రయాణికులకు టికెట్లు అందుబాటులో ఉండేలా చూసేందుకే ఈ మార్పులు చేసినట్టు రైల్వే, సమాచార-బ్రాడ్‌కాస్టింగ్, ఎలక్ట్రానిక్స్-ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. ఈ ప్రయత్నంలో భాగంగా 3 కోట్ల అనుమానాస్పద ఖాతాలను కూడా రద్దు చేశారు. అలాగే ఇక నుంచి కౌంటర్ ద్వారా పొందిన టికెట్లను సైతం దేశంలోని ఏ రైల్వే స్టేషన్ నుంచైనా క్యాన్సిల్ చేసుకోవచ్చునని రైల్వే మంత్రి చెప్పారు.



## ఇ-కామర్స్ వేదికల ద్వారా
## గిరిజన ఉత్పత్తులకు ప్రోత్సాహం




గిరిజన కళాకారులను సాధికారం చేసి దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం లక్ష్యంగా గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహణలోని భారత గిరిజన సహకార మార్కెటింగ్ అభివృద్ధి సమాఖ్యతో (ట్రైఫెడ్) పోస్టల్ మంత్రిత్వ శాఖ ఒక అంగీకారం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలోని నిబంధనలకు అనుగుణంగా ట్రైఫెడ్‌కు చెందిన ఆన్‌లైన్ చానళ్ల ద్వారా నమోదయ్యే ఇ-కామర్స్ ఆర్డర్లన్నింటికీ సంపూర్ణ లాజిస్టిక్ సొల్యూషన్‌ను పోస్టల్ శాఖ అందిస్తుంది. గిరిజన కళాకారులు, గిరిజన ఔత్సాహిక పారిశ్రామికులకు మార్కెట్ లభ్యతను మరింత పటిష్ఠం చేసేందుకు ఇది దోహదపడుతుంది. ఈ భాగస్వామ్యంతో గిరిజన జీవనోపాధి ఉత్తేజితం కావడంతో పాటు డిజిటల్ ఎకానమీ వృద్ధికి, గిరిజన తెగల ఆదాయాల పెంపునకు కూడా ఇది దోహదకారి అవుతుంది.

## 5 కోట్ల టన్నుల ఇనుప ఖనిజం
## ఉత్పత్తి రికార్డు

దేశంలోని అది పెద్ద ఇనుప ఖనిజం ఉత్పత్తిదారు, “నవరత్న” సిపిఎస్ఇ అయిన ఎన్ఎండిసి లిమిటెడ్ ఒక ఆర్థిక సంవత్సరంలో 5 కోట్ల టన్నుల ఇనుప ఖనిజం ఉత్పత్తి చేయడం ద్వారా రికార్డును నెలకొల్పింది. ఒక ఏడాదిలో 5 కోట్ల టన్నుల ఉత్పత్తి రికార్డును సాధించిన తొలి మైనింగ్ కంపెనీ ఇదే. 2015 సంవత్సరం నుంచి కంపెనీ ఇనుప ఖనిజం ఉత్పత్తి మూడింట రెండు వంతులు పెరిగి 3 కోట్ల టన్నుల నుంచి 5 టన్నులకు చేరింది. ఈ వృద్ధిలో కూడా ఐదింట ఒక వంతు భాగం కేవలం గత నాలుగు సంవత్సరాల కాలంలోనే జోడయింది. భారతదేశం 2030 నాటికి 30 కోట్ల టన్నుల ఉక్కు తయారీ సామర్థ్యం సాధించే దిశగా నిలకడగా ముందుకు సాగుతోంది. ●





# దాదా సాహెబ్ ఫాల్కే

## భారతీయ సినిమాకు ఆత్మ నిర్భరత తెచ్చిన ప్రముఖుడు

*దాదా సాహెబ్ ఫాల్కే "మేక్ ఇన్ ఇండియా"ను ప్రచారం చేసిన దార్శనికుడు. భారతీయ సినిమాకు ఆత్మనిర్భరత తెచ్చిన ప్రముఖుడు. భారతీయ సినిమాకు పితగా కీర్తి గడించిన దాదా సాహెబ్ ఫాల్కే లేదా ధుందిరాజ్ గోవింద్ ఫాల్కే బాల్యం నుంచి కళలను లోతుగా ఆరాధించారు. ఆయన తన సినిమాల్లో స్థానిక ప్రతిభకే పట్టం కట్టారు. స్థానిక కళాకారులనే ఎంచుకున్నారు. స్థానిక లొకేషన్లను చక్కగా ఉపయోగించుకోవడంతో పాటు స్థానిక టెక్నీషియన్లకే ప్రాదాన్యం ఇచ్చారు. ఆయన దేశభక్తి, భారతీయ సినిమా పట్ల ఆయనకు గల అభిరుచి, ముందు చూపు, ఆయన శాశ్వత వారసత్వం నేటికీ ప్రపంచంలో కథలు చెప్పే వారికి, సినిమా నిర్మాతలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి.*

**జననం : ఏప్రిల్ 30, 1870**

**మరణం: ఫిబ్రవరి 16, 1944**

ఆయన సంపన్నుడు గాని ఏదైనా బీమా పాలసీ భరోసా గల వ్యక్తి గాని కాదు. తన చిత్ర నిర్మాణానికి అవసరం అయిన సాధన సంపత్తులు సమకూర్చుకునేందుకు భార్య నగలన్నీ అమ్మేశారు. అసాధారణ వ్యక్తిత్వం గల ఆయన చిత్రాలు నిర్మించడమే కాదు...రాబోయే తరాలకు మార్గం సుగమం చేశారు. సినిమా సౌందర్యానుభూతిని భారతీయ ప్రజలకు పరిచయం చేయడంతో పాటు భారతీయ చలన చిత్ర పరిశ్రమ ప్రపంచ వినోద రంగంలోనే అగ్రగాముల్లో ఒకటిగా నిలవడానికి మార్గం వేసిన వ్యక్తి ఆయన. స్క్రీన్ రైటింగ్, చిత్ర నిర్మాణం, దర్శకత్వం సహా సినిమా రంగానికి చెందిన విభిన్న విభాగాలకు ఆయన అందించిన సేవలు అపారం. అందుకే ఆయనను భారతీయ సినిమా పితగా ఆరాధిస్తారు. తొలి ఫీచర్ ఫిలిం "రాజా హరిశ్చంద్ర" విడుదల చేయడం ద్వారా ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసే భారతీయ సినిమా ప్రపంచానికి బలమైన పునాది నిర్మించారు.

మహారాష్ట్రలోని నాసిక్ సమీపంలో త్రయంబకేశ్వర్‌లో 1870 ఏప్రిల్ 30న ఆయన జన్మించారు. "ద లైఫ్ ఆఫ్ క్రైస్ట్" సినిమా స్ఫూర్తితో ఆయన చలన చిత్ర నిర్మాణం వైపు ఆకర్షితులయ్యారు. 1912 సంవత్సరంలో ఫాల్కే ఫిలిం కంపెనీని స్థాపించారు. 1913 మే 3వ తేదీన బొంబాయిలోని కొరొనేషన్ థియేటర్‌లో తన తొలి మూకీ చిత్రం "రాజా హరిశ్చంద్ర" ప్రదర్శించారు. ఆ రోజుల్లో ఆయన చలనచిత్ర నిర్మాణంలో ఎన్నో సరికొత్త ప్రయోగాలు చేశారు. 1917 సంవత్సరంలో హిందుస్తాన్ ఫిలిం కంపెనీకి మహారాష్ట్రలోని నాసిక్‌లో శంకుస్థాపన చేశారు. 19 సంవత్సరాల కెరీర్‌లో ఆయన 27 లఘు చిత్రాలు, 95 చలన చిత్రాలు సహా ఎన్నో చిత్రాలు నిర్మించారు. "రాజా హరిశ్చంద్ర" కాకుండా దాదాసాహెబ్ నిర్మించిన ప్రముఖ చిత్రాల్లో "మోహినీ భస్మాసుర్", "సత్యవాన్ సావిత్రి", "లంకా దహన్", "శ్రీ కృష్ణ జన్మ", "కాళీయ మర్దన్" ఉన్నాయి. ఆయన నిర్మించిన "మోహినీ భస్మాసుర్" పూర్తిగా మహిళా నటులతోనే నిర్మాణం అయిన తొలి సినిమాగా గుర్తింపు పొందింది. 1917 సంవత్సరంలో నిర్మించిన "లంకా దహన్" తొలి ద్విపాత్రాభినయ చిత్రంగా ప్రఖ్యాతి గడించింది. అలాగే 1932లో ఆయన నిర్మించిన "సేతు బంధన్" సినిమా చరిత్రలో చిట్టచివరి మూకీ చిత్రం. కాగా ఆయన ఒకే ఒక్క టాకీ చిత్రం నిర్మించారు. అదే "గంగావతరణ్". భారతీయ చలనచిత్ర రంగంలో దాదా సాహెబ్ ఫాల్కే పేరు సువర్ణాక్షరాలతో లిఖించారు. 1944 ఫిబ్రవరి 16వ తేదీన ఆయన మరణించారు.

భారత చలన చిత్ర రంగానికి ఎనలేని సేవలందించిన, అద్భుత విజయాలు సాధించిన వారికి అందించే అత్యుత్తమ గౌరవం దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు. దాదా సాహెబ్ ఫాల్కే శతజయంతి సంవత్సరం సందర్భంగా 1969లో ఈ అవార్డును నెలకొల్పారు. 2025 మే 1వ తేదీన "వేవ్స్" సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతీయ సినిమా సుసంపన్న చరిత్రను గుర్తు చేసుకుంటూ దాదాసాహెబ్ ఫాల్కేకు నివాళి అర్పించారు. 1913 మే 3వ తేదీన విడుదలైన తొలి భారతీయ చలన చిత్రం రాజా హరిశ్చంద్ర దాదా సాహెబ్ ఫాల్కే దర్శకత్వంలో రూపొందినదేనన్న విషయం ఆయన గుర్తు చేశారు. ●

**ఏప్రిల్ 21, 2026 : 18వ సివిల్ సర్వీసుల దినోత్సవం**

# ప్రభుత్వ అధికారులు వికసిత్ భారత్ నిర్మాణ శిల్పులు

***ప్రభుత్వ పథకాలు ఎంత మేరకు ప్రజల వరకు చేరాయి, సమాజంలోని అట్టడుగు స్థాయిలో వాటి వాస్తవ ప్రభావం ఎలా ఉంది అన్న అంశాలే పాలనలో నాణ్యతను నిర్ధారిస్తాయి. సివిల్ సర్వీసులు ఈ ప్రయత్నానికి వెన్నెముకగా నిలుస్తాయి. అందుకే సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ సివిల్ ఉద్యోగులను జాతికి "ఉక్కు కవచం"గా అభివర్ణించారు. ప్రజాసేవ, విధానాల రూపకల్పన, వాటి అమలులో ప్రభుత్వోద్యోగుల పాత్రను గుర్తిస్తూ ప్రతీ ఏడాది సివిల్ అధికారుల దినోత్సవం నిర్వహిస్తున్నాం. ఆ క్రమంలోనే ఏప్రిల్ 21వ తేదీన జాతి 18వ సివిల్ సర్వీసుల దినోత్సవాన్ని నిర్వహించుకుంటోంది.***





సత్పరిపాలనకు భరోసా ఇవ్వడం కావచ్చు లేదా ప్రభుత్వ పథకాలు, విధానాల అమలు కావచ్చు అన్నింటిలోనూ సివిల్ అధికారుల పాత్ర కీలకం. వారు అంకిత భావం, కట్టుబాటుతో జాతికి సేవలందిస్తారు. ప్రత్యేకించి అభివృద్ధి చెందిన దేశం కావాలన్న సంకల్పంతో జాతి ముందుకు సాగుతున్న సమయంలో వారి బాధ్యత మరింత ప్రాధాన్యం సంతరించుకుంటుంది. వికసిత్ భారత్ దిశగా సాగుతున్న ప్రయాణంలో వారి బాధ్యతలు, పాత్రను గుర్తు చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ “నాగరిక్ దేవో భవ” మంత్రాన్ని ఉపదేశించారు.

1947 ఏప్రిల్ 21వ తేదీన అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ అధికారుల తొలి బ్యాచ్‌ను ఉద్దేశించి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ ప్రసంగిస్తూ సివిల్ ఉద్యోగులను జాతికి “ఉక్కు చట్రం”గా అభివర్ణించారు. దేశ పౌరులకు సేవలందించడం ఇప్పుడు మీ అత్యున్నత విధి అని ఆ అధికారులకు “ఉక్కు మనిషి” సర్దార్ పటేల్ బోధించారు.

స్వతంత్ర భారత అధికార యంత్రాంగానికి ఆయన కొత్త ప్రమాణాలు నిర్దేశించారు. జాతికి సేవ చేయడాన్ని తన అత్యున్నత విధిగా భావించే వాడే సివిల్ ఉద్యోగి అని ఆయన అన్నారు. “సివిల్ ఉద్యోగులు ప్రజాస్వామిక విధానంలో పాలన నిర్వహిస్తారు. సంపూర్ణ నిజాయతీ, క్రమశిక్షణ, అంకిత భావంతో పని చేస్తారు. దేశం నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తారు” అని పటేల్ అన్నారు. నేడు మనం “వికసిత్ భారత్” (అభివృద్ధి చెందిన భారతదేశం) దిశగా సాగిస్తున్న ప్రయాణంలో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ మాటలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఒకప్పుడు అధికార యంత్రాంగం రెగ్యులేటర్ పాత్ర పోషించేది. పారిశ్రామికీకరణ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ గమనం అన్నింటినీ తన గుప్పిట్లో పెట్టుకునేది. కాని నేడు ఆ ఆలోచనా ధోరణి నుంచి దేశం ఎంతో పురోగమించింది. కాని నేటి అధికార యంత్రాంగం ప్రజల్లో ఔత్సాహిక పారిశ్రామిక ధోరణులను ప్రోత్సహించే వాతావరణం కల్పించడంతో పాటు వారు ప్రతీ ఒక్క అవరోధాన్ని దాటేందుకు సహాయం అందిస్తోంది. అందుకే సివిల్ సర్వీసులు కేవలం నిబంధనల గ్రంథాలను చేతిలో పెట్టుకునే ఒక యంత్రాంగంగా కాకుండా వృద్ధిసాధనలో క్రియాశీలమైన చోదకశక్తిగా నిలుస్తోంది అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

## నవభారత్ నిర్మాణ శిల్పులు

ఒక వ్యక్తి సివిల్ ఉద్యోగి అయినప్పుడు వారు అదే పాత్రలో లీనమై, అదే హోదాలో సేవలందించిన రోజులున్నాయి. కాని నేడు పరిస్థితులు మారాయి. “భారత్ పట్ల నాకు గల విజన్, 140 కోట్ల మంది భారతీయుల కలలు అన్నింటినీ పరిగణనలోకి తీసుకుని నేను ఈ మాట చెబుతున్నాను : మారిన వాతావరణంలో మీరు కేవలం సివిల్ ఉద్యోగులు కాదు. నవభారత్ నిర్మాణ శిల్పులు” అని ప్రధానమంత్రి మోదీ ఉటంకించారు. ఆ బాధ్యతను నెరవేర్చే

### అధికార యంత్రాంగానికి బంధన విముక్తి చేసిన ప్రభుత్వం

గత కొద్ది సంవత్సరాలుగా ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని బంధనాల నుంచి...ప్రత్యేకించి ప్రోటోకాల్, యంత్రాంగంలో శ్రేణీ క్రమం నుంచి విముక్తం చేసింది. ప్రధానమంత్రి మోదీ స్వయంగా ఈ తరహా శ్రేణీపరమైన భేదాలను ఛేదించుకుంటూ ముందుకు సాగారన్న విషయం మనందరికీ తెలిసిందే. కార్యదర్శుల నుంచి సహాయ కార్యదర్శుల వరకు అన్ని శ్రేణుల అధికారులతో ఆయన స్వయంగా తరచు మాట్లాడుతూ ఉంటారు. ట్రెయినీ అధికారులతో కూడా ఆయన సమావేశాలు నిర్వహిస్తూ ఉంటారు. వివిధ శాఖల్లోని అన్ని శ్రేణుల అధికారుల భాగస్వామ్యాన్ని, సరికొత్త ఆలోచనలు ఆవిష్కరించడాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారులతో “చింతన్ శిబిరాల” (మేధో మథనం) నిర్వహణను ఆయన ప్రోత్సహిస్తూ ఉంటారు. ఆయన ప్రయత్నాలు సరికొత్త పరివర్తన తీసుకువచ్చాయి. గతంలో అధికారులకు ఎన్నో సంవత్సరాల పాటు రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుల్లో పని చేసిన తర్వాత మాత్రమే కేంద్ర ప్రభుత్వ యంత్రాంగంలో డెప్యుటేషన్‌పై పని చేసే అవకాశం వచ్చేది. కాని అధికారులకు కేంద్ర ప్రభుత్వంలో పని చేసిన పూర్వ అనుభవం ఏదీ లేకుండా అట్టడుగు స్థాయిలో కేంద్ర పథకాలను వారు ఎలా అమలు చేయగలుగుతారు అన్న విషయం గతంలో ఎవరూ పరిగణనలోకి తీసుకోలేదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని “అసిస్టెంట్ సెక్రటరీ కార్యక్రమం” కింద ఈ వ్యత్యాసాన్ని తొలగించేందుకు ప్రధానమంత్రి కృషి చేశారు. ఫలితంగా యువ ఐఏఎస్ అధికారులకు కెరీర్ ప్రారంభం నుంచే కేంద్రప్రభుత్వంలో భాగంగా పని చేసి, అనుభవం గడించే అవకాశం కల్పించారు.

### సాంకేతిక విప్లవానికి సివిల్ అధికారులు సిద్ధం కావాలి

సివిల్ అధికారులు టెక్నాలజీని అవగాహన చేసుకుని పని చేయగలిగే నైపుణ్యాలు అలవరచుకోవడమే కాదు...స్మార్ట్, సమ్మిళిత ప్రభుత్వ నిర్వహణకు దీటుగా సాధికారత సాధించాలి. ప్రస్తుత టెక్నాలజీ యుగంలో పాలన అంటే ఇప్పటికి అందుబాటులో ఉన్న వ్యవస్థలను ఉపయోగించుకోవడమే కాదు...కొన్ని రెట్లు అధికంగా అవకాశాలు పెంచుకోగలగాలి. కృత్రిమ మేధ, క్వాంటమ్ ఫిజిక్స్ వంటి రంగాల్లో చోటు చేసుకుంటున్న అత్యాధునిక మార్పులను పరిగణనలోకి తీసుకుని సివిల్ అధికారులు ప్రస్తుతం చోటు చేసుకుంటున్న సాంకేతిక విప్లవంతో కలిసి పని చేసేందుకు సంపూర్ణంగా సంసిద్ధులు కావాలి.



## సత్పరిపాలన అంటే విశ్వాస సాధన

- గతంలో తమ పత్రాలకు అధికారక ధృవీకరణ కోసం ప్రజలు గెజిటెడ్ అధికారుల దగ్గరకు వెళ్లాల్సివచ్చేది. కాని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం తమ పత్రాలను తామే సెల్ఫ్-అటెస్ట్ చేసుకునే అవకాశం పౌరులకు కల్పించింది.
- 2016 జనవరి ఒకటో తేదీ నుంచి గ్రూప్ సి, గ్రూప్ బి నాన్ గెజిటెడ్ ప్రభుత్వోద్యోగాలకు ఇంటర్వ్యూల విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసింది.
- గతంలో ఫిర్యాదుల పరిష్కారానికి కనీసం సగటున 62 రోజుల సమయం పట్టేది. కాని నేడు అది 13 రోజులు తగ్గింది. చాలా కేసుల్లో ఫిర్యాదులను 5, 6 రోజుల వ్యవధిలోనే పరిష్కరిస్తున్నారు.

## నేషనల్ సివిల్ సర్వీసుల దినోత్సవ నిర్వహణ ధ్యేయం

- సివిల్ సర్వీస్ అధికారులు చేసిన పనులు, ప్రయత్నాలను ప్రశంసించి ప్రభుత్వం వారిలో ఉత్తేజం నింపుతోంది.
- సివిల్ సర్వీసుల పరిధిలోకి వచ్చే విభిన్న శాఖల పనితీరును మదింపు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం దీన్ని ఒక అవకాశంగా మలుచుకుంటోంది.
- అసాధారణ పనితీరు ప్రదర్శించిన అధికారులకు వ్యక్తిగతంగాను, బృందాలుగాను కూడా కేంద్ర ప్రభుత్వం ప్రశంసలు అందిస్తోంది.
- ప్రజా పాలనా రంగంలో అనన్య సామాన్యమైన సేవలందించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులను ప్రధానమంత్రి స్వయంగా సత్కరిస్తారు.



క్రమంలో మనని మనం సాధికారం చేసుకోవాలి. జాతీయ లక్ష్యాల సాధనకు మన సమయాన్ని అంకితం చేయాలి. ప్రతీ సగటు పౌరుని కలలను మనవిగా భావించాలి. ఇవన్నీ మనం చేయగలిగితే "వికసిత్ భారత్" ఆవిర్భావాన్ని మన కళ్లతో వీక్షించగలుగుతాం అన్నారు.

### సివిల్ సర్వీసు సంస్కరణలకు కొత్త రూపం

దేశంలో సివిల్ సర్వీసుల విభాగంలో సంస్కరణలకు కొత్త రూపం ఇవ్వాల్సిన సమయం ఇది. సంస్కరణల గమనాన్ని మనం వేగవంతం చేయాలి. వాటి పరిధి విస్తరించాలి. మౌలిక వసతులు కావచ్చు, పునరుత్పాదక ఇంధన లక్ష్యాలు, అంతర్గత భద్రత, అవినీతి నిర్మూలనకు కట్టుబాటు, సామాజిక సంక్షేమ పథకాలు లేదా క్రీడలు, ఒలింపిక్ లక్ష్యాలు...ఇలా అన్ని విభాగాల్లోనూ మనం నూతన సంస్కరణలు ప్రవేశపెట్టాలి. మనం ఇప్పటి వరకు సాధించినది ఏదైనా ప్రశంసనీయమే, కాని ఇప్పుడు దానికి ఎన్నో రెట్లు అధికంగా కృషి చేయాల్సి ఉంది. అన్నింటితో పాటు మనం మరో ముఖ్య విషయం కూడా దృష్టిలో ఉంచుకోవాలి. "ప్రపంచం ఎంతగా టెక్నాలజీ ఆధారితంగా మారిపోయిందనేది ప్రధానం కాదు. మనిషిగా మన తీర్పు అన్నింటి కన్నా ప్రధానం" అన్నవిషయం గుర్తుంచుకోవాలి. సునిశితంగా ఉండాలి. పేదల మాట వినాలి. వారి బాధను అర్థం చేసుకోవాలి. వారి సమస్యల పరిష్కారం మీ అత్యున్నత

## పాత్ర ఆధారిత వైఖరికి ప్రభుత్వం పెద్ద పీట

- సివిల్ సర్వీసుల్లో సామర్థ్యాలు, సమర్థత నిర్మాణానికి ఒక కొత్త నిర్మాణాత్మక ఫ్రేంవర్క్ ను ఏర్పాటు చేశారు.
- అభ్యాసం, వృత్తి నైపుణ్యాల అభివృద్ధి విధానాలన్నింటినీ ప్రజాస్వామీకరించారు.
- ప్రతీ అధికారికి వారి వ్యక్తిగత సామర్థ్యాలు, వారిపై పెట్టుకున్న అంచనాలకు దీటుగా ప్రత్యేక బాధ్యతలు నిర్వచించి, కేటాయిస్తున్నారు.





సివిల్ సర్వీసులు సమకాలీన సవాళ్లకు దీటుగా తమను తాము మలుచుకోవాలి. అప్పుడే అవి నేటి సమాజానికి ఉపయోగకరంగా నిలుస్తాయి. మనం ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా నూతన లక్ష్యాలు నిర్దేశించుకుటూ వాటిని సాధించడం, అధిగమించడానికి నిరంతరం కృషి చేయాలి. మిమ్మల్ని మీరు సవాలు చేసుకోవడమే విజయానికి మూలసూత్రం.

-నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

ప్రాధాన్యతగా భావించాలి. "అతిథి దేవో భవ" (మన ఇంటికి వచ్చిన అతిథి దేవునితో సమానం) అన్న నానుడికి దీటుగా మనం "నాగరిక్ దేవో భవ" (సమాజంలోని పౌరులే దేవుళ్లు) అన్న మంత్రంతో ముందడుగేయాలి. మిమ్మల్ని మీరు సివిల్ ఉద్యోగులుగా కాకుండా "వికసిత్ భారత్" నిర్మాణ శిల్పులుగా సంసిద్ధం చేసుకోవాలి.

### సత్పరిపాలన కీలకం

జీవితంలో ప్రభుత్వోద్యోగులు అనుసరించాల్సిన రెండు వైఖరులను ప్రధానమంత్రి సూచించారు. అందులో ఒకటి పనులు జరిగేలా చూడడం అయితే రెండోది వాటి తీరులో అవి జరిగేలా చూడడం. అందులో మొదటిది చురుకైన వైఖరి కాగా రెండోది నిష్క్రియాత్మకమైనది. పనులు పూర్తయ్యేలా చూడాలని భావించే వారు వాటిని తమ అధీనంలోకి తెచ్చుకుని తమ బృందాలకు చోదకశక్తులుగా నిలుస్తారు. "ప్రజల జీవితాల్లో పరివర్తన తీసుకురావాలన్న బలమైన కాంక్ష ఉన్న వారు చిరస్మరణీయమైన వారసత్వ ముద్ర వదులుతారు. మీ కోసం మీరు ఏం చేసుకున్నారన్న దాని కన్నా ప్రజల జీవితాల్లో ఏ విధమైన పరివర్తన తీసుకువచ్చాం అన్నది ప్రధానంగా స్వీకరిస్తారు" అని కర్మయోగులకు ప్రధానమంత్రి చెప్పారు. "దీనికి సత్పరిపాలన కీలకం. ప్రజా సంక్షేమమే కీలకంగా సాగే పరిపాలన సమస్యలను పరిష్కరించి, మెరుగైన ఫలితాలు అందించగలుగుతుంది".

పీఎం మోదీ పాలనా మంత్రం

# నాగరిక్ దేవో భవ


*వ్యవస్థలన్నింటిలోనూ విప్లవాత్మక పరివర్తన చోటు చేసుకుంటున్న ఈ 21వ శతాబ్దిలో భారత్ వేగంగా ముందుకు పురోగమిస్తోంది. ఈ సరికొత్త వాస్తవానికి దీటుగా ప్రభుత్వ సర్వీసులను నిరంతరం ప్రక్షాళన చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఏప్రిల్ 2-8 తేదీల మధ్యన "కర్మయోగి సాధనా సప్తాహం" నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ సేవకులనుద్దేశించి ప్రసంగిస్తూ "నాగరిక్ దేవో భవ" అన్న పాలనా మంత్రాన్నిఉటంకించారు. స్థానిక కార్యాలయాలే సగటు పౌరులకు ప్రభుత్వ స్వరూపంగా కనిపిస్తాయని ఆయన అన్నారు.*

### ప్రభుత్వోద్యోగులకు పిఎం మోదీ మంత్రం

- దేశ పౌరులకు రోజు రోజుకీ "జీవన సౌలభ్యం" పెంచేదిగాను, "జీవన నాణ్యత" మెరుగుపరిచేదిగాను మన పాలన ఉండాలి.
- ప్రతీ రోజూ ఏదో ఒకటి కొత్తది నేర్చుకోవాలి. "కర్మయోగి" స్ఫూర్తికి దీటుగా మిమ్మల్ని మీరు మలచుకోవాలి.
- పరిపాలనా సేవల సంస్కరణ, మార్పు అంటే ప్రభుత్వోద్యోగుల ప్రవర్తన, వైఖరిలో మార్పు తేవడమే.
- ఇతరులు గీసిన గీతను చిన్నది చేయడం కన్నా మరింత పొడవైన మీ సొంత రేఖ మీరు గీసుకోవడమే విజయానికి మౌలిక సూత్రం.
- పూర్వం అమలులో ఉన్న వ్యవస్థలో అధికార హోదా పొందడం పైనే ప్రధానంగా దృష్టి ఉండేది. కాని నేడు విధినిర్వహణ స్ఫూర్తికి ప్రాధాన్యం వచ్చింది.
- ఎవరు ఏ హోదాలో ఉన్నారనే దాని కన్నా పని ప్రాధాన్యాన్ని పెంచడం పైనే దృష్టి కేంద్రీకరించాలి. ఏ నిర్ణయం తీసుకునే ముందైనా "నా విధి నేను ఏం చేయాలని కోరుతోంది" అని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి. అందుకు దీటుగా పని చేయడం వల్ల దాని సానుకూల ప్రభావం ఎన్నో రెట్లు పెరుగుతుంది.
- మీరు చేసే పని ఏదైనా 2047 నాటికి వికసిత్ భారత్ విజన్ కోణంలో వీక్షించండి. మీరు చేస్తున్న ప్రయత్నాలు జాతి అభివృద్ధి ప్రయాణానికి ఎంత వాటా అందిస్తాయి అని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి.
- మీ వ్యక్తిగత పరివర్తనే వ్యవస్థాత్మక పరివర్తనగా రూపాంతరం చెందుతుందన్న విషయం గుర్తుంచుకోండి.
- ఇది సాధించడానికి అసాధారణ శక్తి అవసరం. లోతైన సేవా స్ఫూర్తి నుంచే ఈ శక్తిని పొందగలుగుతాం.

### మెరుగైన పాలనకు టెక్నాలజీ

- నేటి ప్రపంచంలో మనం "అభ్యాసం" గురించి మాట్లాడుతుంటే టెక్నాలజీ ప్రాధాన్య క్రమంలో అగ్రస్థానంలో నిలుస్తుంది.
- గత 11 సంవత్సరాల కాలంలో పరిపాలన నుంచి ఆర్థిక రంగానికి సేవలందించే వరకు విభిన్న అంశాల్లో మనం ప్రభుత్వ, పాలనా విధుల్లో సాంకేతిక విప్లవం పరివర్తిత శక్తిని వీక్షించగలిగాం.
- ఏఐ ఆవిర్భావంతో సమాజ మార్పులో వేగం పెరిగింది. సాంకేతిక అవగాహన పెంచుకుని, ప్రభుత్వ సేవలకు దాన్ని ఉపయోగించుకోవడం ప్రధానంగా మారింది.
- టెక్నాలజీ, డేటాను చక్కగా అర్థం చేసుకోవడమే సమర్థవంతమైన పాలన, ప్రజా సేవకుల పోటీ సామర్థ్యానికి గీటురాయిగా మారింది.
- మీ విధాన నిర్ణయాలకు టెక్నాలజీ పునాదిగా నిలుస్తుంది. అందుకే ఏఐలో నిరంతర అభ్యాసానికి ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది.



### సివిల్ ఉద్యోగుల దినోత్సవం : సంకల్ప దినోత్సవం

సివిల్ ఉద్యోగుల దినోత్సవం అనేది కేవలం వార్షికంగా నిర్వహించే ఒక సాంప్రదాయిక వేడుక కాదు. అన్నింటినీ మించి అది సంకల్పాలు చేసుకునే రోజు. నిర్దేశిత కాలపరిమితిలో ప్రభుత్వ నిర్ణయాలు అమలుపరిచేందుకు అవసరమైన ఉత్సాహం, శక్తిని కూడగట్టుకునేందుకు ఒక మంచి అవకాశం. మనం ఈ రోజును నూతన శక్తి, స్ఫూర్తి, బలం, సామర్థ్యం, సంకల్పాలను ఉత్తేజితం చేసుకునేందుకు ఉపయోగించుకున్నట్టయితే మనం సాధించాలనుకునే విజయాలను స్వయంగా వీక్షించగలుగుతాం అని పిఎం మోదీ ప్రగాఢంగా విశ్వసిస్తారు. ప్రతీ దశలోనూ మన కోసం, మన సహచరుల కోసం, మొత్తం వ్యవస్థ కోసం సామర్థ్యాల నిర్మాణమే మన ప్రయత్నం కావాలి అని ఆయన నొక్కి చెబుతారు. ●

*ప్రధానమంత్రి పాల్గొన్న కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

‘ఎర్ర స్థావరం’ నుంచి హరిత వృద్ధి హారం దాకా...

## సరికొత్త ప్రగతి గాథకు ప్రతీక

# నక్సల్ విముక్త భారత్





*నక్సలిజం, మావోయిస్టు హింసపై పోరులో ఒక నిర్ణయాత్మక దశను భారత్ విజయవంతంగా అధిగమించింది. గడచిన పుష్కర (12 ఏళ్ల) కాలంలో జాతీయ భద్రత రీత్యా ఇదొక విశిష్ట విజయం. నక్సలిజం కబంధ హస్తాల నుంచి దేశం ఎట్టకేలకు విముక్తమై, పూర్తి ఉపశమనం పొందే స్థితికి చేరింది. బాంబులు-తుపాకుల ఆధిపత్యాన్ని రూపుమాపి, న్యాయం-శాంతి నెలకొల్పడంలో రాజ్యాంగ శక్తి, చట్టబద్ధ పరిపాలన పైచేయి సాధించాయి. ఒకనాడు 'ఎర్ర స్థావరం'గా ప్రాచుర్యం పొందిన ప్రాంతాలు ఇప్పుడు ప్రగతి కూడళ్లుగా, హరిత వృద్ధి గాథను చాటే గళాలుగా మారాయి. భయం నీడన, అంధకారంలో మగ్గిన ప్రాంతాలన్నిటా నేడు ప్రగతి కాంతులు ప్రసరిస్తున్నాయి. దశాబ్దాలుగా దేశాన్ని వేధించిన ఈ బెడదను నిర్దిష్ట కాలవ్యవధిలో, క్రమపద్ధతి ద్వారా నిర్మూలించడంతో 'నక్సల్ విముక్త భారత్'పై ప్రభుత్వం శపథం 2026 మార్చి 31 నాటికి చారిత్రక విజయంగా రూపుదిద్దుకుంది. ఇది నిస్సందేహంగా దేశం ఎంతో గర్వించదగిన ఘట్టం...*

**ఒకప్పుడు తుపాకీ కాల్పులు మారుమోగిన చోట.. ఇవాళ ప్రగతి గీతాలు ప్రతిధ్వనిస్తున్నాయి. భయం గొలిపే రాత్రి వేళలను నేడు ఆశా కిరణాలు కాంతిమంతం చేస్తున్నాయి. నిశ్శబ్దం రాజ్యమేలిన అడవులలోని జన జీవనంలో ఇప్పుడు మందహాసం చిందేస్తోంది. చెక్కుచెదరని ధైర్యం, మొక్కవోని సంకల్పంతో భారత్ నవ్య చరితను లిఖిస్తోంది.**

*పార్లమెంటులో 2026 మార్చి 30నాటి ప్రసంగంలోని ఈ వాక్యాలు– దేశంలో నక్సలిజం నిర్మూలన సహా నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో పరిణామాత్మక మార్పును కవితాత్మకంగా చిత్రించాయి. అంటే... బాంబులు-తుపాకుల మోతతో దద్దరిల్లిన చోట నేడు ఉపాధి అవకాశాలు విస్తరిస్తున్నాయి. భయం, అంధకారం రాజ్యమేలిన చోట ఇవాళ అభివృద్ధి వెలుగులు ప్రసరిస్తున్నాయి. ఇదొక నవ శకానికి నాంది... అభివృద్ధి, భద్రత, ఆకాంక్షభరిత యుగం. హింస స్థానాన్ని ప్రగతి భర్తీ చేసింది... ఈ విజయగాథే అందుకు సాక్ష్యం. విధానం, సంకల్పం, నాయకత్వాల సమన్వయంతో సమష్టిగా కృషి చేస్తే అసాధ్యం కచ్చితంగా సుసాధ్యమవుతుంది.*



చరిత్ర పుటల్లో కొన్ని తేదీలు, ఘట్టాలు ఎన్నటికీ చెరగని స్వర్ణాక్షరాలతో ముద్ర వేసుకోవడం పరిపాటి. అలాంటి ఒక తేదీగా 2026 మార్చి 31 చరిత్రలో భాగమైంది. ఇప్పటిదాకా దీనికి జాతీయంగా ఆర్థిక సంవత్సరం చివరి రోజుగానూ, అంతర్జాతీయంగా ఈఫిల్ టవర్ ప్రారంభోత్సవ దినంగానూ, అమెరికాలో ఆఫ్రికన్-అమెరికన్లకు తొలిసారి ఓటు హక్కు దక్కిన తేదీగానూ గుర్తింపు ఉంది. ఇకపై ఈ తేదీ "నక్సల్ విముక్త భారత్"కు, సామాజిక-ఆర్థిక ప్రగతికి ప్రతీకగా నిలుస్తుంది. 'ఎర్ర బీభత్సం' వల్ల అభివృద్ధికి నోచని ప్రాంతాలు, పురోగమన పథంలో పాదం మోపాయి. మార్చి 31కి ఒక రోజు ముందు.. అంటే– భారత్ నక్సల్ విముక్తం కావాలని నిర్దేశించుకున్న రోజుకు 24 గంటలు ముందుగానే– ఈ లక్ష్యం నెరవేరిందని ప్రజాస్వామ్య నిలయమైన పార్లమెంటులో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. దశాబ్దాలుగా దేశాన్ని పీడించి, గిరిజన ప్రాంతాల్లో కల్లోలం రేపి, అభివృద్ధిని అడ్డుకున్న హింసాత్మక నక్సలిజం ఇప్పుడొక అదృశ్య అధ్యాయంగా మారింది. కేంద్ర ప్రభుత్వ పటిష్ఠ, విస్పష్ట విధానం ఈ సమస్యకు అంతం పలికింది. దీంతో దశాబ్దాలుగా దేశాన్ని పీడించిన

సమస్య సమూల నిర్మూలన ఘట్టంగా శతాబ్దాల తరబడి గుర్తుండిపోయే తేదీగా 2026 మార్చి 31కి గుర్తింపు లభించింది. ఈ బెడదకు స్వస్తి పలకడంలో కేంద్ర ప్రభుత్వం బహుముఖ వ్యూహంతో పటిష్ఠ భద్రత చర్యలు చేపట్టింది. దీంతోపాటు అభివృద్ధి కార్యక్రమాల వేగం పెంచి, మానవీయ అనుసంధాన హిత విధానాలను అమలు చేసింది. నక్సలైట్ల మౌలిక సదుపాయాలు సహా వారి సాయుధ శ్రేణులను రూపుమాపడంలో అన్నివిధాలా సమన్వయంతో సాగిన సమష్టి కృషి ఇందులో కీలక పాత్ర పోషించింది. వాస్తవానికి నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించే నాటికి మూడు అత్యంత కల్లోల ప్రాంతాలు– జమ్మూకాశ్మీర్, ఈశాన్య భారతం, వామపక్ష తీవ్రవాద ప్రభావిత 'ఎర్ర స్థావరాల'లో జాతీయ భద్రత తీవ్ర ప్రమాదంలో ఉంది. ఈ ప్రాంతాల్లో కల్లోలం ఫలితంగా నాలుగైదు దశాబ్దాల నుంచీ వేలాదిగా ప్రాణనష్టం, విపరీతంగా ఆస్తి నష్టం సంభవించింది. దీనివల్ల జాతీయ బడ్జెట్లో అధికశాతాన్ని పేదల ప్రగతి కోసం కాకుండా ఈ ప్రాంతాల్లో శాంతిభద్రతల నిర్వహణకే వెచ్చించాల్సి వచ్చింది. ఈ సంఘటనల వల్ల భద్రత బలగాల్లోనూ ప్రాణనష్టం తప్పలేదు. అయితే, 2014 తర్వాత కేంద్ర ప్రభుత్వం ఈ మూడు సంక్లిష్ట ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించి, దీర్ఘకాలిక వ్యూహంతో క్రమబద్ధ చర్యలు చేపట్టింది.

## నక్సలిజం ఆవిర్భావం

పశ్చిమ బెంగాల్లోని నక్సల్బరీ ఉద్యమం నుంచి 1967లో పుట్టుకొచ్చిన నక్సలిజం, అనంతర కాలంలో 'ఎర్ర స్థావరం'గా పేరుపొందిన ప్రధాన ప్రాంతాలకు విస్తరించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని కొన్ని ప్రాంతాలు సహా ఛత్తీస్గఢ్, జార్ఖండ్, ఒడిషా, మహారాష్ట్ర, కేరళ, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు దీనివల్ల తీవ్రంగా ప్రభావితమయ్యాయి.

స్వతంత్ర భారత చరిత్రలో 1971 అత్యధికంగా 3,620 హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్న సంవత్సరంగా నిలిచిపోయింది. అటుపైన 1980 దశకంలో 'పీపుల్స్ వార్ గ్రూప్' తన పరిధిని మరింత విస్తరింపజేసింది. ఆ దశాబ్దం తర్వాత వివిధ వామపక్ష తీవ్రవాద వర్గాలు క్రమంగా పరస్పరం విలీనమవుతూ 2004లో ప్రముఖ 'సీపీఐ' (మావోయిస్టు) వర్గం ఏర్పడింది. నక్సలైట్ల హింస అత్యంత విషమ రూపం సంతరించుకుంది. ఇది పశుపతి నాథ్ (కఠ్మాండూ–నేపాల్) నుంచి తిరుపతి వరకు విస్తరించి 'ఎర్ర స్థావరం'గా ప్రాచుర్యం పొందింది. దేశ భౌగోళిక విస్తీర్ణంలో 17 శాతం మేర విస్తరించి, 12 కోట్ల జనాభాపై దుష్ప్రభావం చూపింది. పర్యవసానంగా ఆయా ప్రాంతాల ప్రజలు ఏళ్ల తరబడి దారిద్ర్యంలో మగ్గాల్సి వచ్చింది. దేశ జనాభాలో 10 శాతం ప్రజానీకం నక్సలైట్ల హింస నీడనఅనుక్షణం భయాందోళనలతో జీవించాల్సిన దుస్థితి ఏర్పడింది. దీంతో పోలిస్తే దేశంలోని మరో రెండు ప్రధాన కల్లోల ప్రాంతాలు– కాశ్మీర్ సహా



**మావోయిస్టు హింస ఫలితంగా మధ్య-తూర్పు భారత ప్రాంతాల్లోని అనేక జిల్లాల్లో అభివృద్ధికి ఆటంకం ఏర్పడటం వాస్తవం. అందుకే, మా ప్రభుత్వం మావోయిస్టు హింస నిర్మూలన దిశగా 2015లో సమగ్ర 'జాతీయ విధానం-కార్యాచరణ ప్రణాళిక'ను రూపొందించింది. హింసను ఉక్కుపాదంతో అణచివేసే కఠిన విధానం అమలు సహా మౌలిక సదుపాయాల కల్పన, సామాజిక సాధికారత కల్పనపై దృష్టి సారించింది. తద్వారా ఆ ప్రాంతాల్లోని పేదల జీవితాల్లో సానుకూల మార్పులు తేవడానికి కృషి చేశాం.**

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*



## ‘ఎర్ర స్థావరం’ నుంచి నక్సలిజం విముక్త భారత్ వరకు.. (2014-2026)

*పటిష్ఠ భద్రత చర్యలు, మౌలిక సదుపాయాల కల్పన, నక్సలైట్ల ఆర్థిక మూలాల నిర్మూలన, లొంగుబాటు విధానంతో కూడిన కేంద్ర ప్రభుత్వ వ్యూహం సానుకూల ఫలితాలిచ్చింది. స్వాతంత్ర్యం తర్వాత భారత్ ఎదుర్కొన్న అత్యంత సంక్లిష్ట భద్రత సవాళ్లలో వామపక్ష తీవ్రవాదం (నక్సలిజం) ఒకటి. దీనివల్ల ప్రభావితమైన రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ ప్రాంతాలను నక్సలిజం నుంచి విముక్తం చేసినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ దిశగా చేపట్టిన వివిధ రకాల చర్యలివే...*

### జాతీయ విధానం... కార్యాచరణ ప్రణాళిక-2015

- నక్సలిజం సమూల నిర్మూలన లక్ష్యంగా “వామపక్ష తీవ్రవాద వ్యతిరేక జాతీయ విధానం- కార్యాచరణ ప్రణాళిక”ను 2015లో ప్రభుత్వం ఆమోదించింది. అనేక భద్రత చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, స్థానిక సమాజాల హక్కులు-అధికారాలకు భరోసా వంటి వ్యూహాలకు ప్రాధాన్యంతో ఈ చట్రం రూపొందింది.
- వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. కేంద్ర సాయుధ పోలీసు బలగాల మోహరింపు, ఇండియా రిజర్వ్ బెటాలియన్ల ఏర్పాటు, హెలికాప్టర్ తోడ్పాటు, పోలీసు బలగాలకు శిక్షణ-ఆధునికీకరణ, తగినన్ని నిధుల లభ్యత, ఆయుధాలు-పరికరాల సరఫరా వగైరాలను తన వ్యూహంలో భాగం చేసింది. వీటన్నిటితోపాటు నిఘా సమాచార ఆదానప్రదానం, పటిష్ఠ పోలీస్ స్టేషన్ల నిర్మాణం వంటి కార్యకలాపాలను కూడా చేపట్టింది.

**₹3681.73**

**కోట్ల మేర నిధులను వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల సామర్థ్యం పెంచేందుకుగాను 2014-15 నుంచి ‘భద్రత సంబంధ వ్యయ పథకం’ (ఎస్ఆర్ఈఎస్) కింద కేంద్ర ప్రభుత్వం కేటాయించింది.**

ఈశాన్య భూభాగంలో 1 శాతం ఉగ్రవాదంతో సతమతం కాగా, మరోవైపు సాధారణ అలజడులు, ఆందోళనలతో 3.3 శాతం జనాభా ప్రభావితమైంది. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ నాయకత్వాన 2014 నుంచి కేంద్ర ప్రభుత్వం వామపక్ష తీవ్రవాద ప్రభావిత ‘ఎర్ర స్థావరం’లో సమగ్ర వ్యూహాన్ని అమలు చేసింది. ఇది ప్రధానంగా మూడు కీలకాంశాలు... ‘చర్చలు, భద్రత, సమన్వయం’తో కూడిన వ్యూహం. దీనికింద చేపట్టిన చర్యలు 2014-2026 మధ్య కాలాన్ని భారత జాతీయ భద్రత చరిత్రలో ‘స్వర్ణ యుగం’గా నిలిపాయి. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా- “2026 మార్చి 31 నాటికి నక్సలైట్ల హింస నుంచి దేశాన్ని విముక్తం చేసి తీరుతాం” అని పలుమార్లు స్పష్టం చేశారు. ఈ వ్యూహం అమలుతో ఈశాన్య భారతంలోని అనేక ప్రాంతాల్లో 10,000 మందికిపైగా యువత ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో

“

**నక్సలైట్ - మావోయిస్టు ఉగ్రవాదంపై మా ప్రభుత్వం 2014 నుంచి భారీ దాడులు ప్రారంభించింది. ప్రత్యేకించి, నగరాల్లో వారికి అండగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ‘పట్టణ నక్సలైట్ల’ను, వారి మద్దతుదారులను నిర్వీర్యం చేసింది. సిద్ధాంతపరమైన పోరాటంలో వారిపై మేం విజయం సాధించాం. అలాగే, వారి స్థావరాల్లోనే నక్సలైట్లను ఎదుర్కొన్నాం. ఈ కృషి ఫలితాలు నేడు దేశమంతటా ప్రస్ఫుటం అవుతున్నాయి.**


*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*




# నిరంతర తగ్గుముఖం పట్టిన హింస

- 'జాతీయ విధానం... కార్యాచరణ ప్రణాళిక-2015' అమలుతో హింస తగ్గుముఖం పడుతూ వచ్చింది. జాతీయ భద్రతకు అత్యంత ముప్పుగా పరిణమించిన వామపక్ష తీవ్రవాదం అదుపులోకి వచ్చింది.
- దేశవ్యాప్తంగా 2014లో వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాల సంఖ్య 126 కాగా, 2025 నాటికి 11 జిల్లాలకు పరిమితమైంది.


**తీవ్ర ప్రభావిత జిల్లాలు**




**వామపక్ష తీవ్రవాద ప్రేరిత హింస**




**భద్రత దళాల్లో మరణాల తగ్గుదల**




**నక్సలైట్ల మరణాలు**

| సంవత్సరం | సంఖ్య |
|---|---|
| 2025 | 364 |

- మొత్తం 1,022 మందిని అరెస్టు చేయగా, 2,337 మంది లొంగిపోయారు.

**వామపక్ష తీవ్రవాద సంబంధిత హింసాత్మక ఘటనలు నమోదైన పోలీసు స్టేషన్లు**

| సంవత్సరం | పోలీసు స్టేషన్లు |
|---|---|
| 2010 | 465 |
| 2025 | 119 |
| 2026 | 60 |

**24** మంది నక్సలైట్లు 2025 మే 23న లొంగిపోయారు.

**197** మంది నక్సలైట్లు ఛత్తీస్‌గఢ్‌లోనూ, 61 మంది మహారాష్ట్రలోనూ 2025 అక్టోబరులో లొంగిపోయారు.

**7,409** మంది 2019 జనవరి 15 నుంచి 2026 మధ్య అరెస్టు కాగా, 5,880 మంది లొంగిపోయారు.

**706** మంది నక్సలైట్లు 2024, 2025 నుంచి 2026 మార్చి వరకూ ఎదురు కాల్పులలో మరణించారు.

**సాకారమవుతున్న సంకల్పం**

**2,218** మంది నక్సలైట్ల అరెస్ట్

**4,839** మంది నక్సలైట్ల లొంగుబాటు

మమేకమయ్యారు. అలాగే, శాంతిభద్రతల పునరుద్ధరణ దిశగా కొనసాగిన అవిరళ కృషి 12 శాంతి ఒప్పందాలతో ఎట్టకేలకు ఫలించింది. మరోవైపు రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 రద్దుతో జమ్మూకాశ్మీర్, లద్దాఖ్ ప్రాంతాల ప్రగతిలోనూ నవ శకం ఆరంభమైంది.

## 'ఎర్ర బీభత్సం' నుంచి భారత్ విముక్తం

జాతీయ భద్రత పరంగా 12 సంవత్సరాల్లో దేశం సాధించిన అత్యంత భారీ విజయాలలో ఒకటి నక్సలైట్-మావోయిస్టు ఉగ్రవాదాన్ని రూపుమాపడం. దీనికిముందు... 2014 నాటికి పరిస్థితి ఎంత తీవ్రంగా ఉండేదంటే- దేశం నడిబొడ్డున భారత రాజ్యాంగం అమలు కాకపోగా... మావోయిస్టులు సమాంతర



పునరావాసం... ప్రోత్సాహకాల ప్రభావం సుస్పష్టం

- పునరావాస విధానం కింద వామపక్ష తీవ్రవాద ఉన్నత శ్రేణులకు ₹5 లక్షలు, దిగువ శ్రేణులకు ₹2.5 లక్షల వంతున ప్రభుత్వం తక్షణ సాయంగా మంజూరు చేసింది.

**₹50,000**

వంతున లొంగినవారికి ప్రోత్సాహకం ఇవ్వగా, లొంగుబాటు సామూహికమైతే దీనికి రెట్టింపు మొత్తం ఇచ్చింది.



- లొంగిపోయిన ప్రతి నక్సలైట్కూ ఒక మొబైల్ ఫోన్.

- ఆయుధాలు అప్పగిస్తే అదనపు పరిహారం మంజూరు.
- అంతేకాకుండా పునరావాస కేంద్రాల్లో నైపుణ్య శిక్షణ, ఉపకరణాల పంపిణీ కూడా చేపట్టింది.

**₹10,000**

వంతున నెలవారీ సహాయంగా 36 నెలలపాటు మంజూరు సహా ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద లబ్ధిదారులందరికీ గృహ వసతి కల్పించింది.

- 'నక్సల్ విముక్తం'గా ప్రకటితమైన పంచాయతీల పరిధిలో అభివృద్ధి పనుల కోసం ₹1 కోటి చొప్పున ఆర్థిక సహాయం అందించింది.
- లొంగిపోయిన నక్సలైట్లలో పురుషులకు ₹5 లక్షలు, మహిళలకు ₹2 లక్షలు వంతున రుణం మంజూరు. దీంతోపాటు వారి పిల్లలకు 12వ తరగతి వరకూ ఉచిత విద్య.


ప్రభుత్వాలనునడుపుతుండే వారు. ఆ ప్రాంతాల్లో పోలీసులు, అధికారులు విధులు నిర్వర్తించలేని దుస్థితి ఉండేది. నక్సలైట్ల ప్రాబల్యం వల్ల ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా నిస్సహాయ స్థితిలో పడింది. సుమారు 125 జిల్లాలు మావోయిస్టు హింసతో ప్రభావితమయ్యాయి. కానీ, గత 12 ఏళ్లలో నిరంతర కృషి వల్ల మావోయిస్టు ఉగ్రవాదం నుంచి విముక్తమైన ఆయా ప్రాంతాల ప్రజానీకం ఇప్పుడు స్వేచ్ఛావాయువులు పీలుస్తోంది. కొన్ని

> **స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రజలు ఆకాంక్షించిన అనేక కీలక కార్యక్రమాలు గడచిన 12 సంవత్సరాల్లో నరేంద్ర మోదీ నాయకత్వాన సాకారమయ్యాయి. వీటన్నిటికీ తోడు 'నక్సలిజం విముక్త భారత్' స్వప్నం కూడా ఆయన పాలనలో సాకారమవుతోంది. అందుకే, ఈ పుష్కరం దేశానికి అత్యంత శుభప్రద కాలమై చరిత్రకెక్కింది.**
>
> *అమిత్ షా, కేంద్ర హోంశాఖ మంత్రి*

తరాల పాటు భయం నీడన సాగిన లక్షలాది ప్రజల జీవితాలు నేడు ప్రధాన ప్రగతి స్రవంతిలో భాగమయ్యాయి. రహదారులు, పాఠశాలలు, ఆస్పత్రుల వంటి మౌలిక సదుపాయాల నిర్మాణాన్ని నక్సలైట్లు, మావోయిస్టులు అప్పట్లో అడ్డుకునేవారు. అలాగే, ఇతర మౌలిక వసతుల పేల్చివేత, వైద్యుల కాల్చివేత, మొబైల్ టవర్ల ఏర్పాటు నిరోధం, భద్రత సిబ్బంది శిబిరాలపై దాడి, ఖైదీలను విడిపించడం, ఆయుధాలను దోచుకోవడం, కాంట్రాక్టర్ల నుంచి బలవంతపు వసూళ్లు సహా సరకు రవాణా లారీలు, రైళ్లను తగులబెట్టడం వంటి దుశ్చర్యలకు పాల్పడేవారు. అయితే, ఆ ప్రాంతాల్లో ఇవాళ జాతీయ రహదారులు నిర్మితమవుతుండగా, కొత్త పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయి. భద్రత బలగాల అంకితభావం, త్యాగం, సాహసం ఫలితంగా శాంతిభద్రతలు నెలకొన్నందున యావద్దేశం వారికి రుణపడి ఉంటుంది. అనంతరం 2025లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశానికి మరింత స్పష్టమైన హామీ ఇస్తూ– యావద్దేశం పూర్తిస్థాయిలో నక్సలైట్, మావోయిస్టు తీవ్రవాదం నుంచి విముక్తమయ్యే దాకా తన కృషి ఆగదని, అవిశ్రాంతంగా శ్రమిస్తానని ప్రకటించారు.

**చర్చలు → భద్రత → సమన్వయం**

నక్సలిజంపై పోరాటంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన 'భద్రత, అభివృద్ధి, సామాజిక న్యాయం' ప్రాతిపదికగా త్రిసూత్ర వ్యూహాన్ని కేంద్ర ప్రభుత్వం అనుసరించింది. కేంద్ర, రాష్ట్రాల మధ్య నిరంతర సహకారంతో 2026 మార్చి 31 నాటికి 'నక్సల్ విముక్త



## దిశను మార్చిన మూడు తేదీలు

*ప్రగతి సాధన కోసం 'ఏకోన్ముఖ ప్రభుత్వం' విధానాన్ని కేంద్రం అనుసరించింది. అదే తరహాలో తీవ్రవాదులకు ఉచ్చు బిగించేందుకు తన వ్యూహాన్ని 'ఏకోన్ముఖ నిఘా సంస్థల పద్ధతి' వైపు మళ్లించింది. తదనుగుణంగా మూడు నిర్దిష్ట తేదీలు పరిణామశీల మార్పు దిశగా బాటలు వేశాయి...*

- 'ఏకోన్ముఖ నిఘా సంస్థల పద్ధతి' కింద నక్సలైట్ విధానాలు, వారికి నిధులందే మార్గాలు, మద్దతు వ్యవస్థలపై 'ఎన్ఐఏ', ఈడీ సహా వివిధ గూఢచార సంస్థలు సంయుక్త, బహుముఖ దాడి చేశాయి.
- 'ఏకోన్ముఖ ప్రభుత్వ' విధానం కింద నక్సలైట్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది..
- **2019 ఆగస్టు 20:** కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక సమావేశం నిర్వహించి- బలగాల మధ్య సమన్వయం, పోలీసు వ్యవస్థ ఆధునికీకరణ, మాజీ నక్సలైట్లను బలగాల్లో చేర్చడం, గూఢచార సంస్థల మధ్య సమన్వయం వంటి అంశాలతో సమగ్ర ప్రణాళికకు రూపమిచ్చింది.
- **2024 ఆగస్టు 24:** ఛత్తీస్గఢ్ ఎన్నికల తర్వాత ప్రభుత్వం మారడంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆ రాష్ట్రాన్ని సందర్శించి, కేంద్ర-రాష్ట్ర సంయుక్త వ్యూహం దిశగా కృషి చేశారు. దీని అమలుతో 2026 మార్చి 31కల్లా నక్సలిజం నుంచి దేశం పూర్తిగా విముక్తం కాగలదని అదే రోజున అధికారిక ప్రకటన వెలువడింది.
- **2026 మార్చి 31:** నక్సల్ విముక్త భారత్ లక్ష్య సాధన గడువుకు ఒకరోజు ముందుగానే కేంద్ర హోం మంత్రి లోక్ సభలో దేశం ఈ బెడద నుంచి పూర్తిగా విముక్తమైనట్లు అధికారికంగా ప్రకటించారు.

*కేంద్ర హోంశాఖ మంత్రి పూర్తి ప్రసంగం కోసం 'క్యూఆర్' కోడ్ ను స్కాన్ చేయండి*

దేశం' లక్ష్యం సాకారమైంది. శాంతి, ప్రగతి సాధన దిశగా ప్రభుత్వ అకుంఠిత దీక్ష, నిర్ణయాత్మక విధానాలకు ఈ విజయం ఒక నిదర్శనంగా నిలిచింది. ఈ మేరకు ప్రభుత్వం ఒక సమీకృత, బహుముఖ, శక్తియుత వ్యూహాన్ని అనుసరించింది. నక్సలిజం



## పోలీసు బలగాల ఆధునికీకరణ

- 'పోలీసు బలగాల ఆధునికీకరణ' పథకం కింద రాష్ట్రాల పరిధిలో పోలీసు వ్యవస్థల బలోపేతానికి కేంద్రం ఆర్థిక సహాయం అందించింది.
- ఈ పథకం కింద రాష్ట్ర పోలీసు బలగాలకు ఆధునిక ఆయుధాలు, సమాచార సాంకేతిక ఉపకరణాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, శిక్షణ, రవాణా, గృహవసతి తదితర మౌలిక సదుపాయాల కోసం నిధులు సమకూర్చింది.
- అలాగే ఉప పథకమైన 'ప్రత్యేక మౌలిక సదుపాయాల' కింద వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర నిఘా శాఖలు, జిల్లా పోలీసు విభాగాలు, పటిష్ఠ పోలీసు స్టేషన్ల ఏర్పాటుకు సాయం అందించింది.
- భద్రత మౌలిక సదుపాయాల బలోపేతంలో భాగంగా మొత్తం 656 పటిష్ఠ పోలీసు స్టేషన్ల నిర్మాణానికి తోడ్పడింది.

**₹1,224.59 కోట్లు**
ఈ పథకం కింద 2014-15 నుంచి కేంద్ర నిఘా సంస్థలకు అందజేసిన ఆర్థిక సహాయం.

**596** గత 11 సంవత్సరాల్లో ఏర్పాటు చేసిన పటిష్ఠ పోలీసు స్టేషన్ల సంఖ్య.

**350** నక్సలైట్ సంఘటనలు నమోదైన పోలీసు స్టేషన్ల సంఖ్య... ఇప్పుడిది 60కి పడిపోయింది.

**406** కేంద్ర సాయుధ బలగాల కోసం 2020 నుంచి ఏర్పాటు చేసిన కొత్త శిబిరాల సంఖ్య

**68** రాత్రివేళ హెలికాప్టర్లు దిగేందుకు నిర్మించిన హెలిపాడ్ల సంఖ్య.

**400** సిబ్బంది కోసం సమకూర్చిన బుల్లెట్-ప్రూఫ్ నిరోధక వాహనాల సంఖ్య.

**05** సాయుధ, నిఘా సిబ్బంది కోసం నిర్మించిన ఆస్పత్రుల సంఖ్య.. దీంతోపాటు కమ్యూనికేషన్ నెట్వర్క్ ఉన్నతీకరణ.





# నిధుల లభ్యత నిరోధక చర్యలు

*వామపక్ష తీవ్రవాద గ్రూపులకు నిధుల లభ్యతను నిరోధించడంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. ముఖ్యంగా... భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు), దానికి ఆర్థిక మద్దతిచ్చే వర్గాలకు మధ్య గల సంబంధాన్ని ఛేదించేందుకు నిరంతర చర్యలు తీసుకుంది. తద్వారా వారికి నిధులు, వనరుల సరఫరాను నిరోధించేలా రాష్ట్ర పోలీసు బలగాలు, కేంద్ర సంస్థలు సమన్వయంతో సమర్థ చర్యలు చేపట్టాయి. ఇందులో భాగంగా అమలు చేసిన కొన్ని చర్యలివే:*

- తీవ్రవాదులకు నిధుల లభ్యతను అరికట్టే దిశగా 2011లో కేంద్ర హోం శాఖ కింద 'కౌంటరింగ్ టెర్రరిస్ట్ ఫైనాన్సింగ్ (సీటీఎఫ్) సెల్'ను ఏర్పాటు చేశారు. ఇది వివిధ గూఢచార, చట్టం అమలు సంస్థలతో సమన్వయం ద్వారా తీవ్రవాద ఆర్థిక వలయంపై నిఘా వేసింది.
- జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కూడా 'టెర్రర్ ఫండింగ్ అండ్ ఫేక్ కరెన్సీ సెల్' (టీఎఫ్ఎఫ్సీ) ఏర్పాటు చేసింది. ఇది ఉగ్రవాదులకు నిధుల కేసులు, భారత కరెన్సీకి నకిలీ నోట్ల (ఎఫ్ఐసీఎన్) ముద్రణ కేసులపై దర్యాప్తు ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకుంది.
- దేశంలో 'ఎఫ్ఐసీఎన్' చలామణీ నిరోధం కోసం 'ఎఫ్ఐసీఎన్ కో-ఆర్డినేషన్ సెంటర్' (ఎఫ్సీఓఆర్డీ) కూడా ఏర్పాటైంది. ఇది కేంద్ర, రాష్ట్ర స్థాయి భద్రత సంస్థల మధ్య గూఢచార-నిఘా సమాచార ఆదానప్రదాన సౌలభ్యం కల్పించింది.
- ఉగ్రవాద సంస్థలు, వాటి సభ్యులపై ఐక్యరాజ్య సమితి భద్రత మండలి తీర్మానాల ప్రాతిపదికన ప్రభుత్వం పలు చట్టబద్ధ ఆంక్షలు విధించి నిధులు, ఆస్తుల స్తంభన-స్వాధీనం వంటి చర్యలు చేపట్టింది.
- హోం మంత్రిత్వ శాఖలో రెండు బహుళశాఖా బృందాలను 2016లో ఏర్పాటు చేశారు. ఇందులో ఒకటి- కేంద్ర స్థాయిలో, మరొకటి రాష్ట్రాల స్థాయిలో పనిచేశాయి. ఈ రెండూ వామపక్ష తీవ్రవాద శ్రేణులకు నిధుల సరఫరా నిరోధక చర్యలను పర్యవేక్షించాయి.

**₹40**

కోట్ల విలువైన ఆస్తులను నక్సల్ నిధుల నిరోధక విభాగం ద్వారా 'ఎన్ఐఏ' స్వాధీనం చేసుకుంది. మరోవైపు రాష్ట్రాలు కూడా ₹40 కోట్లకుపైగా సొమ్ము స్వాధీనం చేసుకుని, నక్సలైట్లకు నిధులను అరికట్టింది.

**12**



కోట్ల నిధులను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) వివిధ కేసులతో ముడిపెట్టింది. దీంతో 'పట్టణ నక్సల్స్'కు నైతికంగా, మానసికంగా భారీ దెబ్బ తగలడమేగాక సమాచార పోరులో ప్రభుత్వ పట్టు మరింత బిగిసింది.

అణచివేతలో మునుపటి ప్రభుత్వాల చెదురుమదురు పద్ధతుల బదులు విజయవంతమైన నమూనాను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేసింది. 'చర్యలు... భద్రత... సమన్వయ' వ్యూహం నిర్దేశిత సూత్రాల అమలుతో నక్సల్ ప్రభావితమైన ప్రతి ప్రాంతాన్నీ 2026 మార్చి ఆఖరుకల్లా విముక్తం చేయడంలో విజయం సాధ్యమైంది.

కేంద్ర హోం-సహకార శాఖల మంత్రి అమిత్ షా వివరణ మేరకు- మునుపటి ప్రభుత్వాల హయాంలో చర్యలు అడపాదడపా మాత్రమే ఉండేవి. సంఘటనలు సంభవించినపుడు ప్రతిస్పందిస్తూ, శాశ్వత పరిష్కారం చట్రంపై సమగ్ర అవగాహన లేకుండా వ్యవహరించారు. అంటే- ప్రభుత్వ ప్రతిస్పందన నక్సలైట్ల నియంత్రణలో ఉండేది. అయితే, 2014 నుంచి ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల అమలు సారథ్యం కేంద్ర హోం


ప్రతీకాత్మక చిత్రం

# ప్రగతి ప్రాధాన్య చర్యలు

*వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ ప్రధాన పథకాల అమలుకు తోడు ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. వీటిలో భాగంగా రహదారి నెట్వర్క్ విస్తరణ, టెలికం సంధానం మెరుగుదల, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సార్వజనీనత వంటి వాటికి అత్యంత ప్రాముఖ్యమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో కొన్నిటి వివరాలిలా ఉన్నాయి:*

- రహదారి నెట్వర్క్ బలోపేతం కోసం- 'రోడ్ రిక్వైర్మెంట్ ప్లాన్' (ఆర్ఆర్పీ) సహా 'రోడ్ కనెక్టివిటీ ప్రాజెక్ట్ ఫర్ ఎల్డబ్ల్యూఈ అఫెక్టెడ్ ఏరియాస్' (ఆర్సీపీఎల్డబ్ల్యూఈఏ) పేరిట ప్రత్యేక పథకాలను ప్రభుత్వం అమలు చేసింది...

**17,589** కిలోమీటర్ల రహదారుల నెట్వర్క్ నిర్మాణానికి ఆమోదం లభించగా, 12,000 కిలోమీటర్ల దాకా పనులు పూర్తయ్యాయి.

**6,025** తపాలా కార్యాలయాల ద్వారా వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవల సౌలభ్యం కల్పించారు.

- వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో టెలికం అనుసంధానం మెరుగుదల కోసం 9,223 మొబైల్ టవర్లను నిర్మించారు.
- నైపుణ్యాభివృద్ధి కోసం 46 పారిశ్రామిక శిక్షణ సంస్థలు (ఐటీఐ), 49 నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేశారు.
- గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన విద్యనందించేందుకు 259 ఏకలవ్య ఆదర్శ ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేశారు.


వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాల్లో కొత్తగా

**1,804** బ్యాంకు శాఖలు

**1,321** ఏటీఎంలు ఏర్పాటు కాగా

**37850** మంది బ్యాంకింగ్ కరెస్పాండెంట్లు నియమితులయ్యారు.

- ప్రభుత్వం 2017లో ప్రారంభించిన కేంద్ర ప్రత్యేక సహాయ పథకం కింద తీవ్ర ప్రభావిత జిల్లాల్లో ప్రభుత్వ మౌలిక సదుపాయాల అంతరం భర్తీ నిమిత్తం ఇప్పటిదాకా ₹3,953.67 కోట్లు విడుదల చేసింది.
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2024 అక్టోబరు 2న జార్ఖండ్ నుంచి 'ధర్తీ ఆబా జన్జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్'కు శ్రీకారం చుట్టారు. దేశంలోని 15,000 గ్రామాల్లో కనీస వసతుల కల్పన ఈ కార్యక్రమ లక్ష్యం. అంతేకాకుండా రహదారి, మొబైల్, ఆర్థిక (3'సి'లు) సేవల అనుసంధానానికి ప్రభుత్వం నిరంతర కృషి కొనసాగిస్తోంది. తద్వారా ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడం సహా ప్రగతి వేగాన్ని పెంచాలని నిర్ణయించింది.

మంత్రిత్వశాఖపరిధిలోకి వచ్చింది. విధానపరంగా మహత్తర మార్పును ఇది సూచిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ– "మా ప్రభుత్వ విధానం సుస్పష్టం. ఆయుధాలు వదిలి లొంగిపోయే వారిని ఎర్ర తివాచీతో స్వాగతిస్తాం. కానీ, గిరిజనుల హననానికి ఆయుధం చేపడితే మాత్రం అమాయకుల రక్షణ, సాయుధ నక్సలైట్లను మట్టుబెట్టడం ప్రభుత్వ పవిత్ర కర్తవ్యం అవుతుంది" అని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్రాల మధ్య సమన్వయం గణనీయంగా మెరుగుపడటంతోపాటు రాష్ట్ర పోలీసు వ్యవస్థలు, వాటి సామర్థ్యం కూడా బలోపేతమైంది. ముఖ్యంగా కేంద్ర సాయుధ బలగాలు, రాష్ట్ర పోలీసుల మధ్య సమన్వయం




**240** పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని జగదల్పూర్లో నిర్మించారు. అంతకుముందు ఈ ప్రాంతంలో కనీసం ప్రాథమిక-సామాజిక ఆరోగ్య కేంద్రాలు కూడా ఉండేవి కాదు.

**₹2,212**

కోట్ల విలువైన పనులను పౌర కార్యాచరణ కార్యక్రమం కింద చేపట్టారు. ఇందులో భాగంగా ఆరోగ్య శిబిరాల నిర్వహణ సహా మందులు పంపిణీ చేస్తున్నారు.

- గిరిజన యువతరం కోసం ఆదానప్రదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.
- రాష్ట్రాల కోసం ప్రత్యేక భద్రత వ్యయ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు.

**₹3,000**

కోట్ల నిధులను పదేళ్ల వ్యవధిలో కేటాయించారు.

**₹5,000**

కోట్ల నిధులను ప్రత్యేక మౌలిక సదుపాయాల పథకం కింద కేటాయించారు.

**₹2,000**

కోట్ల దాకా నిధులను విస్తరిత ప్రత్యేక మౌలిక సదుపాయాల పథకం కింద అదనంగా కేటాయించారు.

**₹4,000**

కోట్ల దాకా నిధులను కీలక ప్రభుత్వ మౌలిక సదుపాయాల కోసం కేటాయించారు.

### బస్తర్ అభివృద్ధిలో కొత్త కోణాలు

- బస్తర్ ప్రాంతంలో నక్సలిజం దాదాపు అంతమైపోయింది.
- ఈ దిశగా చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం కింద ప్రతి గ్రామంలో ఒక పాఠశాల ఏర్పాటు చేశారు.
- ప్రతి గ్రామంలో ఒక రేషన్ దుకాణం కూడా తెరిచారు.
- ప్రతి తాలూకాలో సామాజిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామగ్రామాన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారు.
- ప్రజలందరికీ ఆధార్, రేషన్ కార్డుల జారీతోపాటు ఉచితంగా 5 కిలోల ఆహార ధాన్యాలు సహా వంటగ్యాస్ అందించారు..
- "బస్తర్ ఒలింపిక్స్, బస్తర్ పండుమ్" వంటి క్రీడా ప్రోత్సాహక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

**1.20** **లక్షల మంది కళాకారులు 'బస్తర్ పండుమ్'లో పాల్గొన్నారు.**

**5.50** **లక్షల మంది గిరిజనులు క్రీడా కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు.**



మరింత పటిష్ఠమైంది.కేంద్ర ప్రభుత్వం తొలిసారి ఎలాంటి సందిగ్ధానికి తావులేని విస్పష్ట విధానం స్వీకరించింది. కేంద్ర భద్రత సంస్థలు, రాష్ట్ర పోలీసు బలగాలకు కార్యాచరణ స్వేచ్ఛనిచ్చింది. దీంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆచరణాత్మక సమన్వయ వారధి రూపొందింది. తద్వారా ప్రభావశీల నిఘా సమాచార సేకరణ-ఆదానప్రదానంతోపాటు కార్యకలాపాలు సమర్థంగా సాగాయి. నక్సలైట్లకు అక్రమ ఆయుధ సరఫరాను ప్రభుత్వ బలగాలు పూర్తిగా నిరోధించగలిగాయి. తద్వారా 2019-2026 మధ్య కాలంలో నక్సలైట్లకు ఆయుధ సరఫరాను విచ్ఛిన్నం చేయడంలో గణనీయ విజయం సాధించాయి. అంతేకాకుండా జాతీయ దర్యాప్తు




సంస్థ (ఎన్ఐఏ), ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సంస్థలు పూర్తిస్థాయిలో నక్సలైట్లకు ఆర్థిక తోడ్పాటును నిరోధించాయి. మరోవైపు 'పట్టణ నక్సల్స్' నుంచి నక్సలైట్లకు న్యాయపరంగా, మీడియా పరంగా సహకారం అందకుండా చేయడంలోనూ సఫలమయ్యాయి. ఇవన్నీ కాకుండా నక్సలైట్ కేంద్ర కమిటీ సభ్యుల కట్టడికి కూడా లక్ష్యనిర్దేశిత చర్యలు చేపట్టారు. అలాగే, 'ఆపరేషన్ ఆక్టోపస్', 'ఆపరేషన్ డబుల్ బుల్' వంటి నక్సలైట్ల ఏరివేత కార్యకలాపాలను అమలు చేశారు. వివిధ రకాల బలగాల సమష్టి కార్యాచరణ దిశగా "డీఆర్జీ, ఎస్టీఎఫ్, సీఆర్పీఎఫ్, కోబ్రా దళాల సిబ్బందికి సంయుక్త శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. వీటితోపాటు ఫోరెన్సిక్ దర్యాప్తు విధానానికి శ్రీకారం చుట్టి, నక్సలైట్ల ఆనుపానులు పసిగట్టడం సహా కార్యకలాపాల సమాచార సమీకరణకు మొబైల్ ఫోన్ ఆధారిత ఆధునిక వ్యవస్థలను వినియోగించారు. నక్సలైట్ల సంభాషణను శాస్త్రీయంగా పసిగట్టి, విశ్లేషించేందుకు ప్రత్యేక సాఫ్ట్వేర్ రూపొందించారు. దాంతోపాటు సామాజిక మాధ్యమ సమాచార విశ్లేషణ ద్వారా కోవర్ట్ మద్దతుదారులను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. నక్సలైట్ల నిర్మూలన దిశగా చేపట్టిన ఇలాంటి అనేకానేక చర్యలు నిర్దిష్ట ఫలితాలనిచ్చాయి.

## నక్సల్ విముక్త భారత్ — ఓ కీలక తేదీ

భారత్ చరిత్రలో 2026 మార్చి 31 ఒక కీలక తేదీగా ఆవిర్భవించింది. ఈ లక్ష్య సాధన కోసం ప్రభుత్వం బహుముఖ వ్యూహం అనుసరించింది. ఇందులో భద్రత బలగాల నిరంతర కార్యకలాపాల నిర్వహణ, సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు, పునరావాస విధానాలు అంతర్భాగంగా ఉన్నాయి. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో వారి నెట్వర్క్ విచ్ఛిన్నం ద్వారా శాంతి పునరుద్ధరణలో అంతర-వ్యవస్థల సహకారంతో కొనసాగిన ఈ కార్యక్రమాలు అనూహ్య ఫలితాలిచ్చాయి. నక్సలైట్ల నిర్మూలనకు ప్రభుత్వం ఓ నిర్దిష్ట గడువు పెట్టుకుని, దేశానికి ఇచ్చిన మాట మేరకు ఆ వ్యవధిలోగానే విజయం సాధించడం ఇదే తొలిసారి. ఛత్తీస్గఢ్

> **దేశంలో కేవలం పోయిన ఏడాదిలోనే 2,100 మంది నక్సలైట్లు లొంగిపోగా, మరో 900 మంది అరెస్టయ్యారు. ఆయుధాలు వీడేందుకు ఇచ్చగించని 300 మందికి పైగా కరడుగట్టిన నక్సలైట్లను భద్రత బలగాలు మట్టుబెట్టాయి. భయం నీడన బతకాల్సిన దుస్థితిలో జనం కునారిల్లిన అనేక ప్రాంతాలు ఈ చర్యలన్నిటి పుణ్యాన సరికొత్త ప్రగతిని చవిచూస్తున్నాయి.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*




**మావోయిస్టు సిద్ధాంతంలో ఉన్నదేమిటి? దాన్ని నడిపించే మూల సూత్రం ఏది? మనకు స్వాతంత్ర్యం వచ్చినపుడు "సత్యమేవ జయతే"... అంటే- 'సత్యం నిత్యం నినదించుగాక!' అని మనం నినదించాం. అయితే, "తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుంది" అన్నది వారి సిద్ధాంతం. వారి విషయంలో 'అధికారం' అన్నది అభివృద్ధికి కాకుండా కేవలం ఆ సిద్ధాంత మనుగడకు మాత్రమే పరిమితం. అభివద్ధికి సంబంధించిన ఊసే అందులో కానరాదు. ప్రజాస్వామ్యంపై వారికెంత మాత్రం విశ్వాసం లేదు.**

*అమిత్ షా, కేంద్ర హోంశాఖ మంత్రి*

సహా దేశవ్యాప్తంగా నక్సలిజాన్ని 2026 మార్చి 31కల్లా గతకాలపు ముచ్చటగా మిగులుస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా 2025 ఏప్రిల్లో నిర్ద్వంద్వంగా ప్రకటించారు. ఇదే సంకల్పాన్ని ఆయన పలుమార్లు దేశం ఎదుట, ప్రజల సమక్షంలో పునరుద్ఘాటించారు. ఈ లక్ష్య సాధన కోసం భద్రత బలగాలు అనేక కార్యక్రమాలు చేపట్టాయి. ఈ మేరకు 2022లో బీహార్లోని బుధా పహాడ్ ప్రాంతంలో 'ఆపరేషన్ ఆక్టోపస్' నిర్వహించాయి. అదే సంవత్సరంలో గుమ్లా, లోహర్దాగా, లాతేహార్ జిల్లాల్లో 'ఆపరేషన్ డబుల్ బుల్' సాగడంతో కొద్ది రోజుల్లోనే ఆ మూడు ప్రాంతాలు నక్సల్ విముక్తమయ్యాయి. అలాగే, 2022 సెప్టెంబరు 1–3 తేదీల మధ్య జార్ఖండ్లోని సేరైకెలా, వెస్ట్ సింగ్భూమ్, ఖుంటి జిల్లాల్లో 'ఆపరేషన్ థండర్స్టార్మ్' అమలు కాగా, 2022 జూన్, జూలై నెలల్లో బీహార్లోని ముంగేర్ జిల్లాలో 'ఆపరేషన్ భీమబంధ్' సహా గయ, ఔరంగాబాద్ జిల్లాల్లో 'ఆపరేషన్ చక్రబంధ్' నిర్వహించాయి.


అటుపైన నక్సల్ విముక్త భారత్ సంకల్పం దిశగా 2025 మే నెలలో భద్రత బలగాలు ఛత్తీస్గఢ్, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులోని కర్రెగుట్టల్లో భీకర దాడులతో ఏకంగా 31 మంది నక్సలైట్లను మట్టుబెట్టాయి. ఈ కొండ ప్రాంతం ఒకప్పుడు నక్సలైట్ల బీభత్సానికి నెలవుగా ఉండేది కాగా, ఇప్పుడక్కడ త్రివర్ణ పతాకం సగర్వంగా రెపరెపలాడుతోంది. దాదాపు 21 రోజులపాటు సుదీర్ఘంగా కొనసాగిన ఈ ఏరివేత కార్యక్రమంలో భద్రత బలగాలు తమవైపు ఒక్క ప్రాణనష్టమైనా లేకుండా గణనీయ విజయం సాధించాయి. మరొక చారిత్రక విజయంలో భద్రత బలగాలు 27 మంది నక్సలైట్లను అంతం చేశాయి. వీరిలో భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు (అలియాస్ బసవరాజు) కూడా ఉన్నాడు. మూడు దశాబ్దాల నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల్లో మావోయిస్టు ఉద్యమానికి వెన్నెముక వంటి ఈ స్థాయి నాయకుడు హతం కావడం విశేషం.

ఇక 'ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్' తర్వాత దేశంలోని వివిధ రాష్ట్రాల పరిధిలో 54 మంది మావోయిస్టులు అరెస్టు కాగా, 84 మంది లొంగిపోయారు.

## ప్రత్యేక న్యాయస్థానాలు

- జాతీయ స్థాయిలో 'ఎన్ఐఏ' బలోపేతం కాగా, వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల్లో 'రాష్ట్ర దర్యాప్తు సంస్థలు' (ఎస్ఐఏ) లు కూడా ఏర్పాటయ్యాయి.
- ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో 4 వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల ప్రత్యేక కోర్టులతోపాటు ఈ కేసుల విచారణ కోసం ఇతర రాష్ట్రాల్లోనూ ప్రత్యేక కోర్టులు ఏర్పాటయ్యాయి.

**280** కొత్త శిబిరాలతోపాటు రాష్ట్ర పోలీసు విభాగాలకు సహకరించడం కోసం 2019 నుంచి 15 సంయుక్త కార్యాచరణ బృందాల ఏర్పాటు సహా 6 సీఆర్పీఎఫ్ బెటాలియన్లను కూడా మోహరించారు.





**"మావోయిస్టు సిద్ధాంతంలో ఉన్నదేమిటి? దాన్ని నడిపించే మూల సూత్రం ఏది? మనకు స్వాతంత్ర్యం వచ్చినపుడు "సత్యమేవ జయతే"... అంటే- 'సత్యం నిత్యం నినదించుగాక!' అని మనం నినదించాం. అయితే, "తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుంది" అన్నది వారి సిద్ధాంతం. వారి విషయంలో 'అధికారం' అన్నది అభివృద్ధికి కాకుండా కేవలం ఆ సిద్ధాంత మనుగడకు మాత్రమే పరిమితం. అభివృద్ధికి సంబంధించిన ఊసే అందులో కానరాదు. ప్రజాస్వామ్యంపై వారికెంత మాత్రం విశ్వాసం లేదు.**

*అమిత్ షా, కేంద్ర హోంశాఖ మంత్రి*

### హరిత ప్రగతి మండలం

గత దశాబ్ద కాలం శాంతి, ప్రగతి శకంగా నిలిచింది. ఉగ్రవాదం, నక్సలిజం హింసాత్మక చర్యలతో దేశం చాలాకాలం పాటు తల్లడిల్లింది. అయితే, ప్రస్తుత పరిణామాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ- "దేశవ్యాప్తంగా వందలాది జిల్లాలు నక్సలైట్ల కబంధ హస్తాల నుంచి విముక్తమవుతూ స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నాయి. బాంబులు, తుపాకులు, పిస్టల్స్పై భారత రాజ్యాంగ విజయం మాకెంతో గర్వకారణం. దేశ భవిష్యత్తు ఉజ్వలమయ్యేలా ఒకనాటి 'ఎర్ర స్థావరాలు' నేడు 'హరిత ప్రగతి మండళ్లు'గా మారుతున్నాయి" అని పేర్కొన్నారు. నక్సలిజం ప్రభావిత రాష్ట్రాల్లో... ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్‌లో వచ్చిన మార్పు విశిష్టం, స్ఫూర్తిదాయకం. ఒకనాడు నక్సలిజం, వెనుకబాటుతనానికి నెలవైన ఈ రాష్ట్రం- నేడు అభివృద్ధి, భద్రత, స్థిరత్వానికి ప్రతీకగా రూపొందుతోంది. 'బస్తర్ ఒలింపిక్స్' ఇప్పుడు దేశమంతటా చర్చనీయాంశంగా మారింది.

బీజాపూర్‌లోని చిల్కపల్లి గ్రామానికి 7 దశాబ్దాల తర్వాత తొలిసారి విద్యుత్ సదుపాయంతో చీకట్లు తొలగిపోయాయి. అబూజ్మడ్ పరిధిలోని రేకవాయ గ్రామంలో స్వాతంత్ర్యం తర్వాత తొలి పాఠశాల నిర్మాణం మొదలైంది. ఈ ప్రాంతాల్లో అభివృద్ధి విస్తరిస్తూ, స్వేచ్ఛా పవనాలు వీస్తుండగా- ఎర్ర జెండా స్థానంలో జాతీయ పతాకం సగర్వంగా ఎగురుతోంది. భయాందోళనలకు నెలవుగా ఉన్న బస్తర్ వంటి ప్రాంతాలు ఇప్పుడు ఉత్సవ వాతావరణానికి ప్రతీకలుగా మారాయి. తప్పుదోవ పట్టిన యువతరాన్ని సున్నిత మార్గంలో ప్రధాన జనజీవన స్రవంతిలోకి తేవడానికి 2014 తర్వాత కేంద్ర ప్రభుత్వం వాస్తవికంగా కృషి చేసింది. ఈ నేపథ్యంలో 2025 అక్టోబరు నాటి ఓ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ- "గడచిన పదేళ్లలో వేలాది నక్సలైట్లు ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో చేరారు. ఇప్పుడు మీకు గత 75 గంటల గణాంకాలను వివరిస్తున్నాను... అదేమిటంటే- ఈ 75 గంటల్లో 303 మంది నక్సలైట్లు లొంగిపోయారు. నా జీవితంలో అత్యంత సంతృప్తినిచ్చిన సంఘటనలలో ఇదొకటి. ఒకప్పుడు వారు 'పాయింట్ 303' రైఫిల్ ఎక్కుపెట్టేవారు కాగా, ఇవాళ 303 మంది తమ ఆయుధాలను అప్పగించారు. వీరంతా సాధారణ నక్సలైట్లు కాదు... వీరిలో కొందరి తలకు ₹1 కోటి, మరికొందరిపై ₹15 లక్షలు, ఇంకొందరిపై ₹5 లక్షల వంతున ప్రభుత్వం నజరానా ప్రకటించడం గమనార్హం. కొందరి నుంచి భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకోగా, అనేకమంది తుపాకులు, బాంబులతో సహజీవనానికి స్వస్తి చెప్పి, భారత రాజ్యాంగానికి కట్టుబడేందుకు సిద్ధమయ్యారు. ప్రభుత్వం రాజ్యాంగ నిబద్ధతను పాటిస్తే, తప్పుదోవ పట్టినవారు కూడా తిరిగి సన్మార్గంలోకి వస్తారు. కాబట్టే, వారంతా ఇప్పుడు ప్రధాన ప్రగతి స్రవంతిలో భాగస్వాములయ్యారు. ఇంతకాలం తాము తప్పుదారిన నడిచామని వారు అంగీకరిస్తున్నారు. తమ యవ్వనం మొత్తాన్నీ ధారబోసి, ఐదు దశాబ్దాలుగా ఆ బాటలో సాగారు. కానీ, వారు నమ్మిన సిద్ధాంతం ద్వారా ఆశించిన మార్పులేవీ అనుభవంలోకి రాలేదు. అందుకే, ఇప్పుడు భారత రాజ్యాంగంపై విశ్వాసంతో ముందడుగు వేసేందుకు సిద్ధమయ్యారు" అని వ్యాఖ్యానించారు.

# జాతీయ విధానం

## నవ భారత రాజకీయాలకు పునాది

ప్రధానమంత్రి పాల్గొన్న కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

***నవ భారత్ నవోత్సాహంతో దూసుకెళ్తోంది... సవాళ్ల నుంచి తప్పించుకోవడం కాకుండా వాటిని ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొంటూ పురోగమిస్తోంది. అందువల్లనే జాతీయంగా, అంతర్జాతీయంగా.. గల్ఫ్ నుంచి ఇరుగుపొరుగు దేశాలు సహా వర్ధమాన ప్రపంచం దాకా అన్ని దేశాలకూ విశ్వసనీయ భాగస్వామిగా భారత్ ఆవిర్భవించింది. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ టీవీ9 సదస్సు-2026లో ప్రసంగిస్తూ- ప్రస్తుత ప్రపంచ స్థితిగతులను, వాటిని నిభాయించే విధానాలపై విస్పష్ట సందేశమిచ్చారు:***

*"ఇది నవ భారత్... పురోగమన ప్రస్థానంలో అందివచ్చే ఏ అవకాశాన్నీ ఈ దేశం వదులుకోదు.*

*పార్టీ ప్రయోజనాలకన్నా జాతి ప్రయోజనాలకు పెద్ద పీట వేయడం నేడు తక్షణావసరం. రాజకీయాలకన్నా దేశం, దాని ప్రయోజనాలే నిస్సందేహంగా ప్రధానం.*

*జాతీయ ప్రయోజనాలే అన్నిటికన్నా మిన్నగా భావించే స్ఫూర్తి మన జాతిని 'వికసిత భారత్'గానూ, 'స్వయంసమృద్ధ భారత్'గానూ రూపొందిస్తుంది."*




### ప్రధానమంత్రి ప్రసంగంలోని ముఖ్యాంశాలు

**ఉప్పొంగే ఆత్మవిశ్వాసం... సాకారమవుతున్న సంకల్పాలు**

మన దేశం ఇవాళ సమస్యల నుంచి పారిపోవడం కాకుండా సాహసంతో వాటిని అవకాశాలుగా మలచుకునేందుకు కృషి చేస్తోంది. ఐదారు సంవత్సరాల పరిణామాలను పరిశీలిస్తే- కోవిడ్ మహమ్మారి అనంతరం ఏటా కొత్త సవాళ్లు ఎదురవుతూ వచ్చాయి. భారత్తోపాటు ఈ దేశ పౌరులకు పరీక్ష పెట్టని సంవత్సరం ఒక్కటి కూడా లేదు. అయినప్పటికీ, 140 కోట్ల మంది ప్రజల సమష్టి కృషితో నవ భారత్ ప్రతి సంక్షోభాన్నీ అధిగమిస్తూ ముందంజ వేసింది. మునుపటి ప్రభుత్వాల హయాంలో కూడా విధానాలు రూపొందేవి... కానీ, నేడు వాటి ఫలితాలు ప్రస్ఫుటం అవుతున్నాయి. ఆనాడు వేగం మందగిస్తే.. నేటి భారత్ శరవేగంగా పురోగమిస్తోంది. లోగడ భవిష్యత్ అవకాశాలపై అనిశ్చితి అలముకుని ఉండేది... నేడు మన సంకల్పాలన్నీ సాకారమవుతున్నాయి. ఈ నేపథ్యంలో 'ఇది నవ భారత్... నిరంతర ప్రగతి సాధనలో ఏ ఒక్క అవకాశాన్నీ వదులుకోని దేశం' అనే సందేశం ప్రపంచానికి ఇవాళ స్పష్టంగా వినిపిస్తోంది.

**యుద్ధ సమయాల్లో ఇనుమడించే సామర్థ్యం**

యుద్ధ సమయాల్లోనూ భారత్ విధానాలు, వ్యూహం, సామర్థ్యం

## అంతర్జాతీయ అనిశ్చిత...
### అయినా, ప్రగతి పథంలో భారత్

అంతర్జాతీయంగా కల్లోల పరిస్థితులు కొనసాగుతున్నప్పటికీ ప్రగతి పథంలో తన వేగాన్ని భారత్ స్థిరంగా కొనసాగించింది. ఈ మేరకు 2026 ఫిబ్రవరి 28న యుద్ధం మొదలయ్యాక 23 రోజుల గణాంకాలను పరిశీలిస్తే- దేశం నలుమూలలా వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. మన దేశం 'వికసిత భారత్' లక్ష్యం వైపు పరుగుతీయడాన్ని కింది కార్యక్రమాలు స్పష్టం చేస్తున్నాయి.

- ఢిల్లీ మెట్రో రైలు మార్గంలో కీలక కారిడార్లను జాతికి అంకితం చేశాం.
- సిల్చర్లో హైస్పీడ్ కారిడార్ నిర్మాణానికి శంకుస్థాపన చేశాం.
- కోటాలో కొత్త విమానాశ్రయం నిర్మాణానికి పునాది వేశాం.
- తమిళనాడులోని మదురై విమానాశ్రయానికి అంతర్జాతీయ హోదా కల్పించాం.
- పారిశ్రామిక ప్రగతిని వేగిరపరచే ఓ సమగ్ర పథకానికి ఆమోదముద్ర వేశాం.


ఓ కీలక నిర్ణయం ద్వారా 'జల్జీవన్ మిషన్' కార్యక్రమాన్ని **2028** దాకా పొడిగించాం.



- ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద ₹18,000 కోట్లకు పైగా సొమ్మును రైతుల బ్యాంకు ఖాతాలకు నేరుగా బదిలీ చేశాం.
- 'ఎంఎస్ఎంఈ' రంగంలోని ఎగుమతిదారులకు ఊరటనిస్తూ దాదాపు ₹500 కోట్లతో ఒక ఉపశమన పథకం ప్రకటించాం.

## అంచనాలు: కొత్త అవకాశాలకు బాటలు

"ఏది అంచనా వేయబడుతుందో అది నిర్వహించబడుతుంది" అన్నది ప్రస్తుత మేనేజ్మెంట్ ప్రపంచంలో విస్తృత ప్రచారంలోగల సూత్రం. అయితే, దీనికి మరొక అంశాన్ని జోడిస్తూ "ఏది అంచనా వేయబడుతుందో అది మెరుగుపడుతుంది.. అంతిమంగా రూపాంతరం చెందుతుంది" అని మార్చాలన్నది నా భావన. ఎందుకంటే- అంచనాలు అవగాహనను పెంచి, జవాబుదారీతనాన్ని ప్రోది చేస్తాయి. ముఖ్యంగా... అంచనాలు కొత్త అవకాశాలకు బాటలు వేస్తాయి. ఈ నేపథ్యంలో 2014 తర్వాతి 10-11 సంవత్సరాల కాలాన్ని 2014కు ముందునాటి అదే కాలంతో అంచనా వేస్తే... నేను పేర్కొన్న సూత్రానికి అనుగుణంగా భారత్ ప్రతి రంగాన్నీ రూపాంతరీకరించిన తీరు ప్రస్ఫుటం కాగలదు. ఉదాహరణకు:




ఇనుమడించడం చూసి ప్రపంచం నివ్వెరపోతోంది. మనకు "సత్యం అగ్నిపరీక్షను అధిగమించగలదు" అనే నానుడి ఉంది. కాబట్టే, గడచిన 23 రోజులుగా సంబంధాలు ఏర్పరచుకోవడం, నిర్ణయాలు తీసుకోవడం, సంక్షోభాన్ని నిభాయించడంలో భారత్ తన సామర్థ్యాన్ని స్పష్టంగా ప్రదర్శించింది.

### జాతీయ ప్రయోజనాలు.. శాంతి.. చర్చల వైపే భారత్ మొగ్గు

ప్రపంచం నేడు అనేక శిబిరాలుగా విభజితమైన నేపథ్యంలో భారత్ అసాధారణ, అనూహ్య వారధులను నిర్మించింది. గల్ఫ్ నుంచి వర్ధమాన దేశాలు సహా పొరుగు దేశాల వరకూ- అత్యంత విశ్వసనీయ భాగస్వామిగా నిలుస్తోంది. "మనం ఎవరి వైపు?" అని కొందరు ప్రశ్నిస్తుంటారు... "మనం భారత్ వైపు.. జాతి ప్రయోజనాల వైపు.. శాంతి వైపు.. చర్చల వైపు ఉన్నాం" అన్నదే వారికి నా సమాధానం.

### దేశ భవిష్యత్తే పరమావధి

జాతీయ విధానమే రాజకీయాలకు పునాది అయినప్పుడు, దేశ భవిష్యత్తే మన పరమావధి కాగలదు. కానీ, రాజకీయాలపై వ్యక్తిగత ప్రయోజనాల ఆధిపత్యం కొనసాగితే స్వార్థపరులు దేశ భవిష్యత్తును

## తూర్పు భారతంలో అభివృద్ధి

అభివృద్ధిలో గతకాలపు అసమతౌల్యాన్ని సరిదిద్దడమే లక్ష్యంగా నేడు మా కృషి కొనసాగుతోంది. తూర్పు భారతం సహజ వనరుల సమృద్ధం... కానీ, ఈ ప్రాంతాన్ని దశాబ్దాలపాటు ఏలినవారు ప్రదర్శించిన నిర్లక్ష్యం ప్రగతికి అవరోధంగా మారింది. అయితే, ఇవాళ పరిస్థితులు మారుతున్నాయి:

- ఒకనాడు కాల్పుల మోత నిరంతరం ప్రతిధ్వనించే అస్సాంలో నేడు సెమీకండక్టర్ల తయారీ కర్మాగారం ఏర్పాటవుతోంది.
- అలాగే, సెమీకండక్టర్ల నుంచి పెట్రో రసాయనాల దాకా సరికొత్త రంగాల్లో ఒడిశా ముందంజ వేస్తోంది.
- బీహార్లో గంగానదిపై ఓ ప్రధాన వంతెన నిర్మించడానికి 6-7 దశాబ్దాలు పట్టింది. కానీ, గడచిన దశాబ్ద కాలంలోనే 5కు పైగా వంతెనలు నిర్మితమయ్యాయి.
- నాటు తుపాకుల తయారీ కేంద్రంగా పేరుమోసిన ఉత్తరప్రదేశ్ ఇవాళ మొబైల్ ఫోన్ల ఉత్పత్తిలో అంతర్జాతీయ గుర్తింపు సముపార్జించింది.
- తూర్పు భారతంలో కీలకమైన పశ్చిమ బెంగాల్ ఒకనాడు భారతీయ సంస్కృతి సహా విద్య, పరిశ్రమలు, వాణిజ్యాలకు పట్టుగొమ్మగా ఉండేది. గడచిన 11 సంవత్సరాల్లో ఈ రాష్ట్రాభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం గణనీయ శ్రద్ధ చూపింది.



## ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం - అక్కసు మధ్య వత్యాసం

రాజకీయ ప్రతిపక్షం ప్రగతి నిరోధకంగా మారి, దాని విమర్శలు దేశ విజయాలపై సందేహాలు రేకెత్తించడం ప్రభుత్వ వ్యతిరేకతకు పరిమితం కాదు. అది దేశ పురోగమనంపైనే అక్కసు ప్రదర్శించే ధోరణిగా మారుతుంది. ఇప్పుడు దేశంలో ప్రతిపక్షాల తంతు ఇదే... దేశం సాధించే ప్రతి విజయాన్నీ సందేహాస్పదం చేస్తున్నారు. జాతీయంగా సాగే ప్రతి కృషిలోనూ దేశం విఫలం కావాలని వారు అభిలషిస్తుండటం ప్రస్ఫుటమవుతోంది. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు వాంఛనీయం... ప్రభుత్వ చర్యలను ప్రశ్నించడం ప్రజాస్వామ్యబద్ధ హక్కు. కానీ, దేశాన్నే దూషిస్తూ అప్రతిష్ఠ పాల్జేసే వారి దురుద్దేశాలు నిస్సందేహంగా ప్రశ్నార్హమే.

- కోవిడ్-19 మహమ్మారి సమయంలో భారత్ స్వదేశీ టీకాను రూపొందించడంపై ప్రతిపక్షాలు సందేహం వెలిబుచ్చాయి. 'మేక్ ఇన్ ఇండియా'పై చర్చ వస్తే- ఆ కార్యక్రమం విఫలమవుతుందని, అదొక 'బబ్బర్ షేర్' (శార్దూల సింహం) అని గేలిచేశాయి.
- అలాగే, 'డిజిటల్ ఇండియా'కు శ్రీకారం చుట్టినపుడు కూడా హేళన చేశారు. కానీ, ప్రపంచంలోనే అతిపెద్ద టీకా కార్యక్రమానికి భారత్ ఇప్పుడొక ఉదాహరణగా నిలుస్తోంది. డిజిటల్ చెల్లింపుల పరంగానూ ప్రపంచ అగ్రగామిగా ఎదిగింది. తయారీ రంగం, అంకుర సంస్థల రీత్యా కూడా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తోంది.



- ఇటీవల అంతర్జాతీయ కృత్రిమ మేధ సదస్సు సందర్భంగానూ ఇదే ధోరణి స్పష్టంగా కనిపించింది. యావత్ ప్రపంచం భారత్లో ఒకే వేదికపైకి వచ్చిన సమయాన కొందరు కేవలం గందరగోళం సృష్టించడానికే వచ్చారు. ఈ సంఘటనతో దేశానికి ఎంతటి అప్రతిష్ఠ తెస్తున్నారో స్పష్టమైంది. కానీ, పార్టీ ప్రయోజనాలకన్నా జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యమివ్వడం నేటి తక్షణావసరం. ఎందుకంటే- అంతిమంగా దేశం, జాతీయ ప్రగతి మాత్రమే రాజకీయాలకన్నా మిన్న.

విస్మరించి స్వప్రయోజనాలకే పెద్దపీట వేస్తారు. ఒకసారి 2004-2010 మధ్య కాలాన్ని గుర్తుకు తెచ్చుకోండి. అప్పట్లో పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరల సంక్షోభం ఉండేది. దాన్ని ఎదుర్కొనడానికి ₹148,000 కోట్ల ఆయిల్ బాండ్లు విడుదల చేస్తూ భావితరంపై రుణ భారం మోపుతున్నామని సాక్షాత్తూ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఆనాడు ప్రకటించారు. ఆ బాండ్లపై 2020 తర్వాత చెల్లింపులు చేయాల్సి రాగా, ₹1.48 లక్షల కోట్లకు వడ్డీతో కలిపి మన దేశంపై ₹3 లక్షల కోట్ల భారం పడింది.

### అవగాహనతో సంయమనం చూపాల్సిన తరుణం

నేటి పరస్పర అనుసంధానిత వ్యవస్థలలో యుద్ధ దుష్పరిణామాలను ఏ దేశమూ పూర్తిగా తప్పించుకోజాలదు. కాబట్టే, అనేక దేశాల్లో పరిస్థితులు ఇప్పటికే తీవ్ర స్థాయికి చేరాయి. అందువల్ల ఇది అవగాహనతో సంయమనం చూపాల్సిన తరుణం. కోవిడ్ మహా సంక్షోభ సమయంలో- ప్రజలంతా సమష్టిగా సవాళ్లను ఎదుర్కొన్నపుడు సత్ఫలితాలు లభించడం మనం ప్రత్యక్షంగా చూశాం. ప్రస్తుత యుద్ధ పరిణామాలను కూడా మనం అదే స్ఫూర్తితో ఎదుర్కొనాల్సి ఉంటుంది.

# నవీకృత ఉడాన్ పథకం



## భారత పారిశ్రామికాభివృద్ధి పథకానికి ఆమోదం

*నవీకృత 'ఉడాన్' పథకానికి కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. తద్వారా రాబోయే పదేళ్లలో (2026–27 నుంచి 2035–36 మధ్య) ₹28,840 కోట్ల వ్యయంతో దేశవ్యాప్తంగా 100 కొత్త విమానాశ్రయాలు, 200 హెలిప్యాడ్లు, 441 విమానగమన ప్రదేశాలు (ఎయిర్స్ట్రిప్) నిర్మితమవుతాయి. ఈ నిధులను బడ్జెట్ కేటాయింపుల ద్వారా కేంద్రం సమకూరుస్తుంది. మరోవైపు పారిశ్రామిక వృద్ధిని వేగిరపరచేందుకు భారత పారిశ్రామికాభివృద్ధి పథకానికి (భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన-భవ్య) కూడా మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది...*

**నిర్ణయం: నవీకృత ప్రాంతీయ విమానయాన సంధాన పథకం- 'ఉడాన్'ను ₹28,840 కోట్లతో 2026-27 నుంచి 2035-36 వరకు పదేళ్లపాటు అమలు చేసేందుకు ఆమోదం. బడ్జెట్ కేటాయింపు ద్వారా కేంద్ర ప్రభుత్వ ఆర్థిక చేయూత.**

**ప్రభావం:**

- విమాన సేవల స్వల్ప లభ్యత లేదా ఇప్పటిదాకా అందని ప్రదేశాలకు ప్రాంతీయ విమానయాన సంధానం మెరుగవుతుంది.
- దేశంలోని 2, 3 అంచెల నగరాల్లో ఆర్థిక వృద్ధితోపాటు వాణిజ్య, పర్యాటక రంగాలకు చేయూత లభిస్తుంది.
- సామాన్యులకు చౌకగా, సులభంగా విమానయాన సౌకర్యాలు లభిస్తాయి.
- సుదూర, పర్వత ప్రాంతాల్లో అత్యవసర స్పందన, ఆరోగ్య సేవల ప్రదాన సౌలభ్యం ఇనుమడిస్తుంది.
- ప్రాంతీయ విమానాశ్రయాలు, విమానయాన సంస్థలకు మరింత స్థిరత్వం, ఆర్థిక వెసులుబాటు లభిస్తాయి.
- స్వయంసమృద్ధ భారత్ కార్యక్రమం కింద స్వదేశీ విమానయాన రంగానికి ప్రోత్సాహం లభిస్తుంది.
- వికసిత భారత్–2047 సంకల్ప సాకారం దిశగా ముందడుగు పడుతుంది.

**నిర్ణయం: భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన (భవ్య) పేరిట కొత్త తరహా సకల సంసిద్ధ (ప్లగ్ అండ్ ప్లే) పారిశ్రామికాభివృద్ధి పథకానికి కేంద్ర మంత్రిమండలి ఆమోదం**

**ప్రభావం:** ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 100 ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ₹33,660 కోట్లు కేటాయించింది.

- అంతర్జాతీయ స్థాయి పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన, తయారీ సామర్థ్యం పెంపు, భారత వృద్ధి ప్రస్థాన వేగం పెంపు దీని లక్ష్యాలు.
- ప్రతి ఎకరాకు ₹1 కోటి వరకు ఆర్థిక సహాయంతో 100 నుంచి 1,000 ఎకరాల విస్తీర్ణంలో పారిశ్రామిక పార్కుల నిర్మాణం.
- ఈ పార్కులలో ఆధునిక మౌలిక సౌకర్యాలు సహా కార్మికులకు నివాస సదుపాయం కూడా ఉంటుంది.
- ఈ ప్రాజెక్టు విస్తృత ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. దీంతోపాటు తయారీ, రవాణా, సేవల రంగాల్లో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కూడా విస్తృతమవుతుంది.

**నిర్ణయం: కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ)కు ₹1,718.56 కోట్ల మేర 2023-24 సీజన్కుగాను కనీస మద్దతు ధర ఆర్థిక సహాయానికి ఆమోదం. తద్వారా పత్తి రైతులకు ప్రత్యక్ష చేయూత లభిస్తుంది.**

**ప్రభావం:** మార్కెట్ ధరలు కనీస మద్దతు ధరకన్నా దిగువకు పతనమైతే

పత్తి రైతులకు గిట్టుబాటు ధర లభించేలా ఈ నిధి తోడ్పడుతుంది.

- దేశంలోని 11 ప్రధాన పత్తి ఉత్పాదక రాష్ట్రాల్లో బలమైన కొనుగోలు నెట్వర్కు 'సీసీఐ' ఏర్పాటు చేసింది. దీనికింద 152 జిల్లాల్లో 508 కొనుగోలు కేంద్రాలున్నాయి. వీటిద్వారా రైతుల నుంచి సులభ, నిరంతర కొనుగోళ్ల సదుపాయం కలిగింది.
- కనీస మద్దతు ధర సమాచారం ఇవ్వడం, పత్తి బేళ్ల గుర్తింపు-అనుసరణ వ్యవస్థ అమలు, 'కాట్ అల్లీ' మొబైల్ అనువర్తనం తదితరాల ద్వారా కొనుగోళ్ల ప్రక్రియ మరింత సులభం.
- దేశంలో సుమారు 60 లక్షల మంది రైతులు పత్తి సాగుపై ఆధారపడి ఉన్నారు. పత్తి ప్రాసెసింగ్, వాణిజ్యం, వస్త్ర పరిశ్రమ వంటి అనుబంధ రంగాల్లో 4 నుంచి 5 కోట్ల మందికి ఉపాధి లభిస్తోంది.

**నిర్ణయం: ఉత్తరప్రదేశ్లోని బారాబంకి-బహ్రాయిచ్ 4 వరుసల నియంత్రిత జాతీయ రహదారి–927 నిర్మాణానికి ఆమోదం.**

- **పొడవు: 101.515 కిలోమీటర్లు.**
- **వ్యయం: ₹6,969.04 కోట్లు.**
- **నిర్మాణం: సమ్మిశ్రమ వార్షిక విధానం (ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం)**

**ప్రభావం:** బారాబంకి–బహ్రాయిచ్ పట్టణాల్లో కీలక రహదారి నిర్మాణ లోపాలు సహా ప్రమాదకర మలుపులు, వాహన రాకపోకల రద్దీ వంటి సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

- సమయం, వాహన నిర్వహణ వ్యయం తగ్గుతాయి... ప్రయాణం సురక్షితంగా, వేగంగా పూర్తవుతుంది.
- బారాబంకి – బహ్రాయిచ్ మధ్య నిరంతర సంధానంతో ఆర్థిక, రవాణా కేంద్రాలకు బహుముఖ అనుసంధానం ఏర్పడుతుంది.
- బహ్రాయిచ్, శ్రావస్తి ప్రాంతాలకు సంధానం మెరుగుపడి, 'పీఎం గతిశక్తి పథకం' లక్ష్యాలు మరింత బలోపేతం కాగలవు.
- నేపాల్గంజ్ సరిహద్దు ద్వారా భారత్ – నేపాల్ సంధానం బలపడటం సహా రూపైదిహా భూ రేవు మరింత చేరువవుతుంది.

*కేబినెట్ నిర్ణయాల పత్రికా సమావేశం వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*



**నిర్ణయం: చిన్నతరహా జలవిద్యుత్ ప్రాజెక్టుల (ఎస్హెచ్పీ) నిర్మాణ పథకానికి 2026-27 నుంచి 2030-31 దాకా ఆమోదం.**

**ప్రభావం:** ఈ పథకం కింద దాదాపు 1500 మెగావాట్ల సంయుక్త సామర్థ్యంతో 'ఎస్హెచ్పీ'ల నిర్మాణం కోసం ₹2,584.60 కోట్లు వెచ్చిస్తారు.

- ఇటువంటి ప్రాజెక్టుల నిర్మాణానికి అపార అవకాశాలుగల పర్వత ప్రాంత, ఈశాన్య రాష్ట్రాలకు ఈ పథకంతో నిర్దిష్ట ప్రయోజనాలు చేకూరుతాయి.
- ఈ ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా దాదాపు 51 లక్షల పనిదినాల ఉపాధి లభిస్తుందని అంచనా.

**నిర్ణయం: వాతావరణ మార్పు చట్రం సంబంధిత 2031-35 భారత జాతీయ నిర్దేశిత లక్ష్యాలపై ఐక్యరాజ్య సమితికి సమర్పించాల్సిన నివేదికకు ఆమోదం**

**ప్రభావం:** దేశంలో 2005–2020 మధ్య ఉద్గార సాంద్రత 36 శాతం తగ్గింది. దీన్ని 2035కల్లా 47 శాతానికి పెంచాలని భారత్ లక్ష్య నిర్దేశం చేసుకుంది.

- శిలాజేతర ఇంధన వనరుల ద్వారా విద్యుదుత్పాదన సామర్థ్యంలో 52.57 శాతం వాటాను భారత్ ఇప్పటికే సాధించింది. అంటే– గడువుకు ఐదేళ్ల ముందుగా... 2026 ఫిబ్రవరి నాటికే ఈ లక్ష్యాన్ని చేరుకుంది.
- ఈ నేపథ్యంలో 2035కల్లా శిలాజేతర ఇంధన వనరులతో విద్యుదుత్పాదన సామర్థ్యాన్ని 60 శాతానికి చేర్చాలని భారత్ లక్ష్య నిర్దేశం చేసుకుంది.
- కర్బన సంగ్రహణ లక్ష్యాన్ని 2005 నాటి స్థాయితో పోలిస్తే 2035 నాటికి 3.5 నుంచి 4.0 బిలియన్ టన్నులకు పెంచాలని భారత్ నిర్దేశించుకుంది. ఈ దిశగా అటవీకరణ, మొక్కల పెంపకం చేపట్టాలని నిశ్చయించింది.
- వికసిత భారత్–2047 సంకల్ప సాకారం సహా 2070 నాటికి నికరశూన్య ఉద్గార స్థాయిని చేరుకోవాలనే జాతీయ నిబద్ధతలో భాగంగా ఈ లక్ష్యాలను ప్రకటించింది.

**నిర్ణయం: ఇమ్మిగ్రేషన్, వీసా, విదేశీయుల రిజిస్ట్రేషన్, ట్రాకింగ్ (ఐవీఎఫ్ఆర్టీ) పథకం కొనసాగింపునకు ఆమోదం**

**ప్రభావం:** ఈ పథకాన్ని ప్రభుత్వం 2026 ఏప్రిల్ 1 నుంచి 2031 మార్చి 31 వరకూ పొడిగించగా, దీని కోసం బడ్జెట్లో ₹1,800 కోట్లు కేటాయిస్తుంది.

- ప్రధాన లక్ష్యం: ఇమ్మిగ్రేషన్, వీసాల జారీని సురక్షిత, సమీకృత సేవల వ్యవస్థలోకి తెస్తూ ఆధునికీకరించడమే కాకుండా సమీకృత సేవా చట్రం రూపొందించాలని నిర్ణయించింది. ●




# ప్రగతి ప్రస్థానం
# విమానాశ్రయాలే నిదర్శనం

*ఏ దేశంలోనైనా విమానాశ్రయం ఓ ప్రామాణిక సదుపాయానికి పరిమితం కాదు... రాష్ట్ర, దేశ ప్రగతికి అది కొత్త రెక్కలు తొడుగుతుంది. అందుకే, 'వికసిత భారత్' సంకల్ప సాకారంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనలో భారీగా పెట్టుబడులు పెడుతోంది. దీనికి అనుగుణంగానే ₹11,200 కోట్లతో తొలి దశ నిర్మాణం పూర్తయిన (ఉత్తరప్రదేశ్‌లోని జేవార్) నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మార్చి 28న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ- "నేటి నుంచి 'వికసిత భారత్' సంకల్ప సాకారంలో 'వికసిత ఉత్తరప్రదేశ్' ఓ కొత్త అధ్యాయం లిఖించడం ప్రారంభిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు...*

ఉత్తరప్రదేశ్‌లోని జేవార్‌లో నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయానికి 2021లో శంకుస్థాపన చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పుడు దాన్ని ప్రారంభించారు. దీంతో దేశంలో అత్యధిక అంతర్జాతీయ విమానాశ్రయాలు గల రాష్ట్రంగా ఉత్తరప్రదేశ్ రికార్డులకెక్కింది. ఈ రాష్ట్రంలోని విమానాశ్రయాల సంఖ్య ఇప్పుడు 17కు చేరగా, వీటిలో 5 అంతర్జాతీయ విమానాశ్రయాలున్నాయి. కొత్త విమానాశ్రయ ప్రారంభంతో ఆగ్రా, మధుర, అలీగఢ్, ఘజియాబాద్, మీరట్, ఇటావా, బులంద్షహర్, ఫరీదాబాద్ వంటి ప్రధాన నగరాలు సహా మరింత విస్తృత ప్రాంతానికి ప్రయోజనం చేకూరుతుంది. అలాగే, పశ్చిమ ఉత్తర ప్రదేశ్ రైతులు, చిన్న-మధ్యతరహా పరిశ్రమలు సహా యువతరానికీ కొత్త అవకాశాలు అపారంగా అందివస్తాయి. ప్రపంచంలోని అనేక దేశాలకు ఈ విమానాశ్రయం నుంచి రాకపోకలు సాగుతాయి. వాస్తవానికి జేవార్ ప్రాజెక్టుకు 2003లోనే అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి హయాంలో ఆమోదం లభించింది. ఆ తర్వాత ఇప్పటి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2021లో దీనికి శంకుస్థాపన చేయగా, దశలవారీ నిర్మాణం కొనసాగుతోంది.


*కేంద్ర ప్రభుత్వం ఇటీవలే సుమారు ₹29,000 కోట్లతో నవీకృత ఉడాన్ పథకం విస్తరణకు ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమం కింద దేశంలోని చిన్న నగరాల్లోమొత్తం 100 కొత్త విమానాశ్రయాలు, 200 హెలిప్యాడ్లు నిర్మితం కానున్నాయి.*

ఇటీవలి వారాల్లో పశ్చిమ ఉత్తరప్రదేశ్లో ప్రారంభోత్సవం లేదా శంకుస్థాపన కార్యక్రమ నిర్వహణ ఇది నాలుగో సారి అని ప్రధానమంత్రి మోదీ పేర్కొన్నారు. ఇందులో భాగంగా నోయిడాలో ఒక ప్రధాన సెమీకండక్టర్ కర్మాగారానికి శంకుస్థాపన, ఢిల్లీ-మీరట్ మధ్య దేశంలోనే తొలి 'నమో భారత్' రైలు ప్రారంభం, మీరట్ మెట్రో విస్తరణ కార్యక్రమాలను నిర్వహించారు. సాంకేతిక రంగంలో భారత్ స్వావలంబనకు సెమీకండక్టర్ తయారీ



**దేశంలో 2014కు ముందు విమానాశ్రయాలు 74 కాగా, ఇప్పుడు 160కి పైగా అందుబాటులో ఉన్నాయి. విమానయాన సంధానం నేడు కీలక నగరాలను దాటి చిన్న నగరాలకూ విస్తరించింది. విమానయానం సంపన్న వర్గాలకు మాత్రమే పరిమితమని మునుపటి ప్రభుత్వాలు భావించేవి. కానీ, ప్రస్తుత ప్రభుత్వం సామాన్యులకూ విమాన ప్రయాణాన్ని చేరువ చేసింది.**

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*



### నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం విశిష్టతలు

- దేశంలోని అతిపెద్ద కొత్త విమానాశ్రయ ప్రాజెక్టులలో నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం ఒకటి.
- ఇన్స్ట్రుమెంట్ లాండింగ్ సిస్టమ్, అడ్వాన్స్డ్ ఎయిర్ఫీల్డ్ లైటింగ్, పగలు-రాత్రి వేళలు సహా ఎలాంటి వాతావరణంలోనైనా విమానాలు దిగగల అత్యాధునిక నావిగేషన్ వ్యవస్థలు ఇక్కడ ఉన్నాయి.
- ఈ విమానాశ్రయానికి ఏటా 2,50,000 టన్నుల సరకు రవాణా సామర్థ్యం ఉంది. ఇది పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఈ సామర్థ్యాన్ని సుమారు 1.8 కోట్ల టన్నులకు పెంచవచ్చు.
- బహుళ రవాణా సాధన సౌలభ్యంతో నిర్మించిన ఈ విమానాశ్రయం రోడ్డు, రైలు, మెట్రో సహా ప్రాంతీయ రవాణా వ్యవస్థలన్నిటితో అనుసంధానితమైంది.

**₹11,200** కోట్లు... ఈ విమానాశ్రయ నిర్మాణం కోసం ఇప్పటిదాకా వెచ్చించిన నిధులు.

**1.20**
కోట్ల మంది ప్రయాణికుల రాకపోకలను ఏటా నిర్వహించగల సామర్థ్యం దీనికుంది. అన్ని దశల నిర్మాణం పూర్తయ్యాక ఇది 7 కోట్లకు పెరుగుతుంది.

**3,900**
మీటర్ల పొడవైన రన్ వే ఉన్నందున భారీ విమానాల రాకపోకలను ఈ విమానాశ్రయం సులువుగా నిర్వహించగలదు.

కర్మాగారం ఎంతగానో దోహదం చేస్తోంది. అలాగే మీరట్ మెట్రో మార్గం, నమో భారత్ రైళ్లతో అనుసంధానం మెరుగుదలతోపాటు ప్రయాణ వేగం పెరిగింది. ఇప్పుడు జేవార్ విమానాశ్రయం ఉత్తర భారతాన్ని ప్రపంచ వేదికతో అనుసంధానిస్తుంది.

ఈ ప్రాంతం ఇకపై రెండు కేంద్రీయ సరకు రవాణా కారిడార్ల కూడలిగా మారుతోంది. ప్రత్యేకించి సరకు రవాణా రైళ్ల కోసం ప్రత్యేక మార్గాలను కూడా నిర్మించారు. తద్వారా బెంగాల్, గుజరాత్ రాష్ట్రాల ఓడరేవులకు ఉత్తర భారతంతో అనుసంధానం మెరుగుపడింది. అలాగే, ఈ రెండు కారిడార్లు కలిసే 'దాద్రి జంక్షన్' కూడా ఓ ప్రధాన కూడలి పాత్ర పోషిస్తుంది. అంటే– స్థానిక రైతులు, పారిశ్రామికులు తమ పంటలను, ఉత్పత్తులను ప్రపంచంలోని ప్రతి మూలకూ విమానాల ద్వారా రవాణా చేయవచ్చు. ఇటువంటి బహుళ అనుసంధాన సదుపాయాల కల్పనతో ప్రపంచ పెట్టుబడిదారులకు ఉత్తరప్రదేశ్ ప్రధాన గమ్యంగా నిలుస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

ముడి చమురు దిగుమతులలో భారత్ పరాధీనతను తగ్గించడంలో చెరకు రైతుల పాత్రను ప్రధానమంత్రి ప్రశంసిస్తూ– ఇథనాల్ ప్రాధాన్యాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. చెరకు నుంచి ఇథనాల్ ఉత్పత్తి పెరుగుదల సహా దీన్ని పెట్రోల్తో కలిపి వినియోగించడం ప్రారంభించకపోతే దేశం ఏటా అదనంగా 4.5 కోట్ల బ్యారెళ్ల (సుమారు 700 కోట్ల లీటర్లు) ముడిచమురు దిగుమతి చేసుకోవాల్సి వచ్చేదని ఆయన పేర్కొన్నారు. ఇథనాల్ ఉత్పత్తి వల్ల దేశానికి ₹1.5 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఆదా అయిందని, దీంతోపాటు రైతులకూ విశేష ప్రయోజనాలు లభిస్తున్నాయని తెలిపారు.








**కార్యక్రమం థీమ్**

"చక్కని పోషకాహారం గల, విద్యావంతమైన భారతదేశం నుంచి అభివృద్ధి చెందిన భారత్ నిర్మాణం"

రాష్ట్రపతి కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

# అవకాశాల సృష్టికి విద్యనే కీలక సాధనం

***బాలలే రేపటి జాతి భవిష్యత్తు. వారికి పోషకాహారం, నాణ్యమైన విద్య అందించడం తప్పనిసరి. అందుకే ప్రభుత్వం పిల్లలకు తగినంత పోషకాహారం, మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవలు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందించడం ద్వారా పోషకాహార లోపాన్ని పరిష్కరించి, విద్యాభ్యాసం వైపు పిల్లలను ఆకర్షించేందుకు అక్షయ పాత్ర సంస్థ గత 25 సంవత్సరాలుగా అవిశ్రాంతంగా కృషి చేస్తోంది. ఈ సంస్థ 500 కోట్ల మధ్యాహ్న భోజనాలు పంపిణీ చేసిన కీలక మైలురాయికి గుర్తుగా మార్చి 17న నిర్వహించిన ఒక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు.***

ఒక వ్యక్తి జీవితంలో అందుబాటులో ఉండే అవకాశాలను స్పష్టంగా నిర్దేశించి, వారి విజయానికి బాటలు వేసే కీలక సాధనం విద్య. పరివర్తన, సాధికారత కల్పనకు సమర్థవంతమైన మాధ్యమంగా అది నిలుస్తుంది. పిల్లలు పాఠశాలకు వెళ్లడం ప్రారంభమైన రోజు నుంచే సాధికారత, సామర్థ్యాల నిర్మాణ ప్రక్రియ కూడా మొదలవుతుంది. రోజువారీ జీవనంలో ఎదురవుతున్న సవాళ్లన్నింటినీ సమర్థవంతంగా ఎదుర్కొని బాధ్యతాయుతమైన, చైతన్యవంతమైన పౌరులుగా ఎదిగేందుకు అవసరమైన నైపుణ్యాలు, అనుభవాలు బాలలకు పాఠశాలలు అలవరుస్తాయి. పిల్లల్లో పోషకాహార లోపాన్ని సరిదిద్దేందుకు, గత 25 సంవత్సరాలుగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందించడం ద్వారా పిల్లలు చదువు కొనసాగించేలా ప్రోత్సహించేందుకు నిరంతరాయంగా కృషి చేస్తున్న అక్షయపాత్ర ఫౌండేషన్‌ను రాష్ట్రపతి ప్రశంసించారు. విద్యాభ్యాస ప్రోత్సాహక లక్ష్యాలు నెరవేర్చే క్రమంలో భాగంగా 500 కోట్ల భోజనాల పంపిణీ మైలురాయిని చేరడం అక్షయ పాత్ర ఫౌండేషన్ సాధించిన అద్భుత విజయమని ఆమె అన్నారు.

## బాలలకు ఉజ్వల భవిష్యత్తు అందించడం అందరి ఉమ్మడి బాధ్యత

బాలలకు సురక్షితమైన, ఉజ్వల భవిష్యత్తు అందించం ఒక్క ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు...అది సమాజంలో అందరి ఉమ్మడి బాధ్యత. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సామాజిక సంస్థలు, కార్పొరేట్ రంగం, సమాజంలోని అన్ని వర్గాలు కలిసికట్టుగా పని చేసినట్టయితే రాబోయే తరాలకు మనం బలమైన పునాదిని నిర్మించగలుగుతాం. బాలబాలికల్లో ప్రతీ ఒక్కరికీ





## పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ సేవలు అందించేందుకు అనేక కార్యక్రమాల అమలు

గర్భిణులు, బాలలకు తగినంత పోషకాహారం, మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవలు అందించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అనేక విశిష్ట కార్యక్రమాలు చేపట్టింది. పీఎం పోషణ్ కింద పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజన కార్యక్రమం పిల్లలను పాఠశాలలకు పంపేందుకు తల్లిదండ్రులకు విశేషమైన ప్రోత్సాహం కల్పిస్తోంది. ఈ కార్యక్రమం ఫలితంగా పాఠశాలల్లో బాలల నమోదు, హాజరు, స్థిరంగా కొనసాగడం పెరిగాయని అనేక అధ్యయనాలు నిరూపిస్తున్నాయి. దీనికి తోడు పిల్లల అభ్యాస సామర్థ్యాలు, చదువులో ప్రతిభ కూడా గణనీయంగా మెరుగుపడినట్లు తేలింది. 2030 నాటికి పిల్లలందరికీ నాణ్యమైన, సమ్మిళిత విద్య అందించాలన్న "సమగ్ర శిక్షా అభియాన్" లక్ష్యాలు నెరవేర్చడంలో అక్షయపాత్ర ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోంది.

### అక్షయపాత్ర ఫౌండేషన్ : జాతి యువతకు పోషక శక్తి

**2.4** లక్షల మంది పైగా బాలలకు రోజూ పోషక విలువలతో కూడిన తాజా ఆహారం సరఫరా

**19** రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల అనుసంధానత

- 23,000 పాఠశాలలు, అంగన్‌వాడీల భాగస్వామ్యం
- ప్రతీ ఒక్క భోజనం ద్వారా ఆశ, పోషకాహారం, విద్య అందజేత



### పీఎం పోషణ్ పథకం

11 లక్షలకు పైగా ప్రభుత్వ పాఠశాలల ద్వారా రోజూ దేశవ్యాప్తంగా ఆహారం అందుకుంటున్న **12** కోట్ల మంది బాలలు

నాణ్యమైన విద్య, పోషకాహారం, మంచి ఆరోగ్యం; స్వచ్ఛమైన, సురక్షిత వాతావరణం అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రాష్ట్రపతి అన్నారు. ఈ మౌలికాంశాలు బాలల సర్వసమగ్ర అభివృద్ధికి దోహదపడతాయి.

### బాలలు : జాతి ఉజ్వల భవిష్యత్తు నిర్మాణ శిల్పులు

బాలలు కేవలం ఉచిత ఆహార పథకాలు, కార్యక్రమాల లబ్ధిదారులు కాదు. జాతి ఉజ్వల భవిష్యత్‌ను నిర్మించే శిల్పులు. వారు నేడు అందుకునే పోషకాహారం రేపటి జాతి మానవ మూలధనానికి పెట్టుబడి అని రాష్ట్రపతి అన్నారు. ఆరోగ్యవంతులు, విద్యావంతులు, శక్తిమంతులు అయిన బాలలు రేపటి కార్మిక శక్తిగా రూపాంతరం చెంది 2047 నాటికి "వికసిత్ భారత్" సాధనలో కీలక పాత్రధారులవుతారు.

### ఆచార్య శ్రీల ప్రభుపాదులను గుర్తు చేసుకున్న రాష్ట్రపతి

అక్షయపాత్ర ఫౌండేషన్ సాధించిన మైలురాయికి గుర్తుగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఇస్కాన్ వ్యవస్థాపక-ఆచార్యుడు, శ్రీల ప్రభుపాదులకు రాష్ట్రపతి నివాళి అర్పించారు. "సమాజంలో ఏ ఒక్కరూ ఎప్పుడూ ఆకలితో అలమటించకూడదు అన్న సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన ఇస్కాన్ వ్యవస్థాపక-ఆచార్యుడు శ్రీల ప్రభుపాదులకు నేను గౌరవ పురస్సరంగా నివాళి అర్పిస్తున్నాను" అని ఆమె అన్నారు. భారతదేశం అనూచానంగా ఆచరిస్తున్న "అన్నదాన" సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచ యవనికకు విస్తరింపచేసి, ఎవరి పట్ల ఎలాంటి వివక్ష లేకుండా ఉచితంగా అన్నం పంపిణి చేయడంలో ఆయన ముందువరుసలో నిలిచారు. ఇలాంటి విజనరీ పండించిన తీయని శ్రమ ఫలాలు రాబోయే అనేక తరాలు అందుకుంటాయి. అదే విజన్ మార్గదర్శకంగా స్వీకరించిన ప్రభుత్వం నేడు "ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన" పథకం కింద సుమారు 80 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా ఆహార ధాన్యాలు అందిస్తోంది. ●

# సశక్త గ్రామీణ సమాజాలు, శక్తిమంతమైన పంచాయతీలు

## పంచాయతీల కోసం డేటా ఆధారిత సమాచారం

**స్వామిత్వ పథకం ప్రారంభించక ముందు, మధ్యప్రదేశ్‌లోని సీహోర్ జిల్లాలో ఉన్న బిల్కిస్‌గంజ్ గ్రామపంచాయతీ చేతితో గీసిన మ్యాపులపై ఆధారపడి విధులు నిర్వహించేది. సేవా ఖర్చును అంచనా వేయడం కూడా ఒక కష్టమైన పనిగా ఉండేది. స్వామిత్వ మ్యాపులు ప్రవేశపెట్టిన తర్వాత, ఇప్పుడు పంచాయతీకి కచ్చితమైన, డేటా ఆధారిత సమాచారం అందుబాటులో ఉంది. ఈ పథకం అమలు తర్వాత వివిధ కార్యకలాపాలకు భూమి కేటాయింపు, అభివృద్ధి ప్రణాళికలో గణనీయమైన మెరుగుదల కనిపించింది. సమర్థవంతంగా భూమిని వినియోగించుకోవడం, మెరుగైన సేవల అందుబాటు ఇప్పుడు సాధ్యమైంది.**

## ఆస్తి కార్డులతో భూవివాదాలు పరిష్కారం

**జమ్మూ కశ్మీర్‌లోని సాంబా జిల్లాకు చెందిన స్వామిత్వ లబ్ధిదారు వీరేంద్ర కుమార్ తన యాజమాన్య కార్డు పొందినందుకు చాలా సంతోషంగా ఉన్నారు. అతని గ్రామంలో ప్రజలు అనేక తరాలుగా శతాబ్దానికి పైగా అక్కడే నివసిస్తున్నప్పటికీ, సరైన భూరికార్డులు లేవు. ఇప్పుడు గ్రామస్థులు తమ స్వామిత్వ కార్డులు పొందడంతో ఆనందంగా ఉన్నారు. స్వామిత్వ కార్డు పొందడం వల్ల తన భూమి వివాదం పరిష్కారమైందని వీరేంద్ర కుమార్ చెప్పారు. "ఈ కార్డు వల్ల ఇప్పుడు నేను నా భూమిని తనఖా పెట్టి బ్యాంక్ రుణం పొందేందుకు వీలు కలుగుతుంది. అలాగే నా ఇంటికి మరమ్మత్తులు చేసుకోగలను. గ్రామంలో భూమికి సంబంధించిన వివాదాలు, ఘర్షణలు గణనీయంగా తగ్గాయి."**

## స్వామిత్వ కార్డులతో సులభమైన రుణాల లభ్యత

మహారాష్ట్రలోని నాగ్‌పూర్ ప్రాంతానికి చెందిన స్వామిత్వ పథక లబ్ధిదారుడు రోషన్ సాంభా పాటిల్ తను స్వామిత్వ కార్డు ఎలా పొందారు? అది తనకు ఎలా సహాయపడింది? దాని ద్వారా తాను పొందిన లాభాల గురించి వివరించారు. తనకు గ్రామంలో పెద్ద పాత ఇల్లు ఉందని, యాజమాన్య కార్డు సహాయంతో రూ. 9 లక్షల రుణం పొందినట్లు తెలిపారు. ఆ రుణాన్ని ఇంటి పునర్నిర్మాణం, వ్యవసాయానికి సాగునీటి సదుపాయాల మెరుగుదలకు వినియోగించినట్లు చెప్పారు. దీని వల్ల తన ఆదాయం, పంట దిగుబడులు రెండూ పెరిగాయని, స్వామిత్వ పథకం తన జీవితంపై చూపిన సానుకూల ప్రభావానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు.

## స్వామిత్వ కార్డులతో పెరుగుతున్న ఆత్మవిశ్వాసం

ఒడిశాలోని రాయగడకు చెందిన స్వామిత్వ లబ్ధిదారురాలు గజేంద్ర సంగీత స్వామిత్వ కార్డు పొందడం ఒక మహత్తర మార్పుగా భావించారు. గత 60 సంవత్సరాలుగా తన ఆస్తికి సరైన పత్రాలు లేవని, ఈ కార్డు పొందడంతో తనలో ఆత్మవిశ్వాసం పెరిగిందని చెప్పారు. ఇప్పుడు తన టైలరింగ్ వ్యాపారాన్ని విస్తరించేందుకు రుణం తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆరు సంవత్సరాల క్రితం, ఏప్రిల్ 24 పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా స్వామిత్వ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం గ్రామీణ భారత ఆశయాలను ఎలా సాధిస్తున్నాయో స్పష్టంగా చూపిస్తోంది. ఈ పథకం లక్ష్యం గ్రామీణ ప్రజలు, పంచాయతీలు, వాటి ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేయడం. ఈ పథకం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, ఆస్తి యాజమాన్యంపై ఉన్న అనిశ్చితిని తొలగించి గ్రామాల్లో అభివృద్ధి ప్రణాళికలను మెరుగుపరచడంలో ఈ కార్యక్రమం సహాయపడుతుందని పేర్కొన్నారు. అలాగే గ్రామస్తులు తమ ఆస్తులను వినియోగించి పట్టణ ప్రజల మాదిరిగా సులభంగా బ్యాంకు రుణాలను పొందేందుకు ఇది సహకరిస్తుందని తెలిపారు.ఈ పథకం వల్ల లభిస్తున్న ఈ ప్రయోజనాలను లబ్ధిదారులే తమ విజయాల ద్వారా స్పష్టంగా



## స్వామిత్వ పథకం ప్రధాన లక్ష్యాలు

- ఆస్తుల ద్రవ్యీకరణను సులభతరం చేయడం.
- బ్యాంకు రుణాలు పొందడాన్ని సులభతరం చేయడం.
- ఆస్తి సంబంధిత వివాదాలను తగ్గించడం.
- 'గ్రామ స్వరాజ్యం' (గ్రామ స్వయం పాలన) వాస్తవికతను సాకారం చేయడానికి, గ్రామీణ భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దడానికి తొలి అడుగుగా నిలిచే సమగ్ర గ్రామీణ స్థాయి ప్రణాళికలను రూపొందించడం.

## యాజమాన్య హక్కు కార్డులు జారీ

ఈ పథకం కింద **31** రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఉన్నాయి.

**3.45** లక్షల కంటే ఎక్కువ గ్రామాలను సర్వే కోసం గుర్తించారు.

**3.29** లక్షల గ్రామాలలో డ్రోన్ సర్వే పనులు పూర్తయ్యాయి.

1.87 లక్షల గ్రామాలకు **3.10** కోట్ల యాజమాన్య కార్డులు సిద్ధం చేశారు.

**2.65** కోట్ల ప్రాపర్టీ కార్డులు పంపిణీ చేశారు.

*గమనిక: 11మార్చి 2026 నాటికి సమాచారం.*





**"గ్రామాలను, పేదలను స్వావలంబనగా చేయడం భారతదేశ సామర్థ్యానికి నిజమైన గుర్తింపని దేశం సంకల్పించింది. ఈ సంకల్పాన్ని సాకారం చేయడంలో స్వామిత్వ పథకం కీలక పాత్ర పోషిస్తోంది.**

*నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమం భూయాజమాన్యానికి సంబంధించిన శతాబ్దాల పాత సమస్యలను అభివృద్ధి, సాధికారతకు అవకాశాలుగా మార్చుతోంది. ఇది భూవివాదాలను పరిష్కరిస్తూ, గ్రామీణ భారతదేశ ప్రజల వద్ద ఉన్న ఆస్తులను ఆర్థిక ప్రగతికి శక్తివంతమైన సాధనాలుగా మారుస్తోంది. ఆధునిక డ్రోన్ సర్వేలు నుండి డిజిటల్ ప్రాపర్టీ కార్డుల వరకు విస్తరించిన ఈ పథకం, కేవలం మ్యాపులు, సరిహద్దులకే పరిమితం కాకుండా, ప్రజల కలలను నూతన శిఖరాలకు తీసుకెళ్తోంది. గ్రామాలు ఈ నూతన మార్పును స్వీకరిస్తున్న కొద్దీ, ఈ ప్రభుత్వ కార్యక్రమం ఆయా ప్రజలకు అత్యంత ప్రయోజనకరంగా మారుతోంది. ఇది స్వావలంబన, మెరుగైన ప్రణాళిక, బలమైన గ్రామీణ భారతదేశానికి మార్గదర్శక శక్తిగా అవతరిస్తోంది.

భారత స్వాతంత్ర్యం అనంతరం, రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో భాగమైన 40వ ప్రకరణ ప్రకారం, రాష్ట్రం గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి, వాటిని స్వయంపాలన యూనిట్లుగా పనిచేయడానికి అవసరమైన అధికారాలు, శక్తులను కల్పించాలని నిర్దేశించింది. పంచాయతీ రాజ్ వ్యవస్థ ప్రారంభం నుంచే స్వయంపాలనను ఆ వ్యవస్థకు ప్రాధానమైనదిగా పరిగణించారు.

## పంచాయతీ రాజ్ ఆవిర్భావం... ఏప్రిల్ 24 పంచాయతీ రాజ్ దినోత్సవం

- భారతీయ పంచాయతీ రాజ్ వ్యవస్థ మూలాలు దేశ చరిత్ర సంస్కృతిలో లోతుగా పాతుకుపోయి ఉన్నాయి. భారతదేశ అత్యంత ప్రాచీన పవిత్ర గ్రంథాలు, చారిత్రక వనరులలో ఒకటైన 'ఋగ్వేదం'లో, వేల సంవత్సరాలుగా స్వయంపాలన సాగిస్తున్న గ్రామ సమాజాల గురించిన ప్రస్తావనలు కనిపిస్తాయి.
- పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పాటులో ఒక చారిత్రక ముందడుగు 1957లో నమోదైంది. ఆ సమయంలో, బలవంతరాయ్ మెహతా అధ్యక్షతన ఏర్పడిన కమిటీ తన నివేదికలో, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యాన్ని చట్టబద్ధమైన ప్రతినిధి సంస్థల ద్వారానే పెంపొందించాలని సిఫార్సు చేసింది.
- అయితే, నిజమైన అర్థంలో, స్వతంత్ర భారతదేశంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ మొట్టమొదటగా 1959 అక్టోబర్ 2న రాజస్థాన్‌లో.. జైపూర్ నుండి 260 కిలోమీటర్ల దూరంలో ఉన్న నాగౌర్ ప్రాంతంలో అమలులోకి వచ్చింది.
- 1978లో, అశోక్ మెహతా కమిటీ ఒక నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో పంచాయతీ రాజ్ వ్యవస్థకు రాజ్యాంగ హోదా కల్పించాలని ఆ కమిటీ సిఫార్సు చేసింది.
- 1992 డిసెంబర్ 22, 23 తేదీలలో, కేంద్ర ప్రభుత్వం పంచాయతీలు, మున్సిపాలిటీలకు సంబంధించిన రెండు బిల్లులను పార్లమెంటు ఉభయ సభలలో ప్రవేశపెట్టింది. రాష్ట్రపతి ఆమోదం పొందిన అనంతరం, ఈ చట్టం 1993 ఏప్రిల్ 24న 'రాజ్యాంగ (73వ సవరణ) చట్టం, 1992'గా అమలులోకి వచ్చింది.
- పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించిన నిబంధనలను రూపొందించిన 'రాజ్యాంగ (74వ సవరణ) చట్టం, 1992' 1993 జూన్ 1న అమలులోకి వచ్చింది.



**నేడు, దేశవ్యాప్తంగా ఉన్న 2,60,000 పంచాయతీలలో ప్రజలకు సామాజిక, రాజకీయ సాధికారతను కల్పించడం ద్వారా, ఈ వ్యవస్థ భారత ప్రజాస్వామ్య పునాదులను మరింత బలోపేతం చేస్తోంది. ఈ వ్యవస్థలో 24.24 లక్షల మంది ప్రజలచే ఎన్నికైన ప్రతినిధులు ఉన్నారు. వీరిలో సుమారు 49.55 శాతం మంది మహిళలే కావడం విశేషం.**



1992లో జరిగిన రాజ్యాంగ సవరణ తరువాత పంచాయతీ రాజ్ వ్యవస్థ రాజ్యాంగంలో భాగమైంది. 1993వ సంవత్సరంలో అమలులోకి వచ్చింది. గత ప్రభుత్వాల కాలంలో భారతదేశవ్యాప్తంగా అనేక గ్రామీణ గృహాలు, భూభాగాల కోసం అధికారిక రికార్డులు సక్రమంగా నిర్వహించబడలేదు. చట్టబద్ధ పత్రాలు లేకపోవడంతో, వ్యక్తులు తమ యాజమాన్య హక్కులను నిరూపించుకోలేకపోయారు. అలాగే తమ ఆస్తులను బ్యాంకు రుణాలు పొందడానికి లేదా ప్రభుత్వ సహాయం పొందడానికి వినియోగించుకోలేకపోయారు. ఈ రికార్డుల లోపాలు గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అభివృద్ధిని అడ్డుకున్నాయి. అనేక భూమి వివాదాలకు దారితీశాయి. ఈ అన్ని సమస్యలను పరిష్కరించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2020 ఏప్రిల్ 24న స్వామిత్వ పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం నేడు గ్రామీణ భారతదేశ ఆర్థిక పురోగతికి కొత్త ఉత్సాహాన్నిస్తోంది.

ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన జన సురక్ష పోర్టల్ సమాచారం ప్రకారం, 2026 ఫిబ్రవరి నాటికి సుమారు రూ.1,680 కోట్ల రుణాలు 10,913 యాజమాన్య కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ ప్రకారం, యాజమాన్య కార్డుల వినియోగంపై వివిధ రాష్ట్రాల నుండి గణనీయమైన విజయగాథలు అందాయి. ముఖ్యంగా స్వామిత్వ పథకం లబ్ధిదారులు తమ స్వామిత్వ కార్డులను ఉపయోగించి బ్యాంకు రుణాలను పొందుతున్నారు. ఇంటి నిర్మాణం, వాహనాల కొనుగోలు నుండి వ్యాపార విస్తరణ, పాల పరిశ్రమ అభివృద్ధి వరకు విభిన్న అవసరాలకు ఈ రుణాలను వినియోగిస్తున్నారు.

# దేశ ప్రజల సంక్షేమమే అత్యున్నత లక్ష్యం



ప్రధానమంత్రి పాల్గొన్న కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

*పశ్చిమ ఆసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య కొనసాగుతున్న సంఘర్షణ ప్రపంచవ్యాప్తంగా ఆందోళనను పెంచాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలుతున్నట్లు కనిపిస్తున్న ఇటువంటి క్లిష్ట సమయాల్లో, భారత్ తన వివేకం, సంయమనం, ముందుచూపుతో మరోసారి దృఢమైన నాయకత్వాన్ని ప్రదర్శించింది. రాబోయే సంక్షోభాన్ని ముందుగానే ఊహించిన దేశం.. తన సన్నద్ధతను పటిష్టం చేసుకోవడమే కాకుండా, ఎలాంటి భయాందోళనలు లేదా అస్థిరత ప్రజా జీవితానికి అంతరాయం కలిగించకుండా చూసుకుంది. కోవిడ్-19 సమయంలో ఇప్పటికే ఈ సామర్థ్యాన్ని ప్రదర్శించిన కేంద్ర ప్రభుత్వం, ప్రస్తుత సంక్షోభంపై పర్యవేక్షణ కోసం ఇప్పుడు ఒక అంతర్-మంత్రివర్గ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ దేశానికి రోజువారీ తాజా సమాచారాన్ని అందిస్తుంది. అదే సమయంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్లమెంటు ఉభయ సభల ద్వారా మాట్లాడుతూ, దేశానికి ఒక సందేశాన్ని ఇచ్చారు: భారతదేశం కేవలం సవాళ్లను ఎదుర్కొంటూ ఉండదు. వాటిని అవకాశాలుగా మార్చుకునే అకుంఠిత సామర్థ్యం దానికి ఉంది. ప్రతి సంక్షోభం నుండి మునుపటి కంటే మరింత బలంగా ఉద్భవించే దేశం ఇది...*

పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న సంఘర్షణ, దాని ఫలితంగా తలెత్తుతున్న సవాళ్లు ప్రపంచంలోని అనేక దేశాలను ఆందోళనకు గురిచేశాయి. ఈ యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజల జీవితాలపైనా ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. భారతదేశానికి కూడా, ఈ సంఘర్షణ ఆర్థిక రంగం, జాతీయ భద్రత, మానవతాపరమైన ఆందోళనలకు సంబంధించిన అనేక సవాళ్లను విసిరింది. ఎందుకంటే, భారతదేశం యుద్ధంలో పాల్గొంటున్న దేశాలతోనూ, సంఘర్షణ వల్ల ప్రభావితమైన దేశాలతోనూ విస్తృతమైన దౌత్య, వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తోంది. ఘర్షణలు జరుగుతున్న ప్రాంతం గుండా ఒక కీలకమైన వాణిజ్య మార్గం వెళుతూ, మనల్ని మిగతా ప్రపంచంతో కలుపుతోంది.

## ప్రాధాన్యత: భారతీయుల భద్రత

యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి, ప్రభావిత దేశాల్లోని ప్రతి భారతీయుడికి అవసరమైన సహాయం అందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా పశ్చిమ ఆసియాలోని చాలా దేశాల అధినేతలతో రెండు దఫాలుగా టెలిఫోన్ సంప్రదింపులు జరిపారు. వారందరూ భారతీయుల భద్రత, రక్షణకు సంబంధించి పూర్తి హామీలు ఇచ్చారు. ప్రభావిత ప్రాంతాల్లోని అన్ని భారత దౌత్య కార్యాలయాలు భారత పౌరులకు సహాయం చేయడంలో నిరంతరం నిమగ్నమై ఉన్నాయి. అక్కడ పనిచేస్తున్న నిపుణులు అయినా, ఆ ప్రాంతాన్ని సందర్శించే పర్యాటకులు అయినా, ప్రతి ఒక్కరికీ సాధ్యమైన అన్ని రకాల సహాయం అందిస్తున్నారు. భారతదేశంలోనూ, ఇతర ప్రభావిత దేశాలలోనూ నిరంతర కంట్రోల్ రూమ్‌లు, అత్యవసర హెల్ప్‌లైన్‌లు ఏర్పాటు చేశారు. సంఘర్షణ ప్రారంభమైనప్పటి నుండి, 3,75,000 మందికి పైగా భారతీయులు సురక్షితంగా భారతదేశానికి తిరిగి వచ్చారు. ఒక్క ఇరాన్ నుంచే ఇప్పటివరకు సుమారు వేయి మంది భారతీయులు సురక్షితంగా తిరిగి రాగా, వారిలో 700 మందికి పైగా వైద్య విద్యను అభ్యసిస్తున్న యువ విద్యార్థులు ఉన్నారు.

ముఖ్యంగా, ఈ ప్రాంతం నుంచి భారతదేశానికి వచ్చే ముడి చమురు, సహజ వాయువు దేశ అవసరాలలో గణనీయమైన భాగాన్ని తీరుస్తుంది. ఈ ప్రాంతానికి మరో కారణం వల్ల కూడా ప్రాముఖ్యత ఉంది. సుమారు కోటి మంది భారతీయులు గల్ఫ్ దేశాలలో నివసిస్తూ, పనిచేస్తున్నారు. అంతేకాకుండా, ఆ ప్రాంత జలాల్లో ప్రయాణించే వాణిజ్య నౌకలలోని కార్మికశక్తిలో భారతీయ సిబ్బంది అధికమొత్తంలో ఉన్నారు. ఈ బహుముఖ కారకాల దృష్ట్యా, భారతదేశ ఆందోళనలు సహజంగానే పెరిగాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అందువల్ల, ఈ సంక్షోభంపై భారత పార్లమెంటు ప్రపంచానికి ఏకీకృత, ఐక్య స్వరాన్ని వినిపించడం అత్యవసరం.

### సామాన్య కుటుంబాల భారాన్ని తగ్గించడం

హర్మూజ్ జలసంధి ద్వారా భారత్ నిత్యావసర వస్తువులైన ముడి చమురు, సహజ వాయువు, ఎరువులు వంటి వాటిని పెద్ద పరిమాణంలో దిగుమతి చేసుకుంటుంది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి, హోర్ముజ్ జలసంధి గుండా సముద్ర రవాణా అత్యంత సవాలుగా మారింది. అయినప్పటికీ, పెట్రోల్, డీజిల్, సహజ వాయువు సరఫరా చాలా వరకు నిరంతరాయంగా కొనసాగేలా కేంద్ర ప్రభుత్వం కృషి చేసింది. దేశవ్యాప్తంగా సాధారణ కుటుంబాలకు ఎదురయ్యే ఎలాంటి కష్టాలనైనా తగ్గించడంపై ప్రాథమికంగా దృష్టి సారించారు. భారతదేశం తన ఎల్‌పీజీ అవసరాలలో 60శాతం దిగుమతి చేసుకుంటున్నందున, దాని సరఫరా చుట్టూ ఉన్న అనిశ్చితుల దృష్ట్యా, ప్రభుత్వం దేశీయ వినియోగం కోసం ఎల్‌పీజీ కేటాయింపుకు ప్రాధాన్యత ఇచ్చింది. అదే సమయంలో, దేశంలో స్వదేశీ ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సరఫరా సజావుగా, నిరంతరాయంగా ఉండేలా చూడటానికి కూడా నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయి. కేవలం 11 సంవత్సరాల క్రితం, భారతదేశం 27 దేశాల నుండి ముడి చమురు, ఎల్ఎన్‌జి, ఎల్‌పిజి వంటి ఇంధన వనరులను దిగుమతి చేసుకునేది. ప్రస్తుతం, భారతదేశం 41 విభిన్న దేశాల నుండి ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటోంది. ప్రస్తుతం, భారతదేశం వద్ద 5.3 మిలియన్ మెట్రిక్ టన్నులకు పైగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయి. మొత్తం 6.5 మిలియన్ మెట్రిక్ టన్నులకు పైగా అదనపు నిల్వ సామర్థ్యాలను ఏర్పాటు చేయడానికి చురుకుగా పనులు జరుగుతున్నాయి. ఇది వివిధ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు నిర్వహిస్తున్న కార్యాచరణ నిల్వలకు అదనం. ప్రభుత్వం వివిధ దేశాల సరఫరాదారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. సాధ్యమయ్యే ప్రతి వనరు నుండి చమురు, గ్యాస్ నిరంతరాయంగా సరఫరా అయ్యేలా చూడటమే దీని లక్ష్యం. భారత ప్రభుత్వం గల్ఫ్, చుట్టుపక్కల ప్రాంతాలలోని నౌకా మార్గాలపై నిరంతరం నిఘా ఉంచుతోంది. చమురు, గ్యాస్, ఎరువులు వంటి నిత్యావసర వస్తువులను తీసుకువచ్చే నౌకలు భారతదేశానికి సురక్షితంగా చేరేలా చూడటానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.

### ఇంధనం: ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక

నేటి ప్రపంచంలో, ఇంధనం ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా పనిచేస్తోంది. ప్రపంచ ఇంధన అవసరాలను తీర్చడంలో పశ్చిమ ఆసియా ఒక ప్రధాన వనరుగా నిలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్థిక వ్యవస్థలు ప్రస్తుతం నెలకొన్న సంక్షోభం వల్ల ప్రభావితమవుతున్నాయి. తత్ఫలితంగా, భారత్ ప్రతికూల ప్రభావాలను తక్కువగా ఎదుర్కొనేలా చూసేందుకు నిరంతర ప్రయత్నాలు ప్రభుత్వం ముమ్మరం చేసింది. స్వల్పకాలిక, మధ్యకాలిక లేదా దీర్ఘకాలికమైనా, ప్రతి ప్రచ్ఛన్న ప్రభావాన్ని పరిష్కరించడానికి ప్రభుత్వం ఒక సమగ్ర వ్యూహంతో పనిచేస్తోంది. దిగుమతి, ఎగుమతుల కార్యకలాపాలలో తలెత్తే ఎలాంటి ఇబ్బందులనైనా అంచనా వేయడానికి, వాటిని పరిష్కరించడానికి ప్రతిరోజూ సమావేశమయ్యే ఒక అంతర్-మంత్రివర్గ బృందాన్ని కూడా భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మన ధాన్యాగారాలను నిండుగా ఉంచిన దేశ అన్నదాతలకు ధన్యవాదాలు. భారత్ వద్ద పుష్కలమైన ఆహార ధాన్యాల నిల్వలు ఉన్నాయి. అంతేకాకుండా, గత కొన్ని సంవత్సరాలుగా, ఏవైనా అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఎరువుల సరఫరా కోసం ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేసింది. కోవిడ్-19 మహమ్మారి సమయంలో, ఆ తదనంతరం

## రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి

రాబోయే రోజుల్లో వేసవి కాలం తీవ్రతరం అవుతున్నందున, విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం, దేశవ్యాప్తంగా ఉన్న అన్ని విద్యుత్ ప్లాంట్లలో తగినంత బొగ్గు నిల్వలు ఉన్నాయి. వరుసగా రెండవ సంవత్సరం కూడా 100 కోట్ల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడం ద్వారా భారతదేశం ఒక చారిత్రాత్మక మైలురాయిని సాధించింది. విద్యుత్ ఉత్పత్తి నుండి విద్యుత్ పంపిణీ వరకు అన్ని వ్యవస్థలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అదనంగా, పునరుత్పాదక ఇంధన వనరుల సహకారంతో ప్రభుత్వ సన్నద్ధతా ప్రయత్నాలకు గణనీయమైన ప్రోత్సాహం లభించింది. గత దశాబ్ద కాలంలో, దేశం పునరుత్పాదక ఇంధన రంగంలో అద్భుతమైన పురోగతిని సాధించింది. నేడు, దేశంలోని మొత్తం స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో దాదాపు సగం పునరుత్పాదక వనరుల నుండే వస్తోంది. మొత్తం పునరుత్పాదక సామర్థ్యం నేడు 250 గిగావాట్ల చారిత్రాత్మక మైలురాయిని దాటింది. గత 11 సంవత్సరాలలో, దేశం తన సౌర విద్యుత్ సామర్థ్యాన్ని సుమారు 3 గిగావాట్ల నుండి 140 గిగావాట్లకు పెంచుకుంది.



## పశ్చిమ ఆసియాలోని నాయకులతో ప్రధాని మోదీ సంప్రదింపులు

పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంఘర్షణపై భారత్ ఇప్పటికే తన తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా ఆ ప్రాంతంలోని సంబంధిత నాయకులందరితో చర్చలు జరిపారు. ఉద్రిక్తతలను తగ్గించి, ఈ సంఘర్షణకు ముగింపు పలకాలని ఆయన అందరినీ కోరారు. పౌరులను, అలాగే ఇంధన, రవాణా సంబంధిత మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న దాడులను భారతదేశం ఖండించింది. వాణిజ్య నౌకలపై దాడులు, హోర్ముజ్ జలసంధి వంటి అంతర్జాతీయ జలమార్గాలలో ఆటంకాలు సృష్టించడం ఆమోదయోగ్యం కాదు. ఈ సంఘర్షణ వాతావరణం మధ్య కూడా, భారత నౌకల సురక్షిత ప్రయాణాన్ని నిర్ధారించడానికి భారత్ దౌత్య మార్గాల ద్వారా నిరంతర ప్రయత్నాలు చేస్తోంది.



తలెత్తిన వివిధ సంఘర్షణల నడుమ ప్రపంచ సరఫరా గొలుసులలో తీవ్ర అంతరాయాలు ఏర్పడ్డాయి. ఒకానొక దశలో, ప్రపంచ మార్కెట్‌లో ఒక్క యూరియా బస్తా ధర ఏకంగా ₹3,000 వరకు చేరింది. అయితే, అదే బస్తాను భారతీయ రైతులకు ₹300 కంటే తక్కువ సబ్సిడీ ధరకే అందుబాటులోకి తీసుకువచ్చారు. గత దశాబ్ద కాలంలో, దేశవ్యాప్తంగా ఆరు కొత్త యూరియా కర్మాగారాలు ప్రారంభించారు. తద్వారా వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 7.6 మిలియన్ మెట్రిక్ టన్నులకు పైగా పెరిగింది. ఇదే కాలంలో, డీఏపీ, ఎన్‌పీకే వంటి ఎరువుల దేశీయ ఉత్పత్తి కూడా సుమారు 5 మిలియన్ మెట్రిక్ టన్నుల మేర వృద్ధి చెందింది. అంతేకాకుండా, రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించేలా ప్రభుత్వం చురుకుగా ప్రోత్సహిస్తోంది.

### ప్రతి సవాలునూ ఎదుర్కోవడం

ఈ సంఘర్షణ ఫలితంగా ఏర్పడిన క్లిష్టమైన ప్రపంచ పరిస్థితులు సుదీర్ఘకాలం పాటు ప్రభావం చూపే అవకాశం ఉంది. కాబట్టి, మనం ఎల్లప్పుడూ సన్నద్ధంగా ఐకమత్యంతో ఉండాలి. మనం ప్రతి సవాలునూ ఓర్పుతో సంయమనంతో ఎదుర్కోవాలి. ఈ పరిస్థితిని తమ స్వార్థానికి వాడుకోవాలని చూసేవారు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడానికి ప్రయత్నిస్తారు. వారి ప్రయత్నాలు ఫలించేలా మనం అనుమతించకూడదు. ఇటువంటి సమయాల్లో బ్లాక్ మార్కెట్ వ్యాపారులు, నిల్వదారులు చురుకుగా మారే అవకాశం ఉందని పేర్కొంటూ, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుదిట్టమైన నిఘా పాటించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారు. ●

## పశ్చిమాసియా సంక్షోభాన్ని సమష్టిగా ఎదుర్కొంటున్న

# ‘టీమిండియా’

***పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితుల మధ్య, దేశం మొత్తం ‘టీమ్ ఇండియా’గా ఏకతాటిపై నడుస్తోంది. ఈ పరిస్థితిని ‘టీమ్ ఇండియా’ విజయవంతంగా అధిగమిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లతో జరిగిన సమావేశంలో, ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు తీసుకున్న చర్యలను అభినందించారు. అలాగే, కేంద్ర సమన్వయంతో పనిచేయడానికి తాము కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రులు పునరుద్ఘాటించారు.***



మార్చి 27న, పశ్చిమ ఆసియాలోని తాజా పరిణామాలను, భారత్‌పై వాటి ప్రభావం గురించి సన్నద్ధతను సమీక్షించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లతో ఒక కీలక సమావేశం జరిగింది. పశ్చిమ ఆసియాలో నెలకొన్న పరిస్థితిని ప్రస్తావిస్తూ, ఇటువంటి ప్రపంచ సంక్షోభాలను ఎదుర్కోవడంలో భారతదేశానికి పూర్వానుభవం ఉందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో సరఫరా గొలుసులు, వాణిజ్యం, దైనందిన జీవితంపై ప్రభావాన్ని తగ్గించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ‘టీమ్ ఇండియా’గా కలిసికట్టుగా పనిచేసిన విషయాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కోవడంలో ఈ సహకార, సమన్వయ స్ఫూర్తియే భారతదేశానికి అతిపెద్ద బలమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు.

మార్చి 3 నుంచి ఒక అంతర్-మంత్రివర్గ బృందం పనిచేస్తోందని, అది ప్రతిరోజూ పరిస్థితిని సమీక్షిస్తూ సకాలంలో నిర్ణయాలు తీసుకుంటుందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. ఆర్థిక, వాణిజ్య స్థిరత్వాన్ని కాపాడుకోవడం, ఇంధన భద్రతను నిర్ధారించడం, పౌరుల ప్రయోజనాలను పరిరక్షించడం, పరిశ్రమలను, సరఫరా గొలుసులను బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రాధాన్యతలని ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయిలో సమర్థవంతమైన అమలు జరుగుతుంది కాబట్టి, వేగవంతమైన, క్రమబద్ధమైన ప్రతిస్పందనను నిర్ధారించడానికి, సకాలంలో సమాచారాన్ని పంచుకోవడం, ఉమ్మడి నిర్ణయాలు తీసుకోవడంతో సహా కేంద్ర, రాష్ట్రాల మధ్య నిరంతర సంభాషణ, సమన్వయం అవసరమని ఈ సమావేశం తీర్మానించింది.

### నిల్వలు, అక్రమ సంపాదనలపై కఠిన చర్యలు

సరఫరా గొలుసులు సజావుగా పనిచేసేలా చూడాలని, నిల్వలు, లాభార్జన చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రాలను కోరారు. ప్రస్తుత సంక్షోభం వల్ల తలెత్తే ఎలాంటి అంతరాయాలనైనా నివారించడానికి, రాష్ట్ర, జిల్లా స్థాయిలలో క్రియాశీల కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయడం, అలాగే పరిపాలనా నిఘాను కొనసాగించడం వంటి అంశాలపై ప్రధాని ముఖ్యమంత్రులతో పంచుకున్నారు.

రాబోయే ఖరీఫ్ సీజన్‌లో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా



## ఎక్సైజ్ సుంకం తగ్గింపు...

ప్రస్తుత సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వం వేగంగా కృషి చేస్తోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ సమావేశంలో పేర్కొన్నారు. ఎల్పీజీ సకాలంలో అందుబాటులో ఉండేలా చూడటం, పెట్రోల్ డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను తగ్గించడం వంటి సానుకూల చర్యలు చేపట్టిన విషయాన్ని పంచుకున్నారు. ప్రస్తుత పరిస్థితిని పరిష్కరించడానికి అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, కేంద్ర ప్రభుత్వం సమష్టిగా కృషి చేయాల్సిన ఆవశ్యకతను కూడా ఆయన చెప్పారు.




## రాష్ట్రాల వ్యాప్తంగా విశ్వాసం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రులు

పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ తగినంతగా అందుబాటులో ఉండటం, నిత్యావసర వస్తువుల సరఫరాకు అంతరాయం కలగకుండా చూసేందుకు నిరంతర పర్యవేక్షణ యంత్రాంగాలు అమలులో ఉండటంతో పరిస్థితి స్థిరంగా ఉందని ముఖ్యమంత్రులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఇంధనంపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాలన్న నిర్ణయాన్ని వారు స్వాగతించారు. ప్రపంచ అనిశ్చితుల నడుమ ఇది పౌరులకు గొప్ప ఉపశమనాన్ని కలిగిస్తుందని వారు పేర్కొన్నారు. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు వాణిజ్య సిలిండర్‌పై కేటాయింపును 50 శాతం నుండి, సంక్షోభానికి పూర్వం ఉన్న స్థాయిలో 70 శాతానికి పెంచాలన్న నిర్ణయాన్ని కూడా ముఖ్యమంత్రులు స్వాగతించారు.

ఉండేందుకు, ఎరువుల నిల్వ, పంపిణీ పర్యవేక్షణతో సహా వ్యవసాయ రంగంలో ముందస్తు ప్రణాళికల ఆవశ్యకతను ప్రధానమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు.

## వదంతులను నమ్మవద్దు

తప్పుడు సమాచారం, వదంతుల వ్యాప్తి పట్ల హెచ్చరిస్తూ, భయాందోళనలు వ్యాపించకుండా నిరోధించడానికి కచ్చితమైన, విశ్వసనీయమైన సమాచారాన్ని సకాలంలో అందించడం అత్యవసరం అని ప్రధానమంత్రి మోదీ ఈ సమావేశంలో పేర్కొన్నారు. ఆన్‌లైన్ మోసాలు, మోసపూరిత ఏజెంట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన పౌరులకు సూచించారు. నిత్యావసర వస్తువుల లభ్యతపై హామీ ఇవ్వడం ద్వారా ప్రజలలో అనవసర భయాందోళనలు వ్యాపించకుండా నివారించవచ్చు. పశ్చిమ ఆసియాలో పౌరులు నివసిస్తున్న ప్రాంతాలు, ప్రభావిత కుటుంబాలకు సహాయపడటానికి, సమాచారం సకాలంలో అందేలా చూడటానికి హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేయాలని, నోడల్ అధికారులను నియమించాలని, జిల్లా స్థాయిలో సహాయక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కోరారు.

## ఇటీవలి సంవత్సరాలలో తీసుకున్న చర్యలు ప్రయోజనకరంగా నిరూపితమవుతున్న అంశాలు

భారతదేశ ఆర్థిక, సరఫరా వ్యవస్థలను బలోపేతం చేయడానికి ఇటీవలి సంవత్సరాలలో చేపట్టిన ప్రయత్నాలు ప్రస్తుత పరిస్థితులలో ప్రయోజనకరంగా నిరూపితమవుతున్నాయి. పరిశ్రమ, ఎంఎస్ఎంఈల ఆందోళనలను పరిష్కరించడానికి, ఉత్పత్తి, ఉపాధిలో స్థిరత్వాన్ని నిర్ధారించడానికి వారితో నిరంతర సంభాషణను కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు. అన్ని స్థాయిలలో పటిష్టమైన సమన్వయ యంత్రాంగాల ఆవశ్యకతపై కూడా తెలిపారు. మారుతున్న పరిస్థితులకు వేగవంతమైన, సమర్థవంతమైన ప్రతిస్పందనను నిర్ధారించడానికి, ప్రధాన కార్యదర్శి స్థాయిలో క్రమం తప్పకుండా సమీక్షలు, జిల్లా స్థాయిలో నిరంతర పర్యవేక్షణ ప్రాముఖ్యతను ప్రధాని ప్రముఖంగా ప్రస్తావించారు.

## ప్రత్యామ్నాయ ఇంధన వనరుల ప్రోత్సాహం

జీవ ఇంధనాలు, సౌరశక్తి, గోబర్ధన్ పథకం, ఎలక్ట్రిక్ మొబిలిటీ వంటి ప్రత్యామ్నాయ ఇంధన వనరుల ప్రోత్సాహాన్ని వేగవంతం చేయాలని, అలాగే పైపుల ద్వారా సహజ వాయువు కనెక్షన్ల విస్తరణను త్వరితగతిన చేపట్టాలని రాష్ట్రాలకు సూచించారు. రాష్ట్రాల సహకారంతో దేశీయంగా చమురు, సహజ వాయువు అన్వేషణను పెంచాల్సిన ప్రాముఖ్యతను కూడా ప్రధాని ప్రత్యేకంగా చెప్పారు. 'టీమ్ ఇండియా'గా కలిసికట్టుగా పనిచేయడం ద్వారా దేశం ఈ పరిస్థితిని విజయవంతంగా అధిగమిస్తుందని ప్రధాని మోదీ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ●



ఖేలో ఇండియాకు దశాబ్దం

# క్రీడా విప్లవానికి ప్రోత్సాహం





*భారత్‌లో, ఒకప్పుడు క్రీడలు పిల్లలకు కేవలం ఒక వినోద కాలక్షేపం మాత్రమే. హోంవర్క్, పాఠశాల మధ్య దొరికే కొద్దిపాటి విరామ సమయాల్లో మాత్రమే ఆడే ఆటగా ఉండేది. క్రీడలు ఒక ఆచరణీయమైన వృత్తి మార్గంగా ఉపయోగపడలేవనే భావన విస్తృతంగా ఉండేది. పరిమితమైన క్రీడా మౌలిక సదుపాయాలు, ఆటల కంటే విద్యకు ప్రాధాన్యతనిచ్చే సామాజిక ధోరణి ఈ ఆలోచనా విధానానికి మూల కారణం. ఈ నేపథ్యంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ అభిప్రాయాన్ని మార్చడానికి పూనుకుంది. క్రీడను వృత్తిగా ఎంచుకోవాలనే ఆకాంక్షను యువతలో రగిలించింది. నేడు, లడఖ్‌కు చెందిన సైక్లిస్ట్ త్సేవాంగ్ నార్బూ, నాగాలాండ్‌కు చెందిన దివ్యాంగ క్రీడాకారిణి హోకాటో హోటోఝే సేమా, ఖేలో ఇండియా కార్యక్రమం కింద శిక్షణ పొందిన 2,900 మందికి పైగా క్రీడాకారులను, ఈ పథకం వారి కలలను సాకారం చేసుకునే దిశగా నడిపిస్తోంది.*

ఖేలో ఇండియా పథకాన్ని జాతీయ క్రీడా అభివృద్ధి కార్యక్రమంగా ప్రారంభించారు. క్రీడలలో విస్తృత ప్రజా భాగస్వామ్యాన్ని, నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి, 2016 ఏప్రిల్ 22న అధికారులకు దీని కోసం ఒక ఆమోద పత్రాన్ని రూపొందించారు. 2016, సెప్టెంబర్ 27న, ఈ కార్యక్రమంలో కొన్ని మార్పులు ప్రవేశపెట్టారు. ఈ చొరవ కింద, క్రీడా మౌలిక సదుపాయాల కల్పన, ఉన్నతీకరణ, క్రీడా పోటీల నిర్వహణ, ప్రతిభ వెలికితీత, ఫిట్ ఇండియా ప్రచారం, క్రీడల ద్వారా సమ్మిళితత్వాన్ని ప్రోత్సహించడం వంటి అంశాలపై దృష్టి సారించి పనులు మొదలుపెట్టారు. ఫలితంగా, క్రీడలు ఒక వ్యవస్థీకృత, నిర్మాణాత్మక రంగంగా ఆవిర్భవించాయి. గత దశాబ్ద కాలంలో, దేశం ఈ రంగాలలో అనేక మైలురాళ్లను సాధించడమే కాకుండా, ఈ పథకం ద్వారా భారీ స్థాయిలో క్రీడా ప్రతిభను వెలికితీయడం జరిగింది.ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, కఠినమైన శిక్షణ, ఆర్థిక సహాయం లభించడంతో, భారత యువత ఇప్పుడు జాతీయ అంతర్జాతీయ వేదికలపై తమ ఉనికిని 'చాటుతున్నారు. అనేక అంతర్జాతీయ పోటీలలో భారతీయ క్రీడాకారులు పోడియంపై



### ప్రతిభకు పట్టంకట్టే నూతన సహాయక వ్యవస్థ...

# ఖేలో ఇండియా మిషన్

*క్రీడా రంగం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, వృత్తిపరమైన పురోగతికి అనేక అవకాశాలను అందిస్తుంది. సరిగ్గా ఈ కారణంగానే కేంద్ర ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఖేలో ఇండియా మిషన్‌ను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమం కింద, క్రీడాకారుల ప్రతిభను గుర్తించడం, అభివృద్ధి చేయడం, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ లను ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలను సృష్టించడం, ఉపాధి అవకాశాలను కల్పించడంపై దృష్టి కేంద్రీకరిస్తారు. ప్రతిభావంతులైన క్రీడాకారులకు వారి ప్రాథమిక దశల నుండి వృత్తిపరమైన స్థాయికి చేరుకునే వరకు అవసరమైన ప్రతి రకమైన మద్దతును అందించడానికి రూపొందించిన ఒక సమగ్ర వ్యవస్థను ఏర్పాటు చేయడమే ఖేలో ఇండియా మిషన్ లక్ష్యం. రాష్ట్ర స్థాయి పథకాల ద్వారా ప్రతి జిల్లాలో ఒక ఖేలో ఇండియా శిక్షణా కేంద్రాన్ని స్థాపన. క్రీడా విజ్ఞానం, క్రీడా మనస్తత్వశాస్త్రం, పోషణను కలుపుకొని క్రమబద్ధమైన చర్యలను అమలు, రియల్ టైంలో పర్యవేక్షిస్తూ డేటా ప్లాట్‌ఫారమ్‌లను సృష్టించడం, 2036 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలోని అగ్రగామి క్రీడా దేశాలలో ఒకటిగా నిలపడం వంటివి ఈ మిషన్ లక్ష్యాలలో ఉన్నాయి.*

## అంతర్జాతీయ పతకాలు సాధించే అధిక సామర్థ్యం ఉన్న 14 క్రీడాంశాలపై ప్రత్యేక దృష్టి

ఖేలో ఇండియా కార్యక్రమం కింద, ప్రభుత్వం రాష్ట్రాల సహకారంతో 'ఒక రాష్ట్రం, ఒక క్రీడ' అనే విధానానికి అధిక ప్రాధాన్యతనిచ్చింది. అంతేకాకుండా, రాబోయే ఒలింపిక్ క్రీడలలో అత్యుత్తమ ప్రదర్శనను నిర్ధారించడానికి, పతక విజయాలు సాధించే అధిక సామర్థ్యం ఆధారంగా 14 నిర్దిష్ట క్రీడాంశాలను ఎంపిక చేశారు. ఈ క్రీడలకు గరిష్ట సంఖ్యలో క్రీడాకారులను సిద్ధం చేయడం, వారి ప్రదర్శనలో నైపుణ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో, 'ఖేలో ఇండియా' కార్యక్రమం కింద రూపొందించే ఏవైనా ప్రతిపాదనలు లేదా కార్యక్రమాలలో ఈ 14 క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం రాష్ట్రాలను ఆదేశించింది.

## మిషన్ ఐదు మూలస్తంభాలు

- ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారికి వృత్తిపరమైన నైపుణ్యం సాధించే వరకు మార్గనిర్దేశం చేయడానికి వివిధ స్థాయిలలో శిక్షణా కేంద్రాల స్థాపన.
- కోచ్‌లు, సహాయక సిబ్బంది అభివృద్ధి, సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొంటారు.
- క్రీడా విజ్ఞానం, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగాన్ని క్రీడా రంగంలో మెరుగుపరుస్తారు.
- క్రీడా సంస్కృతిని ప్రోత్సహించడానికి, దానికి ఒక వేదికను అందించడానికి పోటీలు, లీగ్‌లు నిర్వహిస్తారు.
- శిక్షణ, పోటీ కార్యక్రమాలు రెండింటినీ సులభతరం చేయడానికి క్రీడా మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తారు.

**విలువిద్య, బాక్సింగ్, షూటింగ్, బ్యాడ్మింటన్, కుస్తీ, హాకీ, వెయిట్‌లిఫ్టింగ్, సైక్లింగ్, అథ్లెటిక్స్, టేబుల్ టెన్నిస్, జూడో, ఈత, ఫెన్సింగ్, రోయింగ్.**




నిలబడినప్పుడు, ప్రస్తుతం జాతీయ గీతం వినిపిస్తోంది. ఖేలో ఇండియా, టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్ (టాప్స్), కీర్తి (ఖేలో ఇండియా రైజింగ్ టాలెంట్ ఐడెంటిఫికేషన్) వంటివి క్రీడాకారుల ప్రయాణంలోని ప్రతి దశలోనూ వారికి సమగ్రమైన సహాయక వ్యవస్థను రూపొందించాయి. పాఠశాల, విశ్వవిద్యాలయ స్థాయిలలో క్రీడాకారులను గుర్తించి, తీర్చిదిద్దడంతో పాటు, మహిళలు, దివ్యాంగ క్రీడాకారులు, గిరిజన క్రీడాకారుల భాగస్వామ్యాన్ని పెంచే ప్రక్రియలు వేగవంతం చేశారు.ఒలింపిక్స్, పారాలింపిక్స్, ఆసియా

# ఖేలో ఇండియా కింద అభివృద్ధి చేసిన మౌలిక సదుపాయాలు

750కి పైగా జిల్లాల్లో, **1067** ఖేలో ఇండియా కేంద్రాలు గుర్తించారు.

**322** క్రీడాకారులకు శిక్షణ ఇవ్వడానికి ఖేలో ఇండియా కింద 322 అకాడమీలు గుర్తింపు పొందాయి.

**27,500+** మందికి పైగా క్రీడాకారులు ఖేలో ఇండియా కేంద్రాలలో శిక్షణ పొందుతున్నారు.

**ఖేలో ఇండియాకు ఎనిమిదింతలు పెరిగిన బడ్జెట్ కేటాయింపులు**

2016-17: ₹118 కోట్లు

2026-27: ₹928 కోట్లు



32 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో **344** కొత్త క్రీడా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు మంజూరు చేశారు.

ఈ ప్రాజెక్టుల అంచనా వ్యయం **₹3,158**

- 17,000కు పైగా క్రీడా మౌలిక సదుపాయాలను గుర్తించారు, వాటిలో 2,500కు పైగా ఒలింపిక్ ప్రమాణాలకు సరిపడా ఉన్నాయి.
- ఖేలో ఇండియా క్రీడలలో 47,012 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.
- ప్రస్తుతం 1,327 మంది కోచ్‌లు, సహాయక సిబ్బంది పనిచేస్తున్నారు.
- 23,000 మందికి పైగా క్రీడాకారులు సహాయం పొందారు.
- ఫిట్ ఇండియా కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 23.68 కోట్ల మంది ప్రజలు పాల్గొన్నారు.
- 4,50,445 పాఠశాలలకు ఫిట్ ఇండియా పతాకాన్ని అందజేశారు.

*22 క్రీడా విభాగాలకు చెందిన 2,905 'ఖేలో ఇండియా' క్రీడాకారులు, వారి నేపథ్యం ఏదైనప్పటికీ, కోచింగ్, క్రీడా పరికరాలు, వైద్య సేవలు, నెలవారీ వ్యక్తిగత భత్యంతో కూడిన రూ. 6,28,400 వార్షిక ఆర్థిక సహాయ ప్యాకేజీని పొందుతున్నారు.*

**ఖేలో ఇండియాలో జాతీయ, సంప్రదాయ క్రీడలు: మల్లఖంబ్, కలరిపయట్టు, గట్కా, థాంగ్-తా, యోగాసన, సిలంబం.**



“

**నేడు మనకు 'ఖేలో ఇండియా' కార్యక్రమం, విశ్వవిద్యాలయ ఆటల పోటీలు, ఖేలో ఇండియా యూత్ గేమ్స్, ఖేలో ఇండియా వింటర్ గేమ్స్, ఖేలో ఇండియా పారా గేమ్స్ నిర్వహిస్తున్నాం. ఇది ఏడాది పొడవునా వివిధ స్థాయిలలో పోటీ కార్యక్రమాలు నిరంతరం జరుగుతూనే ఉంటాయి. ఇది మన క్రీడాకారులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది. తద్వారా వారి ప్రతిభ వెలుగులోకి వచ్చేందుకు వీలు కలుగుతుంది.**

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

క్రీడల వంటి అంతర్జాతీయ వేదికలపై రికార్డు స్థాయి ప్రదర్శనల ఫలితంగా, గత దశాబ్దాన్ని భారతదేశ క్రీడా ప్రదర్శనకు ఒక స్వర్ణయుగంగా చూడవచ్చు. సంక్షేమ పథకాలు, కార్యక్రమాల ద్వారా, ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రతిభను గుర్తించి, పోషించడమే కాకుండా, క్రీడాకారులకు వారి కెరీర్ మొత్తంలో, ఆ తర్వాత కూడా మద్దతు అందేలా చూస్తోంది. మౌలిక సదుపాయాలు, శిక్షణ, క్రీడాకారుల సంక్షేమంపై గణనీయమైన పెట్టుబడులతో, క్రీడలలో ప్రపంచానికి దిక్సూచిగా అవతరించేందుకు భారత్ కృషి చేస్తోంది.

### క్రీడా అభివృద్ధికి ఒక వేదికగా మారిన ఖేలో ఇండియా

యువతలో క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి, పోటీల్లో పాల్గొనేలా చేసేందుకు, అలాగే ప్రతిభావంతులైన పిల్లలు రాణించడానికి మద్దతు ఇచ్చే ఒక వేదికగా ఖేలో ఇండియా కృషి చేస్తోంది. ఖేలో ఇండియా ట్రైబల్ గేమ్స్ 2026తో సహా, ఇరవై మూడు ఖేలో ఇండియా పోటీలు నిర్వహించారు.

ఇందులో ఏడు 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్' ఎడిషన్లు, ఐదు 'ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్' ఎడిషన్లు, ఐదు 'ఖేలో ఇండియా వింటర్ గేమ్స్' ఎడిషన్లు, రెండు 'ఖేలో ఇండియా పారా గేమ్స్'

## ఇతర క్రీడా పథకాలు

### టాప్స్: ఒలింపిక్ పతకాల కోసం అథ్లెట్లను తీర్చిదిద్దడం

టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్ (టాప్స్) 2014 నుండి అమలులో ఉంది. ఒలింపిక్, పారాలింపిక్ క్రీడలలో భారతదేశ పతకాల అవకాశాలను మెరుగుపరచడమే దీని లక్ష్యం. ఈ పథకం కింద, అసాధారణ సామర్థ్యం గల క్రీడాకారులను గుర్తించి, వారికి అనుకూలీకరించిన, పూర్తిస్థాయి మద్దతును అందిస్తారు. టాప్స్, శిక్షణ, క్రీడా విజ్ఞానం, సహాయక సేవలతో పాటు 'కోర్' క్రీడాకారులకు నెలకు రూ. 50,000 'డెవలప్‌మెంట్' అథ్లెట్లకు రూ. 25,000 చొప్పున సొంత ఖర్చుల భత్యంతో కూడిన సమగ్ర సహాయాన్ని అందిస్తుంది.

**టాప్స్ కింద అందించిన సహాయం**

**51** మంది కోర్ అథ్లెట్లు | **52** మంది పారా కోర్ అథ్లెట్లు

**130** మంది డెవలప్‌మెంట్ అథ్లెట్లు





## ఖేలో ఇండియా ట్రైబల్ గేమ్స్

ఖేలో ఇండియా ఇప్పటివరకు ఖేలో ఇండియా యూత్ గేమ్స్, ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్, ఖేలో ఇండియా వింటర్ గేమ్స్, ఖేలో ఇండియా పారా గేమ్స్, ఖేలో ఇండియా బీచ్ గేమ్స్, ఖేలో ఇండియా వాటర్ స్పోర్ట్స్ వంటి పోటీలను విజయవంతంగా నిర్వహించింది. ఈ సంవత్సరం మొట్టమొదటిసారిగా, ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్, జగదల్‌పూర్, సుర్గుజా అనే మూడు నగరాల్లో మార్చి 25 నుండి ఏప్రిల్ 6 వరకు ఖేలో ఇండియా ట్రైబల్ గేమ్స్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, హాకీ, వెయిట్‌లిఫ్టింగ్, ఆర్చరీ, స్విమ్మింగ్, రెజ్లింగ్ అనే ఏడు క్రీడాంశాలలో పోటీలు నిర్వహించారు.



**"క్రీడలలో అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటే దిశగా భారత్ కృషి చేస్తోంది. ఇందులో భాగంగా, పాఠశాల స్థాయిలోనే క్రీడా ప్రతిభను గుర్తించి, వారికి తగిన శిక్షణను అందిస్తోంది.'ఖేలో ఇండియా' నుండి 'టాప్స్' పథకం వరకు..ఈ లక్ష్య సాధన కోసమే ఒక సమగ్రమైన వ్యవస్థ రూపొందించడం జరిగింది."**

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

ఎడిషన్లు, రెండు 'ఖేలో ఇండియా బీచ్ గేమ్స్' ఎడిషన్లు, ఒక 'ఖేలో ఇండియా వాటర్ స్పోర్ట్స్ ఫెస్టివల్' ఎడిషన్ ఉన్నాయి. ఈ క్రీడలలో 60 వేల మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు.

**మహిళల కోసం 34 క్రీడాంశాలలో లీగ్‌లు**

క్రీడలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు 'ఖేలో ఇండియా మహిళల లీగ్‌లు' నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 2026 నాటికి, 34 క్రీడాంశాలలో మహిళల లీగ్‌లు నిర్వహించారు. ఇప్పటివరకు 2,407 పోటీలు జరిగాయి, వీటిలో 2 లక్షల మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు.

**జమ్మూ కశ్మీర్‌లోని ప్రతి జిల్లాలో 5 ఖేలో ఇండియా కేంద్రాలు**

ఖేలో ఇండియా పథకం కింద, సాధారణ ప్రమాణాల ప్రకారం జమ్మూ కశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలోని ప్రతి జిల్లాలో 5 ఖేలో ఇండియా కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ఒక నిబంధన జారీ చేశారు. ఇది జమ్మూ కశ్మీర్ కోసం తీసుకున్న ఒక ప్రత్యేక చొరవ. ఇప్పటివరకు, ఈ కేంద్రపాలిత ప్రాంతంలో 100 ఖేలో ఇండియా కేంద్రాలు ప్రకటించారు.

**కీర్తి- పిల్లలలో క్రీడా ప్రతిభను గుర్తించే ఒక చొరవ**

కీర్తి (ఖేలో ఇండియా రైజింగ్ టాలెంట్ ఐడెంటిఫికేషన్) అనేది 9 నుండి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో క్రీడా ప్రతిభను గుర్తించి, పోషించడానికి ఉద్దేశించిన ఒక దేశవ్యాప్త చొరవ. దేశవ్యాప్తంగా 174కు పైగా ప్రతిభా మదింపు కేంద్రాల ద్వారా ప్రతిభను గుర్తిస్తున్నారు. ఈ చొరవ, ప్రపంచ క్రీడలలో భారతదేశాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లగల యువ క్రీడాకారుల బలమైన పరంపరను నిర్ధారిస్తుంది. 2036 నాటికి భారతదేశాన్ని అగ్ర 10 క్రీడా దేశాలలో ఒకటిగా, 2047 నాటికి అగ్ర 5 దేశాలలో ఒకటిగా నిలపడానికి, సుస్థిరమైన, నిలకడైన క్రీడాకారుల బృందాన్ని నిర్మించాలని కీర్తి లక్ష్యంగా పెట్టుకుంది.

ప్రపంచ వారసత్వ దినోత్సవం: 18, ఏప్రిల్, 2026

# ప్రపంచ వారసత్వంలో నిలిచిన దేశ సారాంశం

*మన వారసత్వం కేవలం రాళ్లు, లిపులు, శిథిలాలతో మాత్రమే నిర్మితమైనది కాదు. అది ప్రతి దేవాలయ గోడలోని నిశ్శబ్ద స్వరంలో, ప్రతి ప్రాచీన కోటపై ఉన్న శిల్పాల్లో, తరతరాలుగా పాడుతూ వస్తున్న ప్రతి జానపద గీతంలో జీవిస్తుంది. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 18న జరుపుకునే ప్రపంచ వారసత్వ దినోత్సవం, ఈ శాశ్వత సంపదలను కేవలం ఆస్వాదించడమే కాకుండా సంరక్షించాల్సిన అవసరాన్ని మనకు గుర్తు చేస్తుంది...*



"సాంస్కృతిక వారసత్వం కేవలం చరిత్ర మాత్రమే కాదు. అది మానవాళి సామూహిక చైతన్యం. చారిత్రక ప్రదేశాలను చూసినప్పుడు మన ఆలోచనలు ప్రస్తుత భౌగోళిక-రాజకీయ అంశాలను అధిగమిస్తాయి."

*నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*



## ప్రపంచ వారసత్వ దినోత్సవం- ఏప్రిల్ 18

ప్రతి సంవత్సరం ఏప్రిల్ 18వ తేదీన 'ప్రపంచ వారసత్వ దినోత్సవం' జరుపుకుంటారు. దీనిని ' అంతర్జాతీయ స్మారక చిహ్నాలు, ప్రదేశాల దినోత్సవం'గా కూడా పిలుస్తారు. మానవ వారసత్వాన్ని గౌరవించడానికి, పరిరక్షించడానికి ఈ రోజును నిర్వహించుకుంటున్నాం. ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని 1982లో ఐసీఓఎంఓఎస్ (స్మారక చిహ్నాలు, ప్రదేశాల అంతర్జాతీయ మండలి) ప్రారంభించింది. తదనంతరం, 1983లో యూనెస్కో దీనిని అధికారికంగా స్వీకరించింది.

## దేశంలో 44 ప్రపంచ వారసత్వ ప్రదేశాలు

ప్రపంచ సాంస్కృతిక వారసత్వ ప్రదేశాలు: **36**

ప్రపంచ సహజ వారసత్వ ప్రదేశాలు: **07**

ప్రపంచ మిశ్రమ వారసత్వ ప్రదేశాలు: **01**





## 2014 నుండి యూనెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చిన వారసత్వ ప్రదేశాలు

**2021**
కాకతీయ రుద్రేశ్వర ఆలయం (రామప్ప), తెలంగాణ



**2014**
రాణి కా వవ్ (రాణి మెట్లబావి) పఠాన్, గుజరాత్



**2014**
గ్రేట్ హిమాలయన్ జాతీయ పార్క్, హిమాచల్ ప్రదేశ్.



**2016**
నలంద మహావిహారాల పురావస్తు ప్రదేశం (నలంద విశ్వవిద్యాలయం), బీహార్



**2016**
లే కార్బూసియర్ వాస్తుశిల్పాలు, చండీగఢ్



**2025**
మరాఠా సైనిక దృశ్యాలు, మహారాష్ట్ర



**2016**
కాంచనజంగా జాతీయ పార్క్, సిక్కిం



**2017**
అహ్మదాబాద్ చారిత్రిక నగరం, గుజరాత్



**2018**
ముంబై, మహారాష్ట్రలోని విక్టోరియన్, ఆర్ట్ డెకో సముదాయం



**2019**
జైపూర్ నగరం, రాజస్థాన్



**2021**
ధోలవీర: హరప్పా నగరం, గుజరాత్



**2023**
హొయసాలుల పవిత్ర కట్టడ సముదాయాలు, కర్ణాటక



**2023**
శాంతినికేతన్, విశ్వభారతి



**2024**
మోయిదాం- అస్సాంలోని అహోం రాజవంశపు సమాధులు

## 2014 నుండి యూనెస్కో అమూర్త సాంస్కృతిక వారసత్వ జాబితాలో చేర్చిన అంశాలు

| | |
|---|---|
| జండియాలా గురు: పంజాబ్‌లోని 'ఠఠేరా'లచే ఇత్తడి రాగి పాత్రలు తయారు చేసే సంప్రదాయ కళ | 2014 |
| యోగ, అన్ని రాష్ట్రాలు | 2016 |
| నౌరోజ్, అన్ని రాష్ట్రాలు | 2016 |
| కుంభమేళా, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ | 2017 |
| కోల్‌కతా దుర్గా పూజ, పశ్చిమ బెంగాల్ | 2021 |
| గుజరాత్ గార్బా | 2023 |

## ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చడం కోసం ప్రపంచ వారసత్వ కేంద్రానికి సమర్పించిన ప్రతిపాదనలు



పురాతన బౌద్ధ క్షేత్రం, సారనాథ్ (2025-26)



జింగ్‌కియెంగ్ జ్రి / ల్యూ చరాయ్ సాంస్కృతిక దృశ్యం(2026-27)



# మానవాళికి ప్రయోజనం చేకూర్చే భారత ఏఐ,
## సెమీ కండక్టర్ కార్యక్రమాలు

***ఈరోజు ప్రపంచం భారతదేశ అభివృద్ధి, వృద్ధి గురించి చర్చ చేసినప్పుడు గుజరాత్ నమూనాను ప్రశంసిస్తోంది. అభివృద్ధికి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులతో పాటు సంక్షేమ పథకాలు కూడా సమానంగా ముఖ్యమని గుజరాత్ నిరూపించింది. మార్చి 31న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గుజరాత్ పర్యటనలో భాగంగా రూ.20వేల కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను రాష్ట్రానికి అందించారు. అదనంగా, తన పర్యటన సందర్భంగా దేశ వారసత్వ సంబంధిత కార్యక్రమాల్లో పాల్గొంటూ, 21వ శతాబ్దపు భారత్‌లో నెలకొన్న మార్పునకు కేవలం సాక్షిగా మాత్రమే కాకుండా, ఆ మార్పునకు నాయకత్వం వహించాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు...***

భారత నాయకత్వ దృష్టి స్పష్టంగా ఉంది. గ్రామాలను మార్కెట్లతో అనుసంధానించి, రైతులకు అవకాశాలు కల్పిస్తే, యువతకు ఉపాధి లభిస్తేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. ఇదే దృష్టి దేశంలో నిరంతరం భారీగా మౌలిక సదుపాయాలపై పెట్టుబడులు పెట్టేలా చేయడమే కాకుండా, ఆ ప్రాజెక్టులను సమయానికి పూర్తి చేసి వాటి ప్రయోజనాలను నేరుగా ప్రజలకు అందించేలా ముందుకు నడిపిస్తోంది. ఈ లక్ష్యానికి అనుగుణంగా, మార్చి 31న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌కు చేరుకుని మూడు ప్రజా సభల్లో పాల్గొని ప్రసంగించారు. వావ్-థరాద్‌లో గ్రామాలను మార్కెట్లతో అనుసంధానించేందుకు వివిధ రహదారి, రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. అదే సమయంలో అహ్మదాబాద్‌లోని సనంద్‌లో సెమీకండక్టర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఇది ఉపాధి అవకాశాలను గణనీయంగా పెంచనుంది. అదనంగా, ఆయన నీటి నిర్వహణ, పునరుత్పాదక శక్తి, పర్యాటక రంగాలకు సంబంధించిన పలు ప్రాజెక్టులను దేశానికి అంకితం చేశారు.

> భారతదేశ సెమీకండక్టర్ పరిశ్రమ వివిధ రాష్ట్రాల్లో వేగంగా పురోగమిస్తోంది. ఫలితంగా వేలాది మంది యువత కొత్త అవకాశాలు పొందుతున్నారు. ఈ ప్రయత్నాలను మరింత విస్తరించడానికి ఇప్పుడు 'సెమీకండక్టర్ మిషన్ 2.0'పై పనిచేస్తున్నాం.
>
> నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.



ప్రధానమంత్రి పాల్గొన్న కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

**9 సంకల్పాలను పునరుద్ఘాటిస్తూ**

## 10వ సంకల్పాన్ని చేర్చిన ప్రధాని మోదీ

*వ్యక్తిగత ఆశయాలను దాటి సమాజం, దేశ లక్ష్యాల కోసం పనిచేసినప్పుడు దేశ అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇదే భావాన్ని ముందుకు తీసుకెళ్తూ, ఆయన దేశం ముందు ఇప్పటికే ఉంచిన తొమ్మిది సంకల్పాలకు అదనంగా 10వ సంకల్పాన్ని కూడా చేర్చారు...*

1. మొదటి సంకల్పం: నీటిని ఆదా చేయడం
2. రెండవ సంకల్పం: ఏక్ పేడ్ మా కే నామ్ (తల్లి పేరుపై ఒక మొక్క)
3. మూడవ సంకల్పం: స్వచ్ఛత ఉద్యమం
4. నాల్గవ సంకల్పం: వోకల్ ఫర్ లోకల్ (స్థానిక ఉత్పత్తులకు ప్రాధాన్యత)
5. ఐదవ సంకల్పం: 'దేశ్ దర్శన్'
6. ఆరవ సంకల్పం: సేంద్రీయ/ప్రకృతి వ్యవసాయం.
7. ఏడవ సంకల్పం: ఆరోగ్యకరమైన జీవనశైలి.
8. ఎనిమిదవ సంకల్పం: యోగా, క్రీడలు
9. తొమ్మిదవ సంకల్పం: పేదలకు సహాయం చేయడం
10. పదవ సంకల్పం: భారతదేశ వారసత్వ సంపదను పరిరక్షించడం

## సనంద్‌లోని 'కాయనెస్ సెమికాన్' ప్లాంట్ ప్రారంభోత్సవం

- కాయనెస్ సెమికాన్ ప్లాంట్‌లో అధునాతన 'ఇంటెలిజెంట్ పవర్ మాడ్యూల్స్' తయారీతో వాణిజ్య ఉత్పత్తి ప్రారంభమైంది.
- 'ఇండియా సెమీ కండక్టర్ మిషన్' కింద ఆమోదించిన ప్రాజెక్టులలో, మైక్రాన్ టెక్నాలజీ తర్వాత వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించిన రెండవ సెమీకండక్టర్ కేంద్రం ఇదే.
- ఈ ప్లాంట్ అన్ని దశలు పూర్తయిన తర్వాత, దీని ఉత్పత్తి సామర్థ్యం రోజుకు 6.33 మిలియన్ యూనిట్లకు చేరుకుంటుంది.
- భారతదేశ రెండవ 'అవుట్‌సోర్స్‌డ్ సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్ట్' (ఓసాట్) లేదా 'అసెంబ్లీ, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకింగ్ (ఏటీఎంపీ) యూనిట్ ఉత్పత్తి దశలోకి ప్రవేశించడాన్ని ఇది సూచిస్తున్నందున, ఈ ప్రాజెక్టుకు ప్రత్యేక ప్రాముఖ్యత కలిగి ఉంది.
- ఇది స్వదేశీ సెమీకండక్టర్ ప్యాకేజింగ్ సామర్థ్యాల నిర్మాణానికి దోహదపడుతుంది. తద్వారా భారతదేశ చిప్ వ్యవస్థలో ఉన్న ఒక కీలకమైన లోటును భర్తీ చేస్తుంది.



## రూ. 20,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు

వావ్-థరాడ్‌లో, ప్రధానమంత్రి మోదీ రూ. 20,000 కోట్లకు పైగా విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసి జాతికి అంకితం చేశారు.

ఇదే సందర్భంగా గాంధీనగర్‌లో మహావీర్ జయంతిలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమ్రాట్ సంప్రతి మ్యూజియాన్ని ప్రారంభించారు. గుజరాత్‌లోని సనంద్‌లో ప్రధాన మంత్రి మోదీ సీఈఎస్ఎస్ సెమికాన్ ఓఎస్ఏటీ సౌకర్యాన్ని ప్రారంభించారు. ఇది భవిష్యత్ సాంకేతికతలు, ఆవిష్కరణల్లో ప్రపంచ దిగ్గజంగా భారత్ ఎదగడానికి మరింత వేగాన్ని అందించే ఒక ముఖ్య పరిశ్రమగా నిలుస్తుంది. మైక్రాన్ ప్లాంట్‌లో ఉత్పత్తి ఫిబ్రవరి 28న ప్రారంభం కాగా, సీఈఎస్ఎస్ టెక్నాలజీస్ సెమీకండక్టర్ ప్లాంట్‌లో ఉత్పత్తి ఈ రోజు, మార్చి 31న ప్రారంభమవుతోందని ప్రధానమంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ విశిష్ట విజయాన్ని ప్రతిబింబిస్తూ ఆయన "ఇది భారత్ టెకేడ్!" అని ప్రకటించారు. సాంకేతికత, కృత్రిమ మేధ, సెమీకండక్టర్ రంగాల్లో చేపట్టిన కార్యక్రమాల ప్రయోజనాలు మానవాళి మొత్తానికి, ప్రపంచానికి అందనున్నాయి. ఈ కొత్త ప్లాంట్లు 'మేక్ ఇన్ ఇండియా', 'మేక్ ఫర్ ది వరల్డ్' లక్ష్యాలకు మరింత ఊతమిస్తాయి.

21వ శతాబ్దంలోని ఈ కాలం కేవలం ఆర్థిక పోటీకి సంబంధించినది మాత్రమే కాదు. ఇది భవిష్యత్ సాంకేతిక ప్రపంచాన్ని రూపుదిద్దే సమయమని భారత్ భావిస్తోంది. అందుకే ఈ దశాబ్దాన్ని నేను భారతదేశపు "టెకేడ్"గా పేర్కొంటున్నాను. ఈ దశాబ్దంలో భారతదేశ సాంకేతికతకు సంబంధించి తీసుకుంటున్న కార్యక్రమాలు రాబోయే దశాబ్దాలలో భారతదేశ నాయకత్వాన్ని బలోపేతం చేస్తాయి. కృత్రిమ మేధస్సు స్వీకరణ

## ప్రారంభోత్సవం

### మెరుగైన రహదారి, రైలు అనుసంధానం

**5,100+** కోట్లకు పైగా విలువైన అహ్మదాబాద్-ధోలేరా ఎక్స్‌ప్రెస్‌వే ప్రారంభం.

ఈ ఎక్స్‌ప్రెస్‌వే ప్రాంతీయ అనుసంధానాన్ని మెరుగుపరుస్తుంది. ధోలేరా ప్రత్యేక పెట్టుబడి ప్రాంతం (స్పెషల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్) పరిధిలో పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేస్తుంది.

- గాంధీనగర్-కోబా-అరోడ్రమ్ రహదారిపై ఉన్న పీడీపీయూ కూడలి వద్ద ఒక ఫ్లైఓవర్ ప్రారంభించారు.
- రాజ్‌కోట్-కనాలస్ డబ్లింగ్ ప్రాజెక్టు (111.20 కి.మీ)లో ఒక భాగమైన కనాలస్-జామ్‌నగర్ డబ్లింగ్ ప్రాజెక్టు (28 కి.మీ), గాంధీధామ్-ఆదిపూర్ విభాగం (10.69 కి.మీ) నాలుగు వరుసల విస్తరణ పనులు దేశానికి అంకితం చేశారు.
- ఈ ప్రాంతంలో రైలు అనుసంధానాన్ని, ప్రయాణికుల రాకపోకలను మెరుగుపరిచే హిమ్మత్‌నగర్-ఖేడ్‌బ్రహ్మ గేజ్ మార్పిడి ప్రాజెక్టు (54.83 కి.మీ) ప్రారంభించారు.
- ఖేడ్‌బ్రహ్మ-హిమ్మత్‌నగర్-అసర్వా రైలు సర్వీసును ప్రారంభించారు.

## అదనపు సేవల ప్రారంభోత్సవం



**₹3,650**

కోట్ల విలువైన ఖవ్డా పూలింగ్ స్టేషన్-2, దానికి అనుబంధంగా ఉన్న 4.5 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రసార లైన్ ప్రాజెక్ట్ ప్రారంభం.

- అహ్మదాబాద్‌లోని అసర్వాలో ఉన్న ప్రభుత్వాసుపత్రిలో 858 పడకల ఆశ్రయ గృహం, అలాగే గాంధీనగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రి జీఎంఈఆర్ఎస్ మెడికల్ కాలేజీలో ఇలాంటి సౌకర్యాల ప్రారంభం.
- సుమారు ₹1,780 కోట్ల వ్యయంతో రెండు ప్రధాన నీటి పైప్‌లైన్ ప్రాజెక్టులను దేశానికి అంకితం.
- అహ్మదాబాద్‌లోని వేజల్‌పూర్‌లో ఒక వసతి గృహం ప్రారంభం

ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

## కింది ప్రాజెక్టులకు శంకుస్థాపన:

- విశాలమైన నాలుగు లేన్లతో కూడిన ఇదర్-బడోలి బైపాస్ రోడ్డు నిర్మాణం
- ఎన్‌హెచ్-754కే లోని ధోలవీరా-మౌవాడ-వౌవా సంతల్‌పూర్ సెక్షన్ (ప్యాకేజ్-II)ను పేవ్డ్ షోల్డర్లతో కూడిన రెండు లేన్ల రోడ్డుగా ఉన్నతీకరించడం.
- గాంధీనగర్-కోబా-ఎయిర్‌పోర్ట్ రోడ్డులోని బైజీపురా జంక్షన్ వద్ద నిర్మించనున్న ఫ్లైఓవర్‌తో సహా పలు కీలక రహదారి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు. ఫ్లైఓవర్ కింద వ్యవస్థీకృత పార్కింగ్ సౌకర్యాల కల్పన
- బనస్కాంతలోని బలరామ్ మహాదేవ్, విశ్వేశ్వర్ మహాదేవ్ వద్ద పర్యాటకుల కోసం మౌలిక సదుపాయాల పనులకు శంకుస్థాపన
- అంబాజీ, చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాలకు నీటి సరఫరా పథకం. ఈ కార్యక్రమం ద్వారా సుమారు 1.5 లక్షల మంది ప్రజలకు లబ్ధి చేకూరనుంది.

**గాంధీనగర్ జిల్లాలో నిర్మించిన మూడు సబర్మతి రివర్‌ఫ్రంట్ ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టులలో సుమారు ₹1,000 కోట్ల పెట్టుబడి.**

విషయంలో చూస్తే, భారతదేశం ప్రపంచంలో అందరికంటే ముందుంది. మనం భారతీయులం, సాంకేతికతను అన్వేషిస్తాం. డిజిటల్ ఇండియా విజయం, ఫిన్‌టెక్‌లో జరుగుతున్న అద్భుతమైన కృషి, వీటిలో సాంకేతికతపై భారతీయులకున్న నమ్మకాన్ని మనం చూడగలుగుతున్నాం. మహావీర్ జయంతి సందర్భంగా, జైనమత ప్రచారం, వ్యాప్తిలో తన పాత్రకు ప్రసిద్ధి చెందిన అశోకుని మనవడైన చక్రవర్తి సంప్రతి పేరు మీద స్థాపించిన గాంధీనగర్‌లోని కోబా తీర్థంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమ్రాట్ సంప్రతి మ్యూజియాన్ని ప్రారంభించారు. ప్రపంచమంతటా అస్థిరత, అశాంతి అనే అగ్నిజ్వాలలు చెలరేగుతున్న తరుణంలో, సమ్రాట్ సంప్రతి మ్యూజియం సందేశం కేవలం భారతదేశానికే కాకుండా యావత్ మానవాళికి ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉందని ఆయన వ్యాఖ్యానించారు. వందల సంవత్సరాల నాటి, తాళపత్ర గ్రంథాలు, భోజ పత్ర బెరడుపై లిఖించబడిన అరుదైన జ్ఞానాన్ని కోబా తీర్థంలో భద్రపరిచి, సంకలనం చేశారు. ఈ ప్రయత్నం మన గతాన్ని వర్తమానంతో అనుసంధానించడమే కాకుండా, మన భవిష్యత్తుకు కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.



PMO India
@PMOIndia

हमारी economy के fundamentals मज़बूत हैं।

और सरकार पल-पल बदलते हालात पर नज़र रखे हुए है।

सरकार, इसके short-term, medium-term और long-term,ऐसे हर प्रभाव के लिए एक रणनीति के साथ काम कर रही है: PM @narendramodi



रक्षा मंत्री कार्यालय/ RMO India
@DefenceMinIndia

लगभग पाँच वर्ष पहले, जब प्रधानमंत्री जी ने, सैनिक स्कूलों में बच्चियों के प्रवेश की शुरुआत का निर्णय लिया, तो वह एक ऐतिहासिक निर्णय था। वह निर्णय, हमारी नारी शक्ति के सशक्तिकरण की दिशा में, एक क्रांतिकारी कदम था। मुझे यह देखकर बड़ी प्रसन्नता होती है, कि इस विद्यालय की होनहार बालिकाओं ने, inter-school बास्केटबॉल, फुटबॉल, एथलेटिक्स तथा cultural programs में, उत्कृष्ट प्रदर्शन करके यह साबित कर दिया है, कि हमारी 'बेटियाँ', किसी भी क्षेत्र में, हमारे 'बेटों' से कम नहीं हैं: रक्षा मंत्री श्री @rajnathsingh



Office of Amit Shah
@AmitShahOffice

AI समिट में देश के युवाओं के लिए जो अवसर बनाने का काम मोदी जी कर रहे थे, उसमें कांग्रेस ने बाधा डालने का काम किया। इसे पूरे देश ने देखा है और इस पर निश्चित रूप से कठोर कार्रवाई होनी चाहिए :केन्द्रीय गृह मंत्री श्री @AmitShah जी
#AmitShahOnTimesNow



Nitin Gadkari
@nitin_gadkari

Union Cabinet, chaired by Prime Minister Shri @narendramodi Ji, has approved the Small Hydro Power (SHP) Development Scheme for FY 2026–27 to FY 2030–31. The initiative will promote projects of 1–25 MW capacity, particularly in hilly and North-Eastern regions with significant untapped potential.



Giriraj Singh
@girirajsinghbjp

माननीय प्रधानमंत्री जी के नेतृत्व में भारत स्मार्टफोन मैन्युफैक्चरिंग के क्षेत्र में एक प्रमुख वैश्विक हब के रूप में उभर रहा है।

स्मार्टफोन अब देश का सबसे बड़ा मर्चेंडाइज निर्यात बन चुका है, और अमेरिका को आपूर्ति के मामले में भारत ने चीन को पीछे छोड़ दिया है।

'मेक इन इंडिया' और PLI योजना के माध्यम से उत्पादन, निवेश, रोजगार और निर्यात में उल्लेखनीय वृद्धि दर्ज की गई है।



Dharmendra Pradhan
@dpradhanbjp

Until 2014, only 54 institutions from India were featured in the QS rankings. Today, that number has risen to 290.

This remarkable growth over the past 11-12 years stands as a global testament to our sustained efforts in strengthening and transforming the education sector.

# Focus on 'Team India': PM to CMs in meet on W Asia war

Smriti Kak Ramachandran



PM Narendra Modi observes the Surya Tilak at Ayodhya Ram Mandir on Ram Navami, in New Delhi on Friday.

# Govt working to minimise crisis impact on India: PM

## Slams Oppn For Rumours 'Causing Major Harm To Country'



PM Modi plays the chenda, a traditional cylindrical percussion instrument from Kerala, during a public meeting in Palakkad

# PM unveils chip facility, ₹20k-cr Guj infra projects

HT Correspondent
letters@hindustantimes.com

AHMEDABAD: Prime Minister Narendra Modi on Tuesday inaugurated Kaynes Technology's semiconductor manufacturing facility in Sanand, Gujarat and said India is strengthening its role as a reliable semiconductor supplier in the global market.

He said the inauguration of the facility strengthens India's push towards self-reliance and marks a landmark step in building a robust semiconductor ecosystem.

Modi also launched and dedicated multiple infrastructure projects across Gujarat worth over ₹20,000 crore, covering roads, railways, power, water supply and urban development. He also inaugurated the Ahmedabad-Dholera Expressway, an access-controlled highway built at a cost of over ₹5,100 crore. Addressing a public gathering at Vav-Tharad in Banaskantha district, Modi said, "The day is not far when Gujarat will emerge as a very big centre of renewable energy in the world."

Built with an investment of about ₹3,300 crore under the India Semiconductor Mission, the Sanand plant has a production capacity of 6.33 million units per day. The Prime Minister said it has already secured export orders, making it operational from day one.

Modi said India's decision to join the Pax Silica initiative, a US-led strategic coalition to secure the global silicon supply chain among trusted partner nations including Japan, South Korea, the UK and Israel, aims to strengthen the supply of critical minerals.

Calling the development a sense, a new bridge has emerged today between Sanand and Silicon Valley; the plant in Sanand is now supplying Intelligent Power Modules to a company based in California. Today is a day for Make in India, Make for the World," the Prime Minister added.



PM Narendra Modi at a public meeting in Vav-Tharad. PTI

Modi said India launched the Semiconductor Mission in 2021, which is not just an industrial policy but a declaration of India's confidence. "India launched Semiconductor Mission 2 in the last budget to make the country self-reliant in every sector of production," he added.

India's semiconductor market is currently estimated at around $50 billion and is projected to cross $100 billion by the end of the decade, according to industry estimates cited by PM Modi.

Meanwhile, in Gandhinagar, Modi inaugurated the Samrat Samprati Museum at Koba Teerth and criticised previous governments for neglecting India's manuscript heritage.

The museum, located at the Mahavir Jain Aradhana Kendra campus and supported by the Torrent Group, houses artefacts, manuscripts and historical collections related to Jainism. It is dedicated to Samrat

NEW FLIGHT TO UTTAR PRADESH'S GROWTH AND DEVELOPMENT: CM YOGI

# PM opens Jewar airport, flags ethanol push as shield against energy crisis



Prime Minister Narendra Modi with Uttar Pradesh Chief Minister Yogi Adityanath, Governor Anandiben Patel, Union Civil Aviation Minister K Rammohan Naidu and Deputy CM Keshav Prasad Maurya in Jewar on Saturday.

## Highlights role of farmers, especially sugarcane growers in Western UP


Neetika Jha
New Delhi, March 28

INSIDE
- IGIA VS NOIDA AIRPORT: SHORT-TERM COMPETITION BUT LONG-TERM NECESSITY
- DELHI JOINS MUMBAI IN TWO-AIRPORT CLUB: HERE'S WHAT IS DIFFERENT, THOUGH
- AIRPORT LAUNCHPAD FOR UP'S BRIGHT FUTURE: CM

PAGE 6

# India has become free from Naxals, declares Shah in LS

Saubhadra Chatterji



"The days of those who commit Maoist violence, of those who perpetrate Naxalism's violence, are over now" — AMIT SHAH, Union home minister

UNION HOME MINISTER SPEAKS IN LOK SABHA DAY BEFORE MARCH 31 DEADLINE

# Maoists 'more or less wiped out' from Bastar, says Shah; task not over: Opp

India has become 'Naxal-free', says Shah, blames Cong for 'Red Corridor'

Jatin Anand
New Delhi, March 30

The fight against Maoists: What Shah told the House

MAOISTS SURRENDERED 4,839

ARRESTED 2,218

From 2024 until March 30, 2026

ప్రపంచ ధరిత్రి దినోత్సవం: ఏప్రిల్ 22

# పుడమిని కాపాడటం

## ప్రతి ఒక్కరి బాధ్యత

"माता भूमिः पुत्रोऽहं पृथिव्याः", అంటే "ఈ భూమి మన తల్లి, మనం ఆమె పిల్లలం." ఇది మానవత్వానికి, ప్రకృతికి మధ్య ఉన్న బంధం విడదీయరానిదని సూచిస్తుంది. అంతేకాకుండా, భూమి జీవాన్ని పోషిస్తూ, మన ఎదుగుదలకు, అభివృద్ధికి అవసరమైన జీవావరణ వ్యవస్థలను నిలబెడుతుంది. అందుకే ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22వ తేదీని ప్రపంచ ధరిత్రి దినోత్సవంగా జరుపుకుంటాం. ఈ రోజును నిర్వహించుకోవడం వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశ్యం పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను అందరికి తెలిసేలా చేయడం. అదే సమయంలో, మన భూమి ఆరోగ్యాన్ని పరిరక్షించడానికి, మెరుగుపరచడానికి అత్యంత జాగ్రత్తతో, సహనంతో వ్యవహరించడం మన కర్తవ్యం.





"ధరిత్రి దినోత్సవం సందర్భంగా, మన పుడమిని మరింత మెరుగ్గా మార్చడానికి కృషి చేస్తున్న వారందరినీ నేను అభినందిస్తున్నాను. ప్రకృతితో సామరస్యంగా జీవించే మన సంస్కృతికి అనుగుణంగా సుస్థిరాభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడానికి భారతదేశం కట్టుబడి ఉంది.

-నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

న్యూ ఇండియా
సమాచార్
పక్ష పత్రిక

**RNI NO.: DELTEL/2020/78829 APRIL 16-30, 2026**

RNI Registered No DELENG/2020/78829 (Publishing Date: April 03,2026 Pages: 54)

**EDITOR IN CHIEF**
**Dhirendra Ojha**
Principal Director General
Press Information Bureau, New Delhi

**PUBLISHED:**
**Kanchan Prasad**
Director General, on behalf of
Central Bureau Of Communication

**PUBLISHED FROM:**
Room No–278, Central Bureau Of Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003